Deccan Land

Deccan

SEP | SEP 2025



సెప్టెంబర్ - 2025

DECCAN LAND, HYDERABAD

157

SEPTEMBER - 2025

PRGI Regn. No. TELTEL/2012/46784


₹30

సంపుటి : 14

సంచిక : 1

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక



VOL 14వ వసంతంలో

157 ISSUES నూట యాభై ఏడవ సంచిక

పూర్తి చేసుకున్న దక్కన్ ల్యాండ్



- బయో టెక్నాలజీ
- చెట్టంత మనిషి
- కాకతీయుల నాటి శృంగార బావి రహస్యం
- ఆంగ్లో, ఫ్రెంచి శైలి డాక్ ఘర్: అయిటిపాముల





బాల**చెలిమి**

పిల్లల వికాస పత్రిక



# జాతీయ బాలచెలిమి కథల పోటీ 2025

**చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ చైర్మన్, బాలచెలిమి సంపాదకులు శ్రీ మణికొండ వేదకుమార్ గారి సారథ్యంలో, బాలల దినోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో బాలచెలిమి కథల పోటీలు నిర్వహిస్తున్నారు.**

## రచయిత / రచయిత్రులకు సూచనలు

1. పిల్లలకోసం, పిల్లలు రాసిన కథలు, పిల్లల కోసం పెద్దలు రాసిన కథలు పంపవచ్చు.
2. పర్యావరణ పరిరక్షణ, కాలుష్యాలు - నివారణ, మానవతా నైతికవిలువలు, దుర్వ్యసనాలకు దూరం వంటి అంశాలకు ప్రాధాన్యం. మూఢనమ్మకాలను ప్రేరేపించేవి ఉండకూడదు, శాస్త్రసాంకేతికాలకు అవకాశం.
3. చేతిరాతలో (A4) మూడు పుటలు, టైపులో 2 పుటలకు మించరాదు.
4. రచనపై కథ పేరు తప్ప ఏమి ఉండకూడదు. హామీ పత్రం తప్పనిసరి లేకపోతే తిరస్కరణ.
5. ఎంపికైన కథలకు బహుమతులుంటాయి.
6. కథలను సంకలనం గాను, బాల చెలిమి పత్రికలోను ప్రచురణకు అవకాశం.
7. పోటీకి పంపిన కథ మరే పత్రికకు పంపకూడదు.
8. కొత్తగా రాసిన కథలు మాత్రమే పంపాలి.
9. అనుకరణలు, అనుసరణలు, తిరస్కరణ.
10. పిల్లలకు, పెద్దలకు బహుమతులు వేరువేరుగా ఉంటాయి. ప్రశంసాపత్రం, నగదు, పుస్తకబహుమతులు.
11. పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసాపత్రం అందించబడును.
12. గడువు: సెప్టెంబర్-20వ తేది కథలు పంపటానికి Email: edit.chelimi@gmail.com

లేదా

కథలు పంపవలసిన చిరునామ :

**బాల చెలిమి 'కథల పోటీ'**

'భూపతి సదన్', ఇ.నం: 3-6-716,
స్ట్రీట్ నం: 12, హిమాయత్ నగర్,
హైదరాబాద్ -500029, తెలంగాణ రాష్ట్రం.

**గరిపెల్లి అశోక్**
కన్వీనర్
9849649101

**(వివరాలకు: కొత్వాల్ సచిన్ -8686664949; ఖైజర్ బాషా - 9030626288)**






## UNESCO, INDIA TENTATIVE LIST (TL) SITE - 2025

**Serial Nomination for Gupta Temples in North India:**

Category: Cultural

## గుప్త ఆలయాలు


గుప్త ఆలయాలు భారతీయ కళ, శిల్పకళ మరియు సంస్కృతికి సువర్ణయుగాన్ని ప్రతిబింబిస్తాయి. ఆలయాల శ్రేణి, దేవత గుహ (గర్భగృహం), చిన్న మండపం, ముఖ మండపం వంటి భాగాల రూపకల్పన వికాసాన్ని చూపుతుంది. భారతదేశమంతటా గుప్త కాలపు ఆలయాలు అత్యంత తార్కికంగా రూపకల్పన చేయబడ్డ నిర్మాణాలు. వాటి శిల్ప రూపకల్పన బౌద్ధ మరియు హిందూ శైలుల అంశాలను కలిపి, గుప్త యుగపు సాంస్కృతిక మరియు మత సమ్మేళనాన్ని ప్రతిబింబిస్తుంది. శిల్పక లక్షణాల సృజనాత్మక సమన్వయం, అందులో సవివరమైన చెక్కింపులు మరియు అలంకరణా రూపకల్పనలు, ఆ కాలపు అద్భుతమైన శిల్పకళా నైపుణ్యాన్ని మరియు కళా ప్రావీణ్యాన్ని కనబరుస్తాయి.

*ప్రత్యేక వ్యాసం : 27వ పేజీలో*

TELANGANA RESOURCE CENTRE

**"CHANDRAM"** 3-6-712/2, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029.
Fax: 040-27635644Mobile: 9030626288
E-mail: desk.deccan@gmail.com website : www.deccanland.com




## భవిష్యత్తులో అద్భుతాలు చేయకలిగే టెక్నాలజీ: క్వాటీ

దక్కన్ ల్యాండ్ జులై మాసంలో వచ్చిన క్వాంటం టెక్నాలజీ వ్యాసం చాలా ఆసక్తిగా, విజ్ఞానదాయకంగా ఉంది. సాంకేతిక విప్లవంలో మొదటి అధ్యాయమైన ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ వచ్చినప్పుడు అపట్లో ఎవ్వరికి అర్థం కాలేదు. ప్రస్తుతం ఐటీ సాంకేతిక వల్ల అనేక రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతోంది. అదేవిధంగా క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తులో వివిధ రంగాలలో ఎన్నో అద్భుతాలు చేయకలిగే సత్తా ఉంది అనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. శాస్త్రీయ, నవకల్పినత సంబంధించిన ప్రయాణంలో కీలకమైలురాలుగా నిలిచే క్వాంటం టెక్నాలజీ గూర్చి విశిష్టతలను, విశేషాలను, ప్రయోజనాలను చాలా చక్కగా సులభమైన రీతిలో వివరించిన రచయిత పుట్టా పెద్ద ఓబులేసు గార్కి ఆయన రాసిన వ్యాసాలు ఉభయ తెలుగు రాష్ట్రాల పోటీ పరీక్షర్థులకు ఉపయోగకరంగా ఉన్నాయి. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిని క్వాంటం టెక్నాలజీకి కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకోవడం మరియు కేంద్ర ప్రభుత్వం “క్వాంటం టెక్నాలజీ మిషన్” ఏర్పాటు చేయడం తద్వారా క్వాంటమ్ టెక్నాలజీలో భారతదేశ సార్వభూమ, సురక్షిత, కీలకశక్తిగా ఎదిగాలని ఆశిద్దాం. ఈ సాంకేతిక గురించి వివరంగా ప్రచురించిన దక్కన్ ల్యాండ్ ఎడిటర్‌గార్కి మరియు యజమాన్యానికి కృతజ్ఞతలు.

–ఎన్. రాంబాబుజోషి
నేవిల్ డాక్‌యార్డ్, విశాఖపట్నం

❖ ❖ ❖

## మార్గనిర్దేశంగా దక్కన్‌ల్యాండ్ పత్రిక

దక్కన్ ల్యాండ్ మాసపత్రిక చరిత్రకు ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరికీ మార్గనిర్దేశకంగా నిలుస్తోంది. ముఖ్యంగా రామోజు హరగోపాల్ గారి రచనలు తెలంగాణ చరిత్రపై ప్రత్యేక దృష్టిని కలిగించడంతో పాటు, శాస్త్రీయ అధ్యయనాలకు నూతన దారులను తెరిచాయి. శాసనాల ప్రాముఖ్యతను ప్రజలకు చేరువ చేస్తూ, వాటి ద్వారా మన ప్రాచీన సమాజం ఎలా ఉన్నదీ, ఎంత పరిజ్ఞానం కలిగిందీ విశ్లేషణాత్మకంగా తెలియజేయడంలో ఆయన పాత్ర అమూల్యమైనది. మన గ్రామ చరిత్ర, మన జిల్లా చరిత్ర గురించి తెలియని ఎన్నో విషయాలను ఈ మాసపత్రికలో శ్రీ రామోజు హరగోపాల్ గారి వ్యాసాలు చదివి మేము తెలుసుకోవడం జరిగింది.

–విశ్వ, వరంగల్

❖ ❖ ❖

## జైన–శైవ–బౌద్ధ సంస్కృతులు

జులై సంచిక చదువుతున్నప్పుడు మరుగున పడిన గొప్ప చరిత్రను రాసిన ద్యావనపల్లి గారికి కృతజ్ఞతలు. తెలుగులో తొలి ద్విపద కావ్యం గోన బుద్ధారెడ్డి రాసిన రంగనాథ రామాయణం గురించి వ్యాసంలో ప్రస్తావిస్తూ, వాల్మీకి, గోనబుద్ధారెడ్డి రాసిన రామాయణంలో స్థానిక విషయాలు కూడా ప్రస్తావించడం సంతోషం. ఉమ్మడి పాలమూరుజిల్లా గోపాల్‌పేట మండలంలో వెల్లి విరిసిన జైన శైవ బౌద్ధ సంస్కృతుల గురించి బావరి శిష్యుడు పింగయ్య కృష్ణ నది తీర ప్రాంతం వరకు బౌద్ధంను వ్యాపింప జేయడం, ఇవన్నీ తెలంగాణ చరిత్ర తెలుసుకోవాలి అనుకునే నా లాంటి వాళ్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. సారానాడ్ స్ఫూర్తితో జింకలవీడు లాంటి ప్రాంతాలుగా మారడం, ఆంధ్ర మహాజనపధములో ఈ ప్రాంతము గురించిన వివరణ ఉండడం గొప్ప విషయం. అక్కడి ఇనుపరాతి గుట్టలు నుండి వచ్చిన ఇనుముతో పనిముట్లను తయారు చేసి, వ్యవసాయ కార్యకలాపాలను కొనసాగించడం గమనించవచ్చు. శాతవాహనుల నుండి కల్యాణి చాళుక్యుల వరకు ఈ ప్రాంతముతో ఏదో ఒక రూపంలో సంబంధం కలిగి ఉండడం, అంతేకాదు కుతుబ్‌షాహీల వరకు ఈ తెలంగాణ ఉద్యమం కాలం వరకు వీరి పోరాటం అప్రతిహతంగా కొనసాగింది. తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంత గొప్ప ప్రాచీన సాంస్కృతిక చరిత్ర కలిగిన చారిత్రక సంపదను, దేవాలయాన్ని అభివృద్ధి చేసి తెలంగాణ చారిత్రక ఖ్యాతిని ఇనుమడింప చేయాలి. సురవరం ప్రతాపరెడ్డి ఆంధ్రుల సాంఘిక చరిత్రలోను దీని ప్రస్తావన ఉండడం గొప్ప విషయం.

–భారత అవినాష్, జనగామ

## పరిశోధకులకు శుభవార్త దక్కన్ ల్యాండ్‌కు ISSN ఆమోదం

**దక్కన్ ల్యాండ్ మాసపత్రిక** ISSN (International Standard Serial Number) **ఆమోదం పొందినదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం. మా** ISSN **2581-3188. ప్రముఖ, ఔత్సాహిక, పరిశోధకులు తమ పరిశోధనాత్మక, విశ్లేషణాత్మక రచనలను ప్రచురింప జేసి వినియోగించుకోవడం ద్వారా ప్రాచుర్యం చేసుకోవడానికి ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరుతున్నాం.**

**రచయితలు తమ రచనలను పంపవలసిన చిరునామా :**
**“చంద్రం”** 3-6-712/2, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029 Telangana.
**సంప్రదించవల్సిన ఆఫీస్ ఫోన్ : 9030626288**
E-mail: desk.deccan@gmail.com
website: www.deccanland.com

**- ఎడిటర్**

ISSN 2581-3188

విషయసూచిక


# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 14 సంచిక : 1 పేజీలు : 60

సెప్టెంబర్ - 2025

సంపాదకులు

**మణికొండ వేదకుమార్**

9848044713

edit.deccan@gmail.com

సహాయ సంపాదకులు

**కట్టా ప్రభాకర్**

సర్క్యులేషన్

**సయ్యద్ ఖైజర్ భాష**

9030626288

వాణిజ్య ప్రకటనలు

**కె. సచిన్**

86866 64949

ఫొటోగ్రాఫర్

**టి.స్వామి**

కవర్‌పేజీ

**గుప్త ఆలయాలు**

layout - Composing & Printed @

DECCAN PRESS

ఆజామాబాద్, హైదరాబాద్-500 020

Mobile: 90599 50055

deccanpress.hyd@gmail.com

కార్యాలయ చిరునామా

TELANGANA RESOURCE CENTRE

DECCAN LAND
"CHANDRAM" 3-6-712/2, St.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029
TELANGANA
Mobile: 9030626288
Fax: 040-27635644
E-mail: desk.deccan@gmail.com
website : www.deccanland.com

**కృతజ్ఞతలు**

దక్కన్ ల్యాండ్ మాసపత్రికకు సలహాలు, సూచనలు అందించిన వివిధ రంగాల నిపుణులకు మా కృతజ్ఞతలు.


# లోపలి పేజీల్లో...



కవర్ స్టోరీ 27వ పేజీలో

చెట్టంత మనిషి వనజీవి రామయ్య



అతి చిన్న స్పటిక శివలింగాన్ని మట్టి నందిని అందించిన తెలంగాణ




తెలంగాణ తొలితరం మేధావి కుంభం మధుసూదన్ రెడ్డి ................ దక్కన్ న్యూస్ ......................... 6
అక్షరాస్యతకు ప్రధాన ఆటంకం పేదరికం..... (ఎడిటోరియల్) .......... వేదకుమార్. యం ......................... 7
మహా యోధ అనిశెట్టి రజిత .................................................. బి.ఎస్. రాములు ......................... 9
మత్తు దించే మని ఎమిథిస్ట్ ................................................ చకిలం వేణుగోపాలరావు ................. 9
“స్వంత కథ” ........................................................................ పరవస్తు లోకేశ్వర్ ......................... 11
స్పటిక శివలింగాన్ని, మట్టి నందిని అందించిన తెలంగాణ ..... ఈమని శివనాగిరెడ్డి-స్థపతి ............. 13
సంస్కృతి, సాంప్రదాయాలు తెలిపే టూరిజం ............................ దక్కన్ న్యూస్ ......................... 14
గ్లోబల్ వార్మింగ్ - మహా విధ్వంసాలు ..................................... డా॥ ఆర్. సీతారామారావు ............. 15
జీవులలో ఆశించదగిన మార్పులు: బయోటెక్నాలజీ!! .............. పుట్టా పెద్ద ఓబులేసు ..................... 17
చెట్టంత మనిషి .................................................................... కె. శ్రీనివాస్ ......................... 21
ఉమ్మడి ప్రకాశం జిల్లా శిలా & ఖనిజ సంపద ........................ కమతం మహేందర్‌రెడ్డి ................. 23
గుప్త దేవాలయాల శిల్ప వైభవం ............................................ ఎసికె. శ్రీహరి ......................... 27
ప్రపంచ నదుల ప్రాముఖ్యత .................................................. ఫోరం ఫర్ ఏ బెటర్ హైదరాబాద్ .......... 31
కోర్టు తీర్పుల్లో సాహిత్యం అవసరం - అనవసరం! ..................... మంగారి రాజేందర్ (జింబో) ............ 33
మహారాజ సంగీత కళాశాల .................................................. డా॥ జి.యస్. రామయ్య ................. 35
బాపు సాహిత్య దృష్టికి మూలమైన జీవిత నేపథ్యం ................ డా॥ నాగసూరి వేణుగోపాల్ ............ 37
ఉపాధ్యాయ దినోత్సవ ఔన్నత్యం ........................................ కె. సత్యప్రసన్న ......................... 40
బాల సాహిత్య పఠనా కార్యక్రమం .......................................... ఖైజర్ భాషా ......................... 42
అయిటిపాములు చరిత్ర ........................................................ శ్రీరామోజు హరగోపాల్ ................. 43
ఓజోన్ పొరను రక్షించుకుందాం ............................................ కట్టా ప్రభాకర్ ......................... 46
కాకతీయుల కాలం నాటి శృంగార బావి రహస్యం! .................... ఆమంచ లోకేష్ ......................... 47
ఎన్.గోపి జలగీతం కావ్యం .................................................. డా. జె. నీరజ ......................... 49
ఆలోచనల అన్వేషణ పోడ్ కాస్ట్ .............................................. కొత్వాల్ సచిన్ ......................... 52
వైట్ మొఘల్స్ ........................................................................ జువ్వాడి దేవీ ప్రసాద్ ................. 53
వెదజల్లే పద్ధతిపైనే రైతుల మక్కువ ........................................ బాలారణ్య ......................... 55
అంటుకట్టు సాగుతో అధిక దిగుబడి ........................................ బాలారణ్య ......................... 56
పూటకూళ్ళవ్వ (కథ) .............................................................. మాదారపు వాణిశ్రీ ..................... 57


**‘దక్కన్ ల్యాండ్’**లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. ‘దక్కన్ ల్యాండ్’ను పర్యావరణ, వారసత్వ సంపద, సంస్కృతి, జీవవైవిద్య అభిప్రాయ వేదికగా, రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే **‘దక్కన్ ల్యాండ్’** లక్ష్యం.

## సాధికారత కలిగిన తెలంగాణ తొలితరం మేధావి

# కుంభం మధుసూదన్ రెడ్డి

***తెలంగాణ సాధనలో క్రియాశీలక పాత్ర***
***ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా సేవలు***
***బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నివాళి***
***సంతాపం ప్రకటించిన పలువురు ప్రముఖులు***

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కుంభం మధుసూదన్‌రెడ్డి (90) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న ఆయన జూలై 23, 2025న నారాయణగూడ (హైదరాబాద్)లోని తన నివాసంలో చివరిశ్వాస విడిచారు. ఆయనకు భార్య విమల, ముగ్గురు కుమారైలు ఉన్నారు.



**స్వరాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర**

నల్లగొండ జిల్లా, మర్రిగూడ మండలం, శివన్నగూడానికి చెందిన శివారెడ్డి, రంగనాయకమ్మకు 1935లో మధుసూదన్‌రెడ్డి జన్మించారు. ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం శివన్నగూడెంలో, ఇంటర్మీడియట్ హైదరాబాద్ వీవీ కళాశాలలో, డిగ్రీ నిజాం కళాశాలలో పూర్తిచేశారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా గొప్ప పాలనాధ్యక్షుడుగా వనితీరు కనబరిచారు. ఓయూ సోషల్ సైన్సెస్ డీన్‌గా వ్యవహరించారు. రాజనీతి శాస్త్రంలో గొప్ప బోధకుడిగా పేరొందిన ఆయన వివిధ దేశాల్లో నిర్వహించిన సెమినార్లలో పాల్గొన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించారు. ఉద్యమకారులనుంచి రాజకీయ నేతలవరకు అందరితో కలిసి పనిచేసిన ఘనత ఆయనది.

ఆయన ఆల్ ఇండియా పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు.

**మధుసూదన్‌రెడ్డి మరణం తెలంగాణకు తీరని లోటు:** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో.. ఒక ప్రొఫెసర్‌గా, మేధావిగా, భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, ఉద్యమ పాఠాలు బోధిస్తూ.. క్రియాశీలకంగా కృషి చేశారని కేసీఆర్ తెలిపారు. ప్రొఫెసర్ మధుసూదన్‌రెడ్డితో తనకున్న ఉద్యమ బంధాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తెలంగాణ సామాజిక, రాజకీయ నిర్మాణం పట్ల లోతైన అవగాహనతో, పూర్తి సాధికారత కలిగిన తెలంగాణ తొలితరం మేధావిగా, బహుజన పక్షపాతిగా మధుసూదన్‌రెడ్డి ఆలోచనధార చాలా గొప్పది. వారి మరణం తెలంగాణకు తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

మధుసూదన్‌రెడ్డి మృతి పట్ల పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే ఓయూ మాజీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ సులేమాన్ సిద్దిఖీ, ప్రముఖ సామాజికవేత్త ప్రొఫెసర్ కంచె ఐలయ్య, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, రామానందతీర్థ గ్రామీణ విద్యాసంస్థ చైర్మన్ నారా కిశోర్‌రెడ్డి, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, హైకోర్టు మాజీ అడ్వకేట్ జనరల్ ప్రకాశ్‌రెడ్డి, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, విశ్రాంత న్యాయమూర్తులు, తెలంగాణ ఉద్యమకారులు, వివిధ పార్టీల నేతలు, ప్రొఫెసర్లు, వర్సిటీల వైస్ చాన్స్‌లర్లు ఆయన నివాసానికి వచ్చి భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. మధుసూధన్‌రెడ్డి అంత్యక్రియలు ఫిల్మ్‌నగర్‌లోని మహాప్రస్థానంలో నిర్వహించారు.

– దక్కన్‌న్యూస్
m : 9030 6262 88
e:desk.deccan@gmail.com




# అక్షరాస్యతకు ప్రధాన ఆటంకం పేదరికం..

ఈ నెలలో వివిధ అంశాలపై అంతర్జాతీయ దినోత్సవాలను జరుపుకుంటున్నాం. ఈ దినోత్సవాలు ఆయా అంశాలపై ప్రజలలో అవగాహన పెంచి, స్ఫూర్తిని కలిగిస్తాయి. ప్రతి సంవత్సరం ఒక కొత్త థీమ్‌తో జరుపుకోవడం ద్వారా ఆ అంశాలపై విస్తృతమైన, బహుముఖ కోణాల్లో నూతనమైన అవగాహన కలుగుతుంది. కొత్త ఒరవడితో పురోగతికి తోడ్పడుతుంది.

సెప్టెంబర్ 8న అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. 1967 నుండి యునెస్కో ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంది. ఏ దేశంలోనైనా ఆ దేశపు అక్షరాస్యత ఆ దేశపు సామాజిక, ఆర్థికాభివృద్ధికి కీలకం. ఏ భాషలోనైనా చదవడం, రాయడం చేయగలిగినవారు అక్షరాశ్యులుగా గుర్తించబడతారు. అక్షరాస్యత ఆ ప్రాంతపు లేదా ఆ దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఎంత కీలకమో ఆ ప్రాంతపు లేదా ఆ దేశ ఆర్థిక వ్యవస్థ ఆ ప్రాంతపు అక్షరాస్యత పెరుగుదలకు అంతే కీలకమైనది. ఇవి పరస్పర ఆధారితాలు.

ప్రపంచ దేశాలతో పోలిస్తే అక్షరాస్యతలో మనదేశం చాలా వెనుకబడి వుంది. ప్రపంచ జనాభాలో 34 శాతం నిరక్షరాస్యులు మన దేశంలోనే వున్నారు. మనదేశపు సగటు అక్షరాస్యత రేటు 78 శాతం మాత్రమే. కేరళ, ఉత్తరాఖాండ్, మిజోరామ్, త్రిపుర, ఢిల్లీ వంటివి ప్రగతిని సాధిస్తుండగా బీహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్ మొదలైనవి సగటు అక్షరాస్యతకు దూరంగా ఉన్నాయి.

అక్షరాస్యత అనేది వ్యక్తులు తమ లక్ష్యాలను సాధించడానికి వారి జ్ఞానం, సామర్థ్యం, నైపుణ్యం అభివృద్ధి చేసుకోవడానికి, సామాజిక స్థితిగతులను అర్థం చేసుకోవడానికి, వాటిలో మార్పులు తేవడానికి అవసరమైన చైతన్యాన్నిస్తాయి. మనుషుల మధ్య ఉన్నతమైన మానవీయ సంబంధాలను ప్రోది చేయడానికి, వివిధ సమూహాల మధ్య ఐక్యతను సాధించడానికి, ప్రకృతికి మనిషికి గల అంతస్సంబంధాలను అర్థం చేయించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడానికి, సాంస్కృతాభివృద్ధికీ అక్షరాస్యత దోహదం చేస్తుంది. మహిళా సాధికారతను పెంచుతుంది. అక్షరాస్యత రేటు పెరగడానికి ముఖ్య ఆటంకం పేదరికం, సామాజిక అసమానలు, వివక్షలు, సమాన అవకాశాలు లేకపోవడం, విద్యకు ఉపాధికి మధ్య అంతరాలు, పేదరికం వల్ల ప్రతి ఏడాది డ్రాపవుట్ పెరుగుతున్నారు. ఈ సామాజిక, ఆర్థిక ఆటంకాలు తొలగినప్పుడే సంపూర్ణ అక్షరాస్యత సాధ్యమవుతుంది.

విద్య మానవ సహజమైన ప్రాథమిక హక్కు. ప్రజలందరికీ ఎలాంటి వివక్షలూ లేకుండా విద్య అందించడం వ్యవస్థ బాధ్యత. సమగ్ర ప్రణాళిక, నిబద్ధత కలిగిన కార్యాచరణ అమలు చేయాలి. పిల్లలు చదువు మానేయకుండా నిరోధించడానికి ఎనిమిదో తరగతి వరకు నో ఫెయిల్ విధానం అమలు చేయాలి. వారంలో అన్ని రోజులూ ఆరోగ్యకరమైన, సంతృప్తికరమైన మెనూతో అన్ని పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో ట్యూషన్ ఫీజు ఉండకూడదు. ప్రైవేట్ స్కూల్సులో ఫీజుల విధానంపై పర్యవేక్షణ ఉండాలి. బాల కార్మిక వ్యవస్థను అడ్డుకోవాలి. పిల్లల తల్లిదండ్రులు ఆదాయవనరులు పెరిగే అవకాశాలు కల్పించబడాలి.

సంపూర్ణ అక్షరాస్యత సాధనా కృషిలో భాగస్వాములవుదాం.

వేదకుమార్.యం

(మణికొండ వేదకుమార్)
ఎడిటర్

# మహా యోధ అనిశెట్టి రజిత

అనిశెట్టి రజిత ప్రముఖ కవయిత్రి, రచయిత్రి, ఆర్గనైజర్, మహిళా వాది, బహుజనవాది, సోమవారం 11 ఆగస్టు 2025న సాయంత్రం గుండె నొప్పితో అమరులయ్యారు. ఒక మహావృక్షం నేల కొరిగింది.

అనిశెట్టి రజితతో 1990 నుండి 35 ఏళ్లుగా విడదీయని అనుబంధం. ఎపుడూ నిండుహృదయంతో అన్నా అనే ఆ పిలుపు ఇప్పటికీ అలా మారు మోగుతూనే ఉంది. వికసించిన మహిళా వాది, బహుజనవాది. కార్యకర్త. నాయకురాలు, మేధావి. కవయిత్రి రచయిత్రి. సంకలనకర్త. సహృదయ సౌజన్యశీలి. సాహితీవేత్తలకు ఒక ఆదర్శ నమూనా!

అనిశెట్టి రజిత మృతితో తెలుగు సాహిత్యం గొప్ప సాహితీ వేత్తను కోల్పోయింది. వారి మృతి పట్ల తీవ్ర సంతాపం అర్పిస్తూ వారి కృషి గురించి నాలుగు మాటలు.

### బీసీ సగర సామాజిక వర్గం నుండి ఎదిగిన వజ్రం

బీసీ ల్లోని ఉప్పరి/సగర సామాజిక వర్గం నుండి రాతి నేలను చీల్చుకొని మహావృక్షంలా ఎదిగారు అనిశెట్టి రజిత. అనిశెట్టి రజిత చరిత్ర నిర్మాతగా తనదైన చరిత్ర సృష్టించుకుంది. కవితాధారలో ప్రసంగాల్లో నవ యువత ఆవేశం, ధర్మాగ్రహం, నిత్య చైతన్యశీలి ప్రత్యేకత.



అనిశెట్టి రజిత గొప్ప యోధ. ఒక్కటేమిటి.. ఉద్యమం ఎక్కడ ఉంటే అనిశెట్టి రజిత అక్కడ ఉంటుంది. ఉద్యమంలో భాగమవుతుంది. ఉద్యమాల వెంట నడుస్తుంది. ఉద్యమాలు, కవిత్వం, సాహిత్యం, రకరకాల సంకలనాలు, ఒంటరి మహిళా గాథల సంకలనాలు ప్రచురణ, సభలు సమావేశాలు, మహిళా సాధికారికత, బీసీ ఉద్యమ నిర్మాణం తప్ప అనిశెట్టి రజితకు వ్యక్తిగత జీవితం అంటూ వేరే లేదు. తన జీతాన్ని జీవితాన్ని సామాజిక సాహిత్య ఉద్యమాలకు అంకితం చేసింది. ఏ మీటింగ్ కు వెళ్లినా వెంట కెమెరా తెచ్చుకొని ఆ వార్తలను అందరికి స్ఫూర్తి దాయకంగా అందించేది.

అనిశెట్టి రజిత కాకతీయ యూనివర్సిటీలో నాన్ టీచింగ్ స్టాఫ్‌గా పని చేసి రిటైరయ్యారు. కాత్యాయనీ విద్మహే, జ్యోతి, వంటి సాహితీవేత్తలతో సహవాసం ఆమె చైతన్యాన్ని నిత్యం ప్రజ్వరిల్ల జేసింది. క్రమంగా తానే స్ఫూర్తినిచ్చి కదిలించేదిగా ఎదిగింది.

వరంగల్ నుండి హైదరాబాద్ వచ్చినపుడల్లా దీపక్ టాకీస్ ఎదుటగల ఆచార్య పి యశోదారెడ్డి గారింట దిగేది. స్వంత ఇల్లుగా ఫీలయ్యేది. నేను కూడ అపుడపుడు అక్కడే కలుసుకనేది. అక్కడ అన్నీ తెలంగాణ ముచ్చట్లే. తెలంగాణ యాస భాష నుడికారం ఎంత గొప్పదో వంట అయ్యే దాకా, భోంచేసి పనిమీద బయలుదేరే దాకా తెలంగాణ ముచ్చట్లు. అనిశెట్టి రజిత తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నది. వందలాది కవుల రచయితల తలలో నాలుకలా ఆత్మీయురాలైంది.

### దరకమే ఐక్య వేదికలో అనిశెట్టి రజిత

దశాబ్దాల స్నేహంలో ఎన్ని రంగాల్లో కలిసి పని చేశామో ఎన్ని విషయాలు, భావాలు కలిసి పంచుకున్నామో లెక్కలేదు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలతో కూడిన దరకమే ఐక్య వేదిక నిర్మాణంలో అనిశెట్టి రజిత చురుకుగా పాల్గొన్నారు. 1992లో ప్రారంభమైన దరకమే ఐక్య వేదిక నిర్మాణంలో వరంగల్ జిల్లాలో పి.రాములు, పి.ఎన్. ప్రసంగి, శమశ్రీ మల్లయ్య, స్వామి తదితరులతో కలిసి బహుజన సాహిత్య ఉద్యమ నిర్మాణంలో ఎంతో కృషి చేశారు. 1992 నుండి వ్యవస్థాపక కన్వీనర్‌గా, అధ్యక్షుడిగా రాష్ట్ర నిర్మాణంలో నాకు వరంగల్ లో అంది వచ్చిన చేయి చేయూత అనిశెట్టి రజిత.

మా పెద్ద కొడుకు పాణిగ్రాహి పెళ్లి హన్మకొండలో 2000 ఫిబ్రవరిలో స్టేజి మ్యారేజి చేసినపుడు, ఆచార్య కొత్తపల్లి జయశంకర్, కాళోజీ మొదలైన వారి చేతులమీదుగా పెళ్లి జరగడంలో అందరిని ఆర్గనైజ్ చేయడంలో అనిశెట్టి రజితదే ప్రధాన పాత్ర.

### సంకలనకర్తగా:

అనిశెట్టి రజిత రిటైరయ్యాక కూడా పూనుకొని ప్రతి ఒకరికి ఫోన్ చేసి రాయించి తెచ్చిన సంకలనాలు సాహిత్య ఉద్యమంలో మైలు రాళ్లుగా నిలిచి పోయాయి. నూతన తరాలను ప్రోది చేసాయి. కొంతకాలం మహిళా రచయితల సంస్థను నిర్మించి ముందుకు నడిపారు. బహుజన బీసీ, మహిళా ఉద్యమాలలో సావిత్రి బాయి పూలే వారసత్వాన్ని కొనసాగించిన అనిశెట్టి రజితకు జోహారు.. నివాళి.

– బి.ఎస్. రాములు


తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ చైర్మన్

శతాధిక గ్రంథకర్త



# మత్తు దించే మణి ఎమిథిస్ట్

ఎమెథిస్ట్ అనేది క్వార్ట్జ్ యొక్క ఊదా రంగు ప్రభేదం ($SiO_2$). భారతీయ సంస్కృతిలో దీనిని ఉపరత్నంగా పరిగణిస్తారు. ప్రపంచవ్యాప్తంగా బిషప్‌లు దీనిని మతపరమైన ఉంగరాలు/ ప్రయోజనాల కోసం. ఉపయోగిస్తారు కాబట్టి దీన్ని బిషప్ రాయి (Bishop Stone) అని, దీనికి ఆపాదించిన లక్షణాల వల్ల నిగ్రహ రాయి (Soberitystone) అని అంటారు. దైవ రాయి (Divine stone), ఆత్మ శిల (Soul stone) వంటి ఇతర పేర్లు కూడా దీనికి ఉన్నాయి. ఇలా రాజులు, ధనికులు, మతాధికారులతో సహా సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉన్న రత్నాలకు అమెథిస్ట్ అనే పేరు రావటానికి వెనుక ఒక గ్రీకుపౌరాణికగాధ ఉన్నది.



డైయొనైసిస్ (Dionysus) మధుపానానికి, సౌఖ్యానికి అధిదేవత. ఏదో కారణం వల్ల ఆయనకు అవమానం జరిగింది, ఆ కోపాన్ని దారినపోయే ఒక అమాయక కన్యమీద చూపించబోయాడు. ఈ పరిస్థితుల్లో ఉన్న కన్యను రక్షించడానికి ఆర్టిమిస్ (Artemis) అనే ఇంకో దేవత ఆమెను శిలగా మారుస్తాడు. తరవాత తనతప్పు తెలుసుకొని పశ్చాత్తాపం చెంది డైయొనైసిస్ తన మధుపాత్రలోని మధువును ఆశిలపై పోస్తాడు. అందువల్ల తెల్లనిశిల నేరేడుపండు రంగులోకి మారిపోతుంది. డైయొనైసిస్ ను ప్రభావితంచేసిన కారణంవల్ల దీనికి మత్తుతగ్గించే శిలగా పేరు వచ్చింది.

Amethyst (A =not: Methostus = Intoxicated)

### చరిత్రలో ఎమిథిస్ట్

చరిత్రలో ఎమిథిస్ట్ చాలాకాల నమ్మకాలకు,కథలకు,మత విశ్వాసాలకు కేంద్రంగా నిలిచింది. 2000 బిసి నుండి దీని చారిత్రక ఆధారాలు ఉన్నాయి. సెయింట్ వాలెంటైన్ క్యుపిడ్ ప్రతిమఉన్న ఎమిథిస్ట్ ఉంగరాన్ని ధరించేవాడు అంటారు. పాత నిబంధనల ప్రకారం ఇజ్రాయెల్ లోని పన్నెండు జాతులకు ప్రతీకగా ఉన్న పన్నెండు రత్నాలలో ఎమిథిస్ట్ ఒకటి.

ఈజిప్టు పిరమిడ్లలో ఉన్న తుతన్ఖామున్ సమాధిలో స్కరాబ్ బీటిల్ (Scarab beetle) ఆకారపు ఎమిథిస్ట్ కడియం కనుగొనబడింది.

క్రైస్తవ మత పెద్దలు, రాజులు అప్పటిలో ఎమిథిస్ట్‌ను వజ్రానికి సమానమైన విలువనిచ్చే వారు. క్రమంగా ఇవి అన్ని చోట్లా దొరకటం ప్రారంభం కాగానే విలువ కాస్త తగ్గింది.


లియొనార్డో డావిన్సీ ఎమిథిస్ట్ వివేకాన్ని పెంచి చెడు ఆలోచనలను రాకుండా చేస్తుందని నమ్మేవాడు.

నబేతియన్లు భారత దేశంలో దొరికింది ఎమిథిస్ట్‌తో వివిధ దేశాల్లో వ్యాపార చేసినట్లు చరిత్రకారులు భావిస్తున్నారు.

1660లో రాజ్యాభిషేకం జరిగిన చార్లెస్II రాజుగారి ఆభరణాలలో ఎమిథిస్ట్ ప్రముఖగా ఉండేది.

గ్రీకు రోమన్ నాగరికతలలో ఎమెథిస్ట్‌కు మధ్యపాన వ్యతిరేక లక్షణాలు ఉంటాయనే నమ్మకం బలంగా పాతుకుపోయింది. అంతే కాకుండా దీనికి సమతుల్యత, ప్రశాంతత కలిగించే లక్షణాలు ఉంటాయనే నమ్మకం కూడా బలంగా పాతుకుపోయింది. చాలారకాల పారలౌకిక శక్తులు, జ్యోతిష్య పరమైన శక్తులు ఈ రత్నాలకు ఆపాదించడం జరిగింది. ఎమెథిస్ట్‌ను శనిగ్రహం యొక్క ప్రతీకగా కూడా భావిస్తారు.భారతదేశ సంస్కృతిలో ఎమెథిస్ట్ చాలా పురాతనకాలం నుండి భాగంగా ఉంది. దీని నేరేడుపండు రంగు వల్ల జంబుమణి, జమునియా అని, అమెథిస్ట్ కు దగ్గరగా ఉన్న సిట్రైన్ పసుపు రంగులో ఉండటం వల్ల కాంచన మణి అని స్ఫటికరూపంలో ఉండటం వల్ల కటెల్లా వంటి అనేక పేర్లతో వ్యవహరిస్తారు.

వరాహమిహిరుడు (సౌగంధిక అనేపేరుతో) ప్రస్తావించిన 22 మణులలో ఇదికూడా ఒకటి. సాధారణంగా నీలమణులలో ఒకటిగా పరిగణించబడుతున్నందున దీని ప్రస్తావన సాహిత్యంలో ప్రత్యేకంగా ఉండదు.



**అమిథిస్ట్ ఖనిజ సమాచారం:**

దీని రసాయనిక కూర్పు సిలికాన్ డయాక్సైడ్. కొద్దిగా ఐరన్ ఆక్సైడ్ మలినాలు ఉంటాయి.

లవంగ/బైంజనీ వర్ణాల వివిధ ఛాయలు లోఉండే పారదర్శక స్పటికాలు ఒక్కో సారి దాదాపు నలుపు రంగులో ఉంటాయి.

**స్పటిక వ్యవస్థ:**

హెగ్జాగోనల్, వక్రీభవన సూచిక 1.543 నుండి 1.544. కాఠిన్యం 7, విశిష్ట గురుత్వం 2.65 గా ఉంటాయి.

ఐరన్, అల్యూమినియం మలినాలు, రేడియో ధార్మికత, స్పటిక నిర్మాణం దీని నేరేడుపండు వంటి రంగుకు కారణం.

అమిథిస్ట్ ఖనిజశిలలో ఉండే హైడ్రోథర్మల్ సిరలలో, గ్రానైట్ పెగ్మటైట్‌లో, బసాల్ట్ వంటి అగ్నిపర్వత శిలలలో జియోడ్స్ గాను, కావిటీలో ఏర్పడుతుంది.

ప్రపంచ వ్యాప్తంగా బ్రెజిల్, ఉరుగ్వేలు అమిథిస్ట్ జియోడ్ లకు ప్రసిద్ధి చెందాయి. రష్యా, అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఇంకా చాలా దేశాల్లో కూడా దొరుకుతుంది.



అమెథిస్టు పుష్పాలు, ఉరుగ్వే

**అమెథిస్టు లభ్యత:**

భారత దేశంలో చాలా ప్రాంతాలలో అమిథిస్ట్ ఉంది. ఎక్కువగా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో దొరుకుతుంది.

హైదరాబాద్‌తో సహా తెలుగురాష్ట్రాల్లో అమిథిస్ట్ దొరికింది. బోయినపల్లి, ఉప్పల్, సికింద్రాబాద్ ప్రాంతాలలో అమిథిస్ట్ ఉన్నట్లుతెలిసింది. ఇటీవల మజీద్ బండ ప్రాంతంలో కూడా కనిపించినట్లు సమాచారం. సిద్దిపేట, జనగామ ఏరియా లో కూడా విరివిగా లభిస్తుందని తెలుస్తోంది. నోబుల్ బహుమతి గ్రహీత CV రామన్ తన పరిశోధన కోసం ఎమిథిస్ట్ ను హైదరాబాద్ ప్రాంతం నుంచి సేకరించటం గమనార్హం.

సర్ C.V రామన్ ఎమిథిస్ట్ ఖనిజం పట్ల ఆసక్తి కనబరిచారు. 1954లో తన పరిశోధనల ఫలితాలు కరెంట్ సైన్స్ అనే పరిశోధనా పత్రిక లో "Amethyst it's nature and origin" అనే శీర్షికతో ప్రచురించారు. దీనికి కావలసిన ఎమిథిస్ట్ ఖనిజం కొంత శ్రీలంక నుండి కొంత హైదరాబాద్ ప్రాంతం నుంచి తెచ్చినట్లు తెలిపారు.

ఆ పరిశోధనా పత్రం ప్రకారం స్పష్టమైన క్వార్ట్ మరియు అమెథిస్ట లో తులనాత్మకభౌతిక శాస్త్ర పారామితులు పరిశీలిస్తే, వాటి సాంద్రతలో తేడా లేదని నిశ్చయంగా తెలుస్తోంది. అమెథిస్ట్ మరియు స్వచ్ఛమైన క్వార్ట్ కూడా "టిండాల్ ప్రభావాన్ని" (Tyndal effect) ఇవ్వకపోవడంలో ఒకదానికొకటి పోలి ఉంటాయి, అయితే ఈ ఎఫెక్ట్ స్మోకీ క్వార్ట్‌లో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. పరిశోధన ఫలితాలు అమెథిస్ట్ యొక్క నిర్మాణంలో స్పటికార క్వార్ట్‌ను పోలి ఉంటుందని చూపిస్తున్నాయి, కానీ ఎలక్ట్రానిక్ కాన్ఫిగ రేషన్‌లో తేడా ఉంటుంది. తక్కువ సమరూపతరగతికి చెందిన మోనోక్లినిక్ అణు నిర్మాణం ఎమిథిస్ట్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.అందువల్ల ఎమిథిస్ట్ యొక్క ఆప్టికల్ బైయాక్సియాలిటీ, ప్లియోక్రాయిసమ్ వేరుగా ఉంటాయి. ఈ ఫలితాలు యుగ్మత లేని (Twinning free) ప్రత్యేకంగా ఎంపిక చెయ్యబడిన ఎమిథిస్ట్‌పై చేసిన భౌతిక శాస్త్ర పరిశోధనా ఫలితాల వల్ల వెలుగులోకి వచ్చినట్లు ఆ పరిశోధనా పత్రం వల్ల తెలుస్తోంది.

**ఉపయోగాలు**

అన్ని ప్రదేశాలలో ఎక్కువగా లభించడం వల్ల ఈ రత్నాలకు అనేక ఉపయోగాలు ఉన్నాయి, ఆధ్యాత్మికతతో సంబంధించిన ఉన్నందున బిషప్‌లు ధరిస్తారు. బౌద్ధమత ప్రక్రియలో భాగంగా కూడా ఉంది. అనేకరకాల ఆభరణాలలో వాడతారు. పెద్ద పెద్ద స్పటికాలుగా లభించడం వల్ల అలంకరణకు కూడా పనికివస్తుంది. నీలిరంగుకు దగ్గరగా ఉన్నందున నీలాలకు ప్రత్యామ్నాయంగా కూడా పనికివస్తుంది.

ప్రశాంతత కోసం పనిచేసే లక్షణం ఉందన్న నమ్మకం వల్ల నిద్ర కోసం, వ్యసనాలకు విరుగుడుగా, ఆధ్యాత్మిక చింతన పెంపొందించే పదార్థంగా కూడా ఎమిథిస్ట్ వాడుతారు.

–చకిలం వేణుగోపాలరావు
డిప్యూటీ డైరెక్టర్ జనరల్ జిఎస్ఐ(రి)
m: 9866449348
e: venugopal.chakilam1@gmail.com

కర్టెసీ: బి.వి.భద్రగిరీష్

# "స్వంత కథ"

(గత సంచిక తరువాయి

ఒక కొడుకు కూడా పుట్టాడు. పైకి రోజులు సంతోషంగానే గడుస్తున్నాయి. జీవితం "మకాన్ సే దుకాన్, దుకాన్ సే మకాన్" అన్నట్లు తయారయ్యింది. భౌతిక జీవితం బాగానే ఉన్నా అంతరంగిక ఆత్మకు సంబంధించిన జీవితంలో పెద్ద డొల్లతనం ఏర్పడింది. ఏదో ఒక చెప్పరాని వెలితి. నలభై సంవత్సరాల వయస్సులో ఆకస్మికంగా, ఆక్సిడెంటల్‌గా నాకు తెలియని, నాకు కాని జీవితంలోకి, నాది కాని ప్రపంచంలోకి వచ్చి పడినట్లయ్యింది. అసలు నేనేంది? ఎక్కడ్నించి ఎక్కడికి ప్రయాణించి ఇక్కడికి వచ్చాను? అసలు నా అస్తిత్వం, నా చైతన్యం ఏమిటి అని నాలో లోపల ఒక సంఘర్షణ మొదలయ్యింది. కారల్ మార్క్సు చెప్పిన "ఏలియనేషన్" మానసిక వైమనస్యత అంటే ఇదే కాబోలని వేదన, నిరంతర మథనం ప్రారంభ మయ్యింది. అసలు మనిషి తన నలభై సంవత్సరాల నడి వయస్సులో తన సహజసిద్ధ అస్తిత్వాన్ని, చైతన్యాన్ని వదులుకొని మెయిన్‌స్ట్రీమ్ జనజీవన స్రవంతిలో కలవగలడా? అనేది ఒక ముఖ్యప్రశ్నగా మారి "ముల్లులా" నా ఆత్మను తూట్లు తూట్లుగా పొడవసాగింది.



"జంతువులా సంతృప్తిగా బ్రతికే బదులు, మనిషిలా అసంతృప్తితో బ్రతకటం మేలు" అన్న జె.ఎస్. మిల్ కొటేషన్ తరచుగా జ్ఞాపకం వచ్చేది. నా తోటి ఉద్యోగ మిత్రులు చాలామంది ప్రతిరోజు "పంచరంగుల పిచ్చినోట్లను" రెండు చేతులా సంపాదిస్తూ ప్రతి సాయంత్రం "మెహఫిల్"లో కూచుని హెూమ జ్వాలల భగభుగలలో తేలిపోతుండేవారూ. వారి సావాస దోషంతో నేనూ కూచునేవాడిని. వారందరూ షేర్ మార్కెట్ల గురించి, భూముల దంధాల గురించి మాట్లాడుతుంటుంటే అదంతా నాకు గ్రీక్ అండ్ లాటిన్ భాషలా తోచేది. "పైసా హీ పరమాత్మాహై" అనే మనుషుల సాంగత్యం నాకు చికాకు కల్గించేది. తాగుతున్నపుడు కూడా నాకు పత్తి రైతుల, చేనేత కార్మికుల ఆత్మహత్యలు, ఇరాక్ యుద్ధమూ, ప్రపంచీకరణ జ్ఞాపకం వచ్చి నాలో తెలియని అసహనం, నాపైన నాకే కోపమూ, అసహ్యమూ కలిగేవి. కనపడే యుద్ధం అవతలి ప్రపంచంలో జరుగుతుంటే కనపడని యుద్ధం నాలో నిరంతరం జరుగుతుండేది. "మనసున్న మనిషికి సుఖము లేదంతే" అని ఆత్రేయ అన్నట్లు తయారయ్యింది నా జీవితం.

అట్లాంటి సంక్షోభ దినాలలో నాకు "నెల నెలా వెన్నెల" అనే సాహితీ సంస్థతో పరిచయం జరిగింది. ప్రతి నెలా ఒక ఆదివారం సాయంత్రం ఆ సమావేశాలు జరుగుతూ ఉండేవి. దానిని క్రమం తప్పకుండా శ్రీ సి.వి. కృష్ణారావుగారు నిర్వహించేవారు. యువ కవులు, సీనియర్ కవులు ఆ వారంలో రాసిన తాజా తాజా కవితలు చదివి వినిపించేవారు. సాహిత్యాభిమానులు వచ్చేవారు. సాహిత్యంపై చర్చలు జరిగేవి. నెమ్మది నెమ్మదిగా నాలోని సాహిత్య జీవి మళ్లీ పునర్జన్మించసాగాడు. నగరంలో జరుగుతున్న సాహిత్య సభలకు, పుస్తకావిష్కరణలకు హాజరు కావటం ప్రారంభించాను. దానితో కొంచెం చిత్తశాంతి మరికొంత హృదయశాంతి లభించింది. నా జీవితం సాహిత్యంతో మొదలై సమసమాజ ఉద్యమాల్లోకి వెళ్లి మళ్లీ నా జన్మ స్థానమైన సాహిత్యానికి వచ్చింది. రకరకాల ఇంగ్లీష్, తెలుగు పుస్తకాలు దండిగా కొని మెండుగా చదివాను. నా కంటూ ఒక స్వంత గ్రంథాలయం దిన దిన ప్రవర్ధమానంగా కొనసాగింది. మనిషి మళ్లీ కొంచెం కుదుటపడ్డాడు.

జేబులు నిండుగా ఉండటం వలన "హ్యాపి ఎస్కేప్" కోసం కుటుంబ సమేతంగా కొన్ని, ఎక్కువకెక్కువగా మరికొన్ని ఒంటరి యాత్రలు చేసాను. నా స్వభావం సహజంగానే ఒంటరి సంచారాలను ఇష్టపడుతుంది. ఒంటరి యాత్రల లక్ష్యం మనలోకి మనం ప్రయాణించటం ఆత్మావలోకనానికి అది చక్కని అవకాశం. చరిత్ర, ప్రకృతి అభిమానినైన నేను రాష్ట్రంలోని, దేశంలోని అనేక ప్రాంతాలు విస్తృతంగా సందర్శించాను. గతంలో రాహుల్ సాంకృత్యాయన్, సంజీవ్‌దేవ్‌ల వల్ల అమితంగా ప్రభావితుడినైన నేను ఇప్పుడు స్వేచ్ఛ, అవకాశాలు లభించినందున "ఘుమక్కడ్" సంచారతత్వాన్ని అలవరచుకున్నాను.

ఉన్న జీవితంతో సమాధానపడటం రాజీ పడటం మొదలయ్యింది. నా లోపలి వెలితిని పూడ్చటానికి సాహిత్యాన్ని, అధ్యయనాన్ని, రచనను ఆలంబనగా చేసుకున్నాను. ముందు వచన కవితలు రాసాను. కొన్ని పత్రికలలో అచ్చయిన్నాయి. తర్వాత నాకు అలవాటైన వ్యాస రచన సాగించాను. కవి మిత్రుడు వేణు సంకోజు పట్టు పట్టటంతో మొదటిది, చివరిదీ ఐన కవిత్వ పుస్తకం "ముసాఫిర్" (యాత్రికుడు) వచ్చింది. దానికి జతగా నేను రాసిన వ్యక్తి చిత్రాలు (Pen Portraits)కూడా వచ్చింది. నాకు బాగా తెలిసి, నన్ను ప్రభావితం చేసిన ప్రముఖుల గురించి అందులో చిత్రించాను.

1995-96 నుండి తెలంగాణా జనసభ వారు ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధన కోసం తెలంగాణా అంతటా సభలు జరపటం మొదలు పెట్టారు. 1969 ఉద్యమంలో నేనూ

పాల్గొన్నాను. కావున మళ్లీ నాలోపలి పాత ఉద్యమకారుడు మేల్కొన్నాడు. "తిట్టేనోరు–తిరిగే కాలు" ఊరికే ఉండదు కదా! అనతికాలంలోనే తెలంగాణా ఉద్యోగులందరూ కల్సి కేవలం రాష్ట్ర సాధనే లక్ష్యంగా "తెలంగాణా ఉద్యోగుల సంఘం"ను స్థాపించారు. అందులో నేను కీలక పాత్ర పోషించి రాష్ట్ర సంఘానికి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనాను. ఇక ఆ సంఘం విస్తరణకై తెలంగాణాలోని అన్ని జిల్లాలు పర్యటించాను. గతంలో నేను సంపాదించిన నా నిర్మాణ శక్తి యుక్తులన్నీ ఆ సంఘానికి ఉపయోగ పడినాయి. ప్రతి సంవత్సరం ఆ సంఘం తరపున వార్షిక డైరీలు తీసుకరావటంలో, దాని రూపకల్పనలో నా మేధోశక్తి ఎక్కువగా ఉపయోగపడింది.

2001లో "తెలంగాణా రచయితల వేదిక" ఆవిర్భవించింది. అందులో కూడా చురుకుగా నా వంతు పాత్ర పోషించాను. "చరిత్ర నైనా చదువుతుండాలి లేదా చరిత్ర నిర్మాణంలోనైనా పాల్గొనాలి" అనే బాలగోపాల్ మాటలు నాకు నిత్యస్మరణీయాలు.

2001లో టి.ఆర్.యస్. రాజకీయ పార్టీగా అవతరించిన తర్వాత ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఊపందుకున్నది. నా వంతు కర్తవ్యంగా ఒక ప్రత్యేకమైన, విశిష్టమైన పని ఎవరూ చేయనిది చేయాలనిపించింది. చాలా రోజులు ఆలోచించి "ప్రత్యేక తెలంగాణా ఉద్యమాల చరిత్ర" రాయాలని నిర్ణయించు కున్నాను. అందులో భాగంగానే 1969లో నడిచిన రక్త సిక్త ఉద్యమాన్ని ప్రముఖంగా వివరించాలని కూడా నిర్ణయించుకున్నాను. దీనికోసం చరిత్ర "తవ్వకం పని" చేయాలి. ఎట్లా మరి?

**ముల్కీ ఉద్యమం జన్మించింది బహమని సుల్తాన్ల కాలం "బీదర్"లో, అప్పటి నుండి 1969 ప్రత్యేక తెలంగాణా ఉద్యమం వరకూ నడిచిన చరిత్రను గ్రంథస్తం చేయాలని ప్రణాళిక వేసుకున్నాను.**

తప్పదు కావున ఉద్యోగానికి నెల రోజులు లాంగ్‌లీవ్ పెట్టాను. నా దగ్గరున్నవే కాక ఇంకా మరి కొన్ని చరిత్ర పుస్తకాలు సేకరించుకున్నాను. ముల్కీ ఉద్యమం జన్మించింది బహమని సుల్తాన్ల కాలం "బీదర్"లో, అప్పటి నుండి 1969 ప్రత్యేక తెలంగాణా ఉద్యమం వరకూ నడిచిన చరిత్రను గ్రంథస్తం చేయాలని ప్రణాళిక వేసుకున్నాను. 1969లో వీధులలో రక్తం సాకబోసిన 9 నెలల చరిత్రను రోజు వారి రికార్డు చేయాలని కూడా నిర్ణయించు కున్నాను. దీని కోసం అప్పటి దినపత్రికల అధ్యయనం తప్పని సరి. చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయంలో ఆనాటి "ఆంధ్రభూమి" దినపత్రికలు లేవు.

అఫ్జల్‌గంజ్ స్టేట్ సెంట్రల్ లైబ్రరీలో ఉన్నాయి. అక్కడికి వెళ్లి సంబంధిత అధికారులను కలిసాను. 30 సం॥ల క్రిందటి పేపర్లు దొరకవు సార్ అని ఒక్క ముక్కలో తేల్చిపారేసారు. "ఢూండేతో ఖుదా భీ మిల్తాహై" అనగా దేవులాడితే దేవుడైనా దొరుకుతాడని నా పంతం. చివరికి ఒక వృద్ధ అటెండర్‌ను పట్టుకున్నాను. పేరు "ఒబైదుల్లా" మై ఖోషీష్ కరూంగా సాబ్ అని ఒక నేల మాళిగలోకి తీసుకపోయాడు. దుమ్ము ధూళిలో, ముక్కులకు దస్తీలు కట్టుకుని వెతకగా, వెతకగా దొరికాయి. అపురూపంగా వాటిని పైకి తీసుకొచ్చి ముందు నెలల వారీగా ఆ తర్వాత దినాల ప్రకారం సర్దుకున్నాను.

ఇంట్లో ఇదీ సంగతి అని చెప్పేసాను. మా ఆఫీసులో ఎవరూ ఒక రోజు సెలవుపెట్టరు. ఎందుకో చెప్పను. అదొక చిదంబర రహస్యం. చెబితే బాగుండదు. తెలంగాణా ఉద్యమ సందర్భంలో నేను ఉన్న లీవులన్నీ వాడుకుని నలుగురు నన్ను చూసి "నవ్వుకునేలా" చేసాను.

ప్రతిరోజూ ఆఫీసుకు వెళ్లినట్లే టిఫిన్ డబ్బా కట్టుకుని లైబ్రరీకి వెళ్లేవాన్ని. సాయంత్రం ఐదు వరకూ నోట్సులు రాసుకునే పని మధ్యాహ్నం ఇవతలికి వచ్చి సర్కారీ నల్లా వద్ద కాళ్లేతులు కడుక్కుని, చెట్టుక్రిందనో, అరుగు మీది నీడలనో కూచుని అన్నం తిని మళ్లీ పనిలోకి ఎక్కేవాడిని.

అట్లా నెలరోజులు మేధో శ్రమ పడినందున "ప్రత్యేక తెలంగాణా ఉద్యమ చరిత్ర" పుస్తకం 2002లో వచ్చింది. నా స్వంత డబ్బులతో. ఉద్యమానికి ఆ పుస్తకం "బైబిల్" లా పనిచేసి ఆరేడు ముద్రణలకు నోచుకుంది. ముందు "శోభాగాంధీ" పేరుతో ఆ తర్వాత అన్ని ప్రచురణలు నా పేరుతో.

నా దృష్టిలో రచన అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. మన ఆత్మను చీల్చుకుని నిజాయితీగా ఇవతలికి రావాలి. అగ్నిపునీత సీత లాగా! అనేక జిల్లాలలో ఆ పుస్తకం ఆవిష్కరణలు జరుపుకుంది. ఆ తర్వాత "వేయిన్నొక శేష ప్రశ్నలు" అనే వ్యాస సంపుటి అదే సంవత్సరంలో తీసుక వచ్చాను.

ఉద్యమ వ్యతిరేకులు అనేక ప్రశ్నలు శరపరంపరగా సంధిస్తున్నపుడు "కనువిప్పు" జవాబులు నా ఈ వ్యాస సంపుటి తీసుకొచ్చాను. ఈ పుస్తకం తెలంగాణాకు కొత్త కోణాలతో ఒక సైద్ధాంతిక పునాదిని ఏర్పరచింది. ఇది కూడా అనేక ముద్రణలు పొందింది.

ఆ తర్వాత 2004లో 'సలాం హైద్రాబాద్" నవల రాసాను. ఇది నా డ్రీమ్ ప్రాజెక్టు. అనేక సం॥ల కల కృషి ఫలితమే ఈ నవల. హైద్రాబాద్ నగర గొప్పతనాన్ని, ఆకాశానికి ఎత్తిన నవల ఇది. కుష్వంత్‌సింగ్ రాసిన "ఢిల్లీ" నవల, అబ్దుల్ హలీమ్ షరర్ రాసిన "ప్రాచీన లక్నో" దీనికి ప్రేరణ. ఈ నవల మూడు నెలల కాలంలో రెండవ ముద్రణకు నోచుకుంది. చాలా ప్రాంతాలలో సభలు, ఆవిష్కరణలు జరిగాయి. చారిత్రిక నవలా కారుడిగా గుర్తింపు వచ్చింది. దీని రెండవభాగం "కల్లోల కలల కాలం" పేరుతో 2022లో వచ్చింది. దీని కథాకాలం 1970-1989. మూడవ భాగం ఇంకా రాయాలి.

(తరువాయి వచ్చే సంచికలో)

-పరవస్తు లోకేశ్వర్
m: 91606 80847
e: lokeshwar.hyderabadi@gmail.com



# అతిచిన్న స్పటిక శివలింగాన్ని మట్టి నందిని అందించిన తెలంగాణా

సృష్టి, స్థితి, లయ కారుల్లో శివుడు లయకారుడు. శివున్ని, శివరూపంలోనూ, శివుని ఇతర రూపాల్లో పూజించటం అనాదిగా వస్తున్నదే. శివున్ని, దేవతా రూపంలో కాకుండా, లింగరూపంలో పూజించటం సా.శ.పూ. 2వ శతాబ్ది నుంచి ఊపందుకొంది. ఒక్కడుగు ముందుకేసి చూస్తే, సింధునాగరికత స్థావరాల్లో లింగాల్ని పోలిన పురుషాంగాలు అనేకం బయల్పడినాయి. అపురూపంగ రూపాలకూ శివలింగరూపాలకూ సామీప్యత ఉన్నా, సింధు నాగరికత నాటికి ప్రస్తుత శివవ్రతానికి గల సంబంధం ఏమిటో ఇప్పటికీ తెల్చుకోలేక పోతున్నారు పురావస్తు పరిశోధకులు. ఇక శివుడు లింగరూపంలో ఆరాధించబడటం చారిత్రక, తొలియుగంలోనే ప్రారంభమైందని పురావస్తు ఆధారాలు రుజువు చేస్తున్నాయి.

రెండు తెలుగు రాష్ట్రాల్లోకీ, తిరుపతి జిల్లా, గుడిమల్లంలోని సా.శ.ఊ. 2వ శతాబ్దినాటి శివలింగమే అత్యంత ప్రాచీనమైందనీ, ఆ తరువాత అమరావతిలో బయల్పడిన సా.శ.1వ శతాబ్ది నాటి ఇష్టలింగం రెండోదని ఐకె శర్మగారు చెప్పారు. ఆ తరువాత పురావస్తు తవ్వకాల్లో మరికొన్ని చిన్న శివలింగాలు వెలుగు చూశాయి. వాటిల్లో హైదరాబాదు నగర శివారులోని కీసరగుట్ట వద్ద డా.వివి.కృష్ణశాస్త్రిగారు జరిపిన తవ్వకాల్లో ఇతర పురావస్తువులతో పాటు విష్ణు కుండిన కాలం (సా.శ.5వ శతాబ్ది) నాటి చిన్న మట్టి శివలింగం, చిన్నమట్టి నంది విగ్రహంతోపాటు చిన్న స్పటిక లింగం కూడా బయల్పడి, పురావస్తు శాస్త్రవేత్తల దృష్టినాకర్షించింది.

సా.శ.1వ శతాబ్ది నుంచి ఇటుకతో నిర్మించిన శివాలయాల్లో ఇటుక పానవట్టాలపై పెద్ద సైజు శివలింగాలను ప్రతిష్ఠించటం ప్రారంభమై, కొనసాగిన ఆధారాలు సా.శ.3వ శతాబ్ది నాటి నాగార్జున కొండ వద్ద, సా.శ.4వ శతాబ్ది నాటి చేజర్ల, సా.శ.5వ శతాబ్ది నాటి ఏలేశ్వరం, కీసరగుట్టల వద్ద బయల్పడినాయి. ఈ నేపథ్యంలో ఇళ్లల్లో పూజించుకోవటానికి గాను చిన్న శివలింగాల తయారీ అవసరమైంది. అదిగో అలా తయారైన అలనాటి ఆచారానికి ఆనవాళ్లుగా కీసరగుట్ట చిన్న శివలింగాల్ని చెప్పుకోవచ్చు. ఇప్పటి వరకూ బయల్పడిన చిన్న శివలింగాల్లో, కీసరగుట్టలో వెలుగు చూచిన స్పటిక శివలింగమే రెండు తెలుగు రాష్ట్రాల్లోకీ మొదటిది కాగా, మట్టితో చేసిన త్రిడీ నంది విగ్రహం కూడా మొట్టమొదటిదే. చిన్న స్పటిక శివలింగం, చిన్నమట్టి నంది, తెలంగాణా చిన్న శైవ ప్రతిమల చరిత్రలో మైలురాళ్ల కాక మరేమిటి?

*(తెలంగాణా వారసత్వ శాఖకు కృతజ్ఞతలు. ఈ చిన్న విగ్రహాలు, గన్‌ఫౌండ్రి ప్రధాన కార్యాలయంలోని సెంటెనరీ మ్యూజియంలో ప్రదర్శనలో ఉన్నాయి.)*

–ఈమని శివనాగిరెడ్డి–స్థపతి,
m : 9848598446
e : nagireddy@malaxmi.in

# సంస్కృతి, సాంప్రదాయాలు తెలిపే టూరిజం

ప్రతి ఒక్కరికీ ట్రావెల్ చేయాలంటే ఇష్టం. కానీ సమయం లేక, డబ్బులు లేక ఇష్టాన్ని వదులుకుంటారు. కొత్త కొత్త ప్రదేశాలను సందర్శించడానికి వెళ్తే మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. ఎలాంటి సమస్యలు ఉన్న అవి క్షణాల్లో మర్చిపోతారు. ఈ ప్రపంచంలో ఎన్నో ప్రకృతి అందాలు ఉన్నాయి. వీటిని సందర్శించాలంటే ఒక జీవితం సరిపోదు. ట్రావెల్ అంటే ఇష్టం ఉన్నవారు ఎంత బీజీగా ఉన్నా.. కొంత సమయం వీలు చూసుకుని ఏదో ఒక ప్రదేశానికి వెళ్తుంటారు. ఇలా వెళ్లడం వల్ల ఎలాంటి బాధ నుంచి అయిన విముక్తి పొందవచ్చని భావిస్తారు. అయితే ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక దినోత్సవాన్ని ప్రతీ ఏడాది సెప్టెంబర్ 27న జరుపు కుంటారు.



సెప్టెంబర్ 27న
వరల్డ్ టూరిజం డే

**పర్యాటక దినోత్సవ చరిత్ర**

ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక దినోత్సవాన్ని జరుపు కోవాలని వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ నిర్ణయించింది. ప్రతి ఏడాది సెప్టెంబర్ 27న ఈ టూరిజం డేను జరుపుకోవడానికి 1980 నుంచి ప్రారంభించారు. ఐక్యరాజ్య సమితి వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ సెప్టెంబర్ 27న అధికారిక హోదా వచ్చింది. దీంతో ప్రతి ఏడాది ఈ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా జరుపు కుంటున్నారు. అయితే సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకోవాలని నైజీరియా జాతీయుడైన దివంగత ఇగ్నేషియస్ అమదువా అటిగ్బి మొదటిసారి తెలిపారు. ఇతన్ని పర్యాటక దినోత్సవ పితామహుడు అని కూడా పిలుస్తారు. పర్యాటక దినోత్సవానికి నీలం రంగును అధికారిక రంగుని నిర్ణయించారు. అలాగే ప్రతి ఏడాది కొత్త థీమ్, కార్యక్రమాన్ని నిర్వహించే దేశాన్ని కూడా ఎంపిక చేస్తారు. ఈ ఏడాది ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని మలేషియా దేశంలోని మెలకా నగరంలో నిర్వహిస్తున్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహించే దేశం ప్రతి ఏడాది మారిపోతుంది. దేశంలోని గొప్ప సంస్కృతి, సాంప్రదాయాల గురించి తెలుపనున్నది.

**ఎందుకు జరుపుకుంటారంటే?**

ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకంపై అవగాహనను కల్పించడానికి ప్రతీ ఏడాది ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. పర్యాటకం అతిపెద్ద పరిశ్రమ. పర్యాటక రంగం నుంచి దేశాలకు ఆర్థికంగా ఇబ్బందులు తొలగుతాయి. ఆర్థిక అభివృద్ధి ఎలా ఉపయోగపడుతుందని, దీనిపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ప్రతి ఏడాది జరుపుకుంటారు. బయటకు వెళ్లినప్పుడు పర్యావరణానికి హాని కలిగించకుండా ఉండే వాటిని ఉపయో గించాలి. ముఖ్యంగా ప్లాస్టిక్ వస్తువులకు దూరంగా ఉండాలి. ఇలాంటివన్నీ పాటిస్తూ.. పర్యాటకంపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపు కుంటారు. కోవిడ్ సమయంలో పర్యాటక రంగం ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంది. ప్రతి దేశానికి పర్యాటకం రంగం ఆర్థికంగా నిలబడుతుంది.

**థీమ్:** సెప్టెంబర్ 27న జరుపుకునే 2025 ప్రపంచ పర్యాటక దినోత్సవం యొక్క థీమ్ "పర్యాటకం మరియు స్థిరమైన పరివర్తన". ఈ థీమ్ ప్రజలు మరియు గ్రహం రెండింటికీ సానుకూల మార్పును నడిపించ డంలో పర్యాటక పాత్రను ప్రత్యేకంగా చెబుతుంది.

– దక్కన్‌న్యూస్,
m : 9030 6262 88
e:desk.deccan@gmail.com

## నిలువురాళ్లను సందర్శిద్దాం...




ముడుమాల్ గ్రామంలో ఉన్న మెగాలితిక్ మెన్హిర్స్ ఆసియాలోనే అతిపెద్ద నిలువు రాళ్ల సముదాయం. సుమారు 3,000 సంవత్సరాల ప్రాచీనత కలిగిన ఈ రాళ్లు కేవలం శిలలు మాత్రమే కాకుండా, శిలాయుగ కాలం నుంచే పురాతన మనుషుల ఖగోళ పరిజ్ఞానాన్ని ప్రతిబింబించే చారిత్రక సాక్ష్యాలుగా ఉన్నాయి. రుతువుల మార్పులు, వాతావరణ పరిస్థితులను గుర్తించడానికి వీటిని ఉపయోగించినట్లు పరిశోధకులు భావిస్తున్నారు. ఇటీవల ఈ ప్రత్యేక స్థలాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చేర్చడం తెలంగాణకు గర్వకారణం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, డిపార్ట్మెంట్ అఫ్ హెరిటేజ్ తెలంగాణ, దక్కన్ హెరిటేజ్ అకాడమీ కలిసి దీన్ని పూర్తి స్థాయి గుర్తింపు పొందేలా కృషి చేస్తున్నారు. కృష్ణ మండలం కేంద్రం నుంచి 15 కి.మీ., రాయచూరు నుంచి 36 కి.మీ. దూరంలో ఉన్న ముడుమాల్ మెన్హిర్స్ చరిత్ర, సంస్కృతి మాత్రమే కాకుండా ప్రకృతితో మన పూర్వీకుల అనుబంధాన్ని కూడా స్పష్టంగా చూపిస్తాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా చరిత్ర, ఖగోళ విజ్ఞానం, పురాతన జీవన శైలులపై అరుదైన అనుభవం పొందవచ్చు. ఈ నిలువు రాళ్లకు గల ప్రాముఖ్యతను DHAT ఛైర్మన్ మణికొండ వేదకుమార్ వివరించారు. వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. వరల్డ్ టూరిజం డే 2025, సెప్టెంబర్ 27 సందర్భంగా ఈ మెన్హిర్స్ ప్రాధాన్యం మరింత పెరుగుతుంది, ఇది తెలంగాణ పర్యాటకానికి కొత్త గుర్తింపు, అవకాశాలు తెస్తుంది. సెప్టెంబర్ 27న మనం ముడుమాల్ గ్రామంలోని ఈ అద్భుతమైన మెగాలితిక్ సైట్‌కి వెళ్లి సందర్శిద్దాం! నిలువు రాళ్ళ గురించి పూర్తి సమాచారం కొరకు.. '8686664949' ఈ నెంబర్ కు సంప్రదించండి. లింక్‌ను క్లిక్ చేయండి.

https://maps.app.goo.gl UQRs3NzfzsLhzLLr9

# గ్లోబల్ వార్మింగ్ - మహా విధ్వంసాలు

మనలో అందరికీ కాకపోయినా ఎక్కువ మందికి గ్లోబల్ వార్మింగ్ అడవుల నరికివేత వల్ల తలెత్తే పర్యావరణ సమస్యలు ఎలా ఉంటాయో తెలుసు. వాటి తీవ్రత కూడా మనలో చాలా మందికి అవగాహనలో ఉన్న విషయమే. ఒకవైపు ఈ సమస్యలు ఇట్లా ఉండగా, ఇంకొకవైపు సామాజిక సమస్యలైన పేదరికం, పట్టణ పేదరిక వాడల పెరుగుదల ఈ రెండూ తోడయితే విధ్వంసం తీవ్రంగానే ఉంటుంది. అడపాదడపా ఈ రెండిటివల్ల ఉత్పన్నమయ్యే సమస్యలను ఎదుర్కొంటూనే ఉన్నాం. అంతే కాకుండా డా. హైబర్గ్ అంచనా వేసినట్లుగా మానవ ప్రేరిత వాతావరణ మార్పులు, త్వరితంగా మారుతూ ఉన్న సామాజిక ఆర్థిక స్థితిగతులు ఏకమై ఒక శృంఖలా బద్ధమైన విధ్వంసాలు మరిన్ని మహా విపత్తులకు దారులు పరుస్తూ ఉన్నాయి.




గ్లోబల్ వార్మింగ్ గురించి అద్భుతమైన అధ్యయనాలు జరిగాయి. గ్లోబల్ వార్మింగ్‌ను నిలువుదల చేయడానికి ఏం చేయాలనే విషయంగానూ శాస్త్రవేత్తలు సిఫారసు చేసి ఉన్నారు. వాటిని తిరిగి సమీక్షించకుండానే భూతాపాన్ని అరికట్టగల అవకాశాలకు కొదువ లేదు. యూరప్ అంతటా ఉష్ణసంబంధ మరణాలు 2003 గ్రీష్మకాలంలో పెరిగాయి. ఆగస్ట్ 28, 2005లో న్యూ ఆర్లీన్స్‌ను ముంచెత్తిన కత్రీనా తుఫాన్ ఎంతటి విధ్వంసం సృష్టించిందో తెలిసిందే. ఈ తుఫాన్ పర్యావరణ సంక్షోభ ఫలితంగా సంభవించిందే. అనేక మంది పౌరులు విస్తాపతులయ్యారు. విద్యావ్యవస్థ ఛిన్నాభిన్నమైంది. ఒక విధంగా పౌరసమాజం మానసికంగా ప్రబలిపోయింది. కత్రీనామ సూపర్ డిజాస్టర్‌గా అభివర్ణించవచ్చు. గ్లోబల్ వార్మింగ్ కారణంగానే ఈ పెను విపత్తు సంభవించింది. రానున్న సూపర్ డిజాస్టర్‌లకు ఇది ఒక ప్రారంభం మాత్రమే. ముందు ముందు ఇటువంటి ఘటనలు పరంపరగా జరుగుతాయని శాస్త్రవేత్తలు అంచనా వేశారు కూడా. ప్రతి మహా విధ్వంసం కూడా దేనికదే ప్రత్యేకమైంది. ఊహించడానికి కూడా అలవికానటువంటిది.

ఎక్కడో అమెరికాలో కత్రీనా తుఫాన్ వస్తే మనకు జరిగే నష్టమేమిటి అని ప్రశ్నించే ధోరణి కూడా మహావిధ్వంసాలకు గురికాని ప్రాంతాల నుండి సహజంగానే వస్తుంది. గల్ఫ్ జలసంధిలో నీటి ఉష్ణోగ్రతల స్థాయి పెరిగినందువల్ల కత్రినా హరికేన్ సంభవించింది. కత్రినామ కారణం గ్లోబల్ వార్మింగ్. గ్లోబల్ వార్మింగ్‌కు మూలం పెరిగిన ఉష్ణోగ్రతలు. ఫ్లోరిడా ద్వీపకల్పంలో తలెత్తిన తుఫాన్ గల్ఫ్‌వైపు ప్రయాణించి అక్కడి అతితీవ్ర నీటి వేడికి పెరిగి పెరిగి 5వ స్థాయి తుఫాన్ భూతంగా భీతావహప్రపంచం కళ్లముందు పెను విధ్వంసాన్ని నిలిపింది.

తరాలుగా అసమర్థ పాలక వర్గాల నిర్లక్ష్యం వేటువేసి న్యూ ఆర్లీన్స్‌ను బద్ధలు కొట్టింది. ముందుచూపు, దూరదృష్టి పర్యావరణ అవగాహన లాంటివి కలిగి ఉన్నట్లయితే కత్రీనా లాంటివి సంభవించకుండా చూడగలిగే వారు. లేదా విధ్వంస తీవ్రతలను తగ్గించగలిగి ఉండేవారు. ప్రణాళికలలో నిర్లక్ష్యం, లోపాలు లొసుగులు ఈ విపత్కర పరిస్థితులకు రాచబాట వేశాయి. మరొక విషయం ఏమంటే మిసిసిపి డెల్టాలోని చిత్తడి నేలలు పరిరక్షణ కూడా భయంకరంగా విస్మరించబడిందనేది వాస్తవం. సంపదను తక్షణమే సృష్టించడానికి దోహదపడకపోతే, దానిపట్ల ఉండే విస్మరణ కఠినంగా ఉంటుంది. మౌలిక వసతుల కల్పన, విస్తరణ, అభివృద్ధిలాంటి వాటిని సాకుగా చూపి వెంటనే ప్రయోజనాలను చేకూర్చే పనులు చేపట్టడం వలన దీర్ఘకాలిక ప్రయోజనాలు దెబ్బతినడమే కాకుండా ఎప్పుడో ఒకప్పుడు అవి విధ్వంస మూలకాలుగా మారతాయి. అవినీతి, బంధుప్రీతి, స్వపక్షాల ప్రయోజనాలకు పెద్దపీట, క్రోనీయిజం, అబద్ధాలు, అసత్యాల రూపకల్పన ప్రచారం లాంటివి పర్యావరణం విషయంలో తాత్కాలికంగా రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చగలిగినా, అవి దీర్ఘకాలంలో జనహితమైనవి కావు. బుష్ పరిపాలనా వైఫల్యమే కత్రీనాకు మూలమైందని తరువాత పెద్ద ఎత్తున విమర్శలు కూడా వచ్చాయి.

అత్యవసర పరిస్థితులలో సహాయ పడటానికి నిర్మించుకునే వ్యవస్థలు, బృందాలు కత్రీనా సమయంలో స్వదేశంలో ముప్పును తొలగించడానికి, స్వదేశ పరిరక్షణలో కాకుండా ఇరాక్‌లో ఉన్నారని విమర్శ తలెత్తింది. సామ్రాజ్యవాదానికి నీరు అందించే పనిలో నిమగ్నమయ్యారని తేలింది. ఇరాక్ యుద్ధాన్ని నడుపుతూ ఉన్న శక్తులకు తోడ్పాటునిస్తాయని కూడా విమర్శ గ్లోబల్ వార్మింగ్ ఎంతటి విధ్వంసకారియో ఈ శక్తులు అంతకు మించి విధ్వంసాలకు కారణభూతమయ్యాయని జోయల్ కోవెల్ 'ది ఎనిమీ ఆఫ్ నేచర్'లో ఉటంకించాడు. కోవెల్ ప్రకృతికి తొలిశత్రువు పెట్టుబడి అని నిర్ధారించాడు.

గత ఏడాది జులై ఆగస్ట్ నెలల్లో రుతు పవనాల ప్రభావం

వల్ల కొంత, అల్పపీడనాలు ఆకస్మికంగా తలెత్తడం వల్ల మరికొంత. రెండు తెలుగు రాష్ట్రాలను వానలు, వరదలు అతలాకుతలం చేశాయి. తిరిగి ఈ ఏడాది జులై, ఆగస్ట్‌లలో కురుస్తున్న వానలు అదే దుస్థితిని పునరావృతం చేశాయి. సహజ వర్షపాతం కంటే పదింతలు వానలు కురిశాయి. వరదలు ముంచెత్తాయి. వాగులు, వంకలు పొంగాయి. ఏర్లు ఉరకలెత్తాయి. చెరువు కట్టలు తెగాయి. నగరాలు అతలా కుతలం అయ్యాయి. జనజీవనం అస్తవ్యస్తమైంది. దీనికి తోడు అటు కాశ్మీర్‌లో, ఇటు ఉత్తరాదిన సంభవించిన క్లౌడ్ బరస్ట్‌తో చూస్తుండగానే గ్రామాలను తుడిచిపెట్టాయి. ఈ సకాలంలో కురిసే అతి వర్షాలకు మూలం గ్లోబల్ వార్మింగ్ కాదని చెప్పటం సాహసమైనా కావాలి. లేదా అజ్ఞత అయినా అవుతుంది. కాబట్టి ప్రజలు ప్రభుత్వాలు ముందుగా వాతావరణ అసమతుల్యత గురించి గ్లోబల్ వార్మింగ్ సమస్య గురించి కొంచెం తీవ్రంగానే స్పందించాలి. గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించటంలో కానీ, అరికట్టడంలో గానీ అవగాహన, చైతన్యంతో ముందడుగు వేయాలి. ఈ ఏడాది హరిత హారం ఎటుపోయిందో తెలియదు. బడిపిల్లలకు, కళాశాలలో విద్యార్థులకు పర్యావరణ గురించి పోటీలు నిర్వహించటంతోనే పర్యావరణ సంక్షోభాలు సమసిపోవు. రాష్ట్రాలు, దేశం గ్లోబల్ వార్మింగ్ గురించి గ్లోబల్ స్థాయిలోనే ఆలోచించాలి. స్థానికంగా ఆచరించాలి.

– డా॥ ఆర్. సీతారామారావు
m : 9866563519
e: sitametaphor@gmail.com

# ‘టీ’ పుట్టుపూర్వోత్తరాలు

టీని జాతీయ పానీయంగా గుర్తించిన కేంద్ర ప్రభుత్వం... సెప్టెంబర్ 21ని జాతీయ తేనీరు దినోత్సవంగా జరుపుతోంది. మరి చాయ్‌కి సంబంధించిన ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం.

పొద్దున్నే కప్పు టీ, కాఫీ తాగకపోతే.. మనసంతా ఏదోలా ఉంది అంటూంటారు. ప్రపంచవ్యాప్తంగా టీ, కాఫీలు తాగని వారుండరు. దేశంలో 90 శాతం మంది టీ, కాఫీలని తాగుతూంటారు. టీకి లవర్స్ కూడా ఎక్కువేనండి. కొంతమంది అయితే.. మార్నింగ్ టీ తాగనిదే.. బెడ్ కూడా దిగరు. టీకి ఎంతగా ప్రాముఖ్యత ఉందంటే.. ఇతర దేశాలన్నీ.. మన దేశంతో డీల్స్ కుదుర్చుకున్నాయి. ముఖ్యంగా మనదేశంలో.. టీకి ఉండే ప్రాముఖ్యతే వేరు. ఏ సందర్భమైనా.. టీ, కాఫీలు ఉండాల్సిందే. అతిథిలకు ముందుగా.. ఇచ్చేది కూడా టీనే. అసోం, డార్జిలింగ్‌లో టీ తోటలకు చాలా ప్రత్యేకత ఉంది. రోజూ టీ తాగుతున్నాం.. కానీ.. ఇంతకీ ఈ టీ ఎక్కడ.. ఎలా.. పుట్టిందో మీకు తెలుసా..! టీ నేషనల్ డే గురించి పలు ఆసక్తికరమైన నిజాలు తెలుసుకుందాం..!



- చరిత్ర ప్రకారం.. టీని క్రీస్తుపూర్వం మొదటిసారిగా 2737లో చైనా చక్రవర్తి షెన్‌నంగ్ కనిపెట్టారు. ఆయన తాగే వేడి గిన్నెలో టీ తేయాకు పడిందట.. దాని నుంచి వచ్చిన టేస్ట్ ఆయనకు నచ్చడంతో.. మొదట బ్లాక్ టీ పుట్టుకొచ్చింది.
- ఆ తరువాత టీని.. మనం తాగే విధంగా తయారు చేయడానికి 3 సంవత్సరాలు పట్టింది.
- అలాగే.. శతాబ్దాలుగా.. టీని ఔషధంగా వాడుతూ వచ్చేవారు. టీని తాగడానికే కాకుండా.. వివిధ రకాల మందుల్లో విరివిగా ఉపయోగించేవారు.
- టీ తేయాకు బట్టి.. సమయానుకూలంగా.. ఏ విధంగా కోశారు.. ఏ విధంగా ఎండబెట్టారు అనేదాన్ని బట్టి మనకు.. గ్రీన్, బ్లాక్, వైట్, ఊలాంగ్ టీలు వచ్చాయి.
- ఒకే మొక్క నుంచి రకరకాల టీలను తయారు చేసుకోవచ్చు!
- ఇక 1980లలో అమెరికాలో మొదటిగా టీ బ్యాగుల వాడకం మొదలైంది. వ్యాపారం నిమిత్తం.. అక్కడివారికి టీని టేస్ట్ చేయడానికి టీ పొడిని చిన్న బ్యాగుల్లో వేసి ఇచ్చారు.
- ఇంకొక ఆసక్తికర విషయమేమిటంటే.. 18వ శతాబ్దం నుంచీ రెండో ప్రపంచ యుద్ధం వరకూ అమెరికాలో గ్రీన్ టీ ఫేమస్.
- 1904లో వర్జీనియాలో ఐస్‌టీని కనిపెట్టారు. కొన్ని ఐస్ ముక్కలపై టీని పోసి తాగేవారు.
- తైవాన్‌లో 1980 నుంచీ బబుల్ టీ అంటే బుడగల టీ వాడకంలో ఉంది. చిక్కటి టీని గిలక్కొట్టి ఇస్తారు.
- కొరియా, చైనాలో ‘క్రిసాంతెమమ్’ అనే హెర్బల్ టీని బాగా తాగుతారు. అది జ్వరం, తలనొప్పికి చెక్ పెడుతుంది.
- ఇక టిబెట్‌లో వెన్న టీ బాగా ఫేమస్. దీన్ని బ్లాక్ టీ, యాక్ బటర్, ఉప్పు కలిపి తయారు చేస్తారు.

– దక్కన్‌న్యూస్, m : 9030 6262 88
e:desk.deccan@gmail.com

## సాంకేతికత తోడ్పాటుతో, జీవులలో ఆశించదగిన మార్పులు...

# @బయోటెక్నాలజీ...!!

ఈ భూమిపైన సుదీర్ఘ మానవ ప్రస్థానంలో మానవుని పరిణామం ఉన్నస్థితి నుండి ఉన్నత స్థితివైపు పురోగమించడానికి ఎన్నో రకాలైన సాంకేతికతలు తోడ్పాటు నందించాయి. అలాంటి సాంకేతిక పరిజ్ఞానాల్లో జీవసాంకేతికత లేదా బయోటెక్నాలజీ ఒకటి.. ఆ బయోటెక్నాలజీ కథాకమామిషు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**అసలు బయోటెక్నాలజీ అంటే:**

బయోటెక్నాలజీ అన్నది గ్రీకు పదం. బయో అనగా జీవము లేదా జీవన వ్యవస్థలు, టెక్నో అనగా సాంకేతిక నైపుణ్యం, లోగోస్ అనగా శాస్త్రం లేదా అధ్యయనం అని అర్థం. ఈ విధంగా సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించి మన చుట్టూ ఉన్న జీవులు వాటిలోని భాగాలను ఉపయోగించి మనుషులకు అవసరమైన ఉత్పత్తులను, ప్రక్రియలను అభివృద్ధి చేసే శాస్త్రాన్ని జీవసాంకేతిక శాస్త్రం (బయో టెక్నాలజీ) అంటారు.




బయోటెక్నాలజీ అనే పదాన్ని 1919లో హంగేరి దేశానికి చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త **కార్ల్ ఎరెకీ** తను రచించిన **"బయోటెక్నాలజీ ఆఫ్ మీట్, ఫ్యాట్ అండ్ మిల్క్ ప్రొడక్షన్ ఇన్‌యాన్ అగ్రికల్చరల్ లార్జ్ - స్కేల్ ఫామ్"** అన్న గ్రంథంలో తొలిసారిగా ఉపయోగించారు. జీవ వనరులను విలువైన ఉత్పత్తులుగా మార్చడానికి సాంకేతికతను వినియోగించవచ్చని ఎరెకీ తొలిసారిగా ప్రతిపాదించాడు.

**బయోటెక్నాలజీ - రకాలు**

వైద్య-ఆరోగ్యరంగాల్లో వినియోగించే బయోటెక్నాలజీని రెడ్ బయోటెక్నాలజీ అని, పరిశ్రమల్లో వినియోగిస్తే వైట్ బయోటెక్నాలజీ, సముద్ర తీర ప్రాంతాలు, అక్వాకల్చర్‌లో వినియోగిస్తే బ్లూ బయోటెక్నాలజీ అని, పేటెంట్‌లు, ప్రచురణలు, ఆవిష్కరణల వివరాలు తెలిపే బయోటెక్నాలజీని పర్పుల్ బయోటెక్నాలజీ, వ్యవసాయ రంగంలో వినియోగిస్తే గ్రీన్ బయోటెక్నాలజీ, ఎడారి ప్రాంత అభివృద్ధికి వినియోగిస్తే "బ్రౌన్ బయోటెక్నాలజీ" అని, కిణ్వ ప్రక్రియలో వినియోగిస్తే గ్రేబయోటెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్, న్యూట్రిషన్ రంగాల్లో వినియోగిస్తే ఎల్లో బయోటెక్నాలజీ అని, బయోఇన్ఫర్మేటిక్స్, నానో టెక్నాలజీ రంగాల్లో వినియోగిస్తే గోల్డ్ బయోటెక్నాలజీ అని పిలుస్తారు.

**బయోటెక్నాలజీ - పద్ధతులు**

బయోటెక్నాలజీలో ఈ క్రింది పద్ధతులున్నాయి. వీటి ద్వారా బయోటెక్నాలజీ విభిన్న రంగాల్లో శరవేగంగా పురోగమిస్తోంది.

**1) జెనెటిక్ ఇంజనీరింగ్**

ప్రయోగశాల ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఒక జీవి యొక్క డీఎన్ఏలో మార్పులు చేయడాన్ని జెనెటిక్ ఇంజనీరింగ్ అంటారు. రీ కాంబినెంట్ డీఎన్ఏ టెక్నాలజీ మరియు పాలిమరేజ్ చైన్ రియాక్షన్‌లను జెనెటిక్ ఇంజనీరింగ్‌లోని సాధారణ పద్ధతులుగా చెప్పవచ్చు.

**i) రీకాంబినెంట్ డీఎన్ఏ టెక్నాలజీ (RDT):**

ఆర్‌డీటీలో ఈ క్రింది దశలు ఉంటాయి.

- అతిథేయి జీవి నుండి ఆసక్తి ఉన్న జన్యువులను గుర్తించడం మరియు వేరుచేయడం మొదటి దశగా చెప్పవచ్చు. ఈ విధానంలో రిస్ట్రిక్టెడ్ ఎండో న్యూక్లియేజ్ అన్న ఎంజైమ్ గుర్తించిన లేదా వేరు చేసిన జన్యువుల సీక్వెన్స్‌ను తగ్గిస్తుంది.
- ఆసక్తిగల జన్యువును వాహకం (Vector)లోకి చొప్పించడాన్ని రెండవ దశగా చెప్పవచ్చు. ఈ విధానంలో ప్లాస్మిడ్‌లను వాహకాలుగా వినియోగిస్తారు. (క్రోమోజోమల్ డీఎన్ఏ నుండి వేరుగా ఉండే చిన్న, వృత్తాకార రెండుపోచలు (Double Stranded) గలిగిన డీఎన్ఏ అణువులను ప్లాస్మిడ్‌లు అంటారు. ఇవి సాధారణంగా బ్యాక్టీరియా లేదా ఆర్కియాలో కనిపిస్తాయి) ఇప్పుడు కూడా ఆసక్తిగల జన్యు శ్రేణితో సరిపోయే వాహకం (ప్లాస్మిడ్) నిర్దిష్ట క్రమాన్ని (Sequence) కత్తిరించడానికి రిస్ట్రిక్టెడ్ ఎండో న్యూక్లియేజ్‌నే వాడతారు.
- **జీన్ క్లోనింగ్:** ప్లాస్మిడ్ మరియు అతిథేయి (Host) జన్యువు కలిసి ఏర్పడిన డీఎన్ఏను రీకాంబినెంట్ డీఎన్ఏ అంటారు. ఇలా ఏర్పడిన రీకాంబినెంట్ డీఎన్ఏ పెరగడానికి అవకాశం ఉన్న పోషక మాధ్యమం కలిగిన వాహకానికి బదిలీ చేయబడుతుంది. అతిథేయి (బ్యాక్టీరియా) ప్రొటీన్లను ఉత్పత్తి చేయడం ద్వారా ఒకే రూపం కలిగిన జన్యువులను తయారు చేస్తుంది. దీనినే జీన్ క్లోనింగ్ అంటారు.

**ii) పాలిమరేజ్ చైన్ రియాక్షన్ (PCR):**

జీవి కణం లోపల క్లోనింగ్ చేసే ఆర్‌డీటీలా కాకుండా, పీసీఆర్, డీఎన్ఏని కణం వెలుపల (ఇన్‌విట్రో) ప్రతిరూపం చేస్తుంది. ఈ విధానంలో డీఎన్ఏ లక్షల నుండి బిలియన్ల కాపీలుగా విస్తరిస్తుంది (Amplify). ఇది విస్తరించాల్సిన జన్యువులోని ఒక విభాగాన్ని ఎంపిక చేసుకోవడానికి ప్రైమర్‌లు అని పిలువబడే చిన్న డీఎన్ఏ భాగాలను

(కృత్రిమ) ఉపయోగించడం జరుగుతుంది.

తరువాత టక్ పాలిమరేజ్ అనే ఎంజైమ్ ఆ విభాగాన్ని బహుళ చక్రాలలో విస్తరించడానికి ఉపయోగపడుతుంది.

- అంటువ్యాధుల నిర్ధారణలో పీసీఆర్ వినియోగించబడుతుంది.

**2) ఆర్ఎన్ఏ ఇంటర్‌ఫెరన్స్ (జోక్యం) (RNAi)**

RNAi అనేది మొక్కలు మరియు ఇతర నిజకేంద్రక జీవుల కణాలలో సహజంగా ఏర్పడిన రక్షణ యంత్రాంగంగా చెప్పవచ్చు. ఈ విధానంలో ఆర్ఎన్ఏ యొక్క చిన్న ముక్కలు, మొక్కలు నిజకేంద్రక జీవుల కణాలలోని ప్రొటీన్లను కోడ్ చేసే మెసెంజర్ ఆర్ఎన్ఏ (mRNA)లను బంధించడం ద్వారా ప్రొటీన్ల అనువాదాన్ని (Protein translation) నిరోధిస్తాయి.

- RNAi అనేది అనావశ్యక జన్యువులను నిష్క్రియం చేయడానికి రూపొందించిన ఉపకరణంగా చెప్పవచ్చు
- జన్యువులను నిష్క్రియం చేయడానికి RNAi సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా వ్యాధి కారక జన్యువులను నిరోధించడం, తెగుళ్ళను నిరోధించే మొక్కలను అభివృద్ధి చేయడం, జన్యు విధులను పరిశోధించడం లాంటి విధులను నిర్వర్తించవచ్చు.

**3) కణజాల వర్ధనం (Tissue Culture):** కణజాల వర్ధనం అనేది ఒక జీవశాస్త్ర పరిశోధనా పద్ధతి. ఈ విధానంలో మొక్కలు లేదా జంతువుల నుండి కణాలు లేదా కణజాలాలను వేరుచేసి, అలా వేరు చేసిన కణజాలాలను ఒక కృత్రిమ మాధ్యమంలో ఉంచి, అక్కడ వాటి పెరుగుదలను ప్రోత్సహిస్తారు.


జెనెటిక్ ఇంజనీరింగ్

మొక్కల కణజాల వర్ధనంలో, మొక్కల కణజాలాల శకలాలు కృత్రిమ మాధ్యమానికి బదిలీచేయబడతాయి. అక్కడ మొక్కలలో **టోటీ పొటెన్సీ** (ఒక మొక్క కణం, అనుకూల పరిస్థితులలో పూర్తి కొత్త మొక్కగా పునరుత్పత్తి చెందే సామర్థ్యం) లక్షణం కారణంగా అవి పూర్తి మొక్కగా ఎదుగుతాయి.

మొక్కల కణజాల వర్ధనం జన్యుపరంగా అభివృద్ధి చెందిన, వాణిజ్య పరంగా విలువైన మొక్కలను ఉత్పత్తి చేయడానికి అవసరమైన మార్గాలను సుగమం చేసింది.

- కొన్ని నియంత్రిత పరిస్థితులలో మొక్కల పెరుగుదల, జీవక్రియ, పునరుత్పత్తి, శరీర ధర్మశాస్త్రం మరియు పోషక అవసరాల లక్షణాలను నిశితంగా అధ్యయనం చేయడానికి కణజాల వర్ధనాన్ని విరివిగా వినియోగించవచ్చు.
- కణజాల వర్ధనం, జీవులకు సోకే ఇన్ఫెక్షన్లు, జీవులలోని ఎంజైమ్‌లోపాలు, మరియు క్రోమోజోమ్‌లలోని అసాధారణ పరిస్థితులు, క్యాన్సర్ల వర్గీకరణ, మందులు, టీకాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షల అభివృద్ధి, లాంటి విశిష్టమైన వ్యాధి నిర్ధారణ యంత్రాంగాన్ని ఆవిష్కరించింది.

**4) బయో ఇన్ఫర్మేటిక్స్ (Bio Informatics)**

ఇది ఒక జీవశాస్త్ర ఉపవిభాగం. ఇది జీవసంబంధమైన డేటాను సేకరించడం, నిల్వచేయడం, విశ్లేషించడం మరియు అవసరమైన విభాగాలకు బదిలీ చేయడంలో కీలకపాత్ర పోషిస్తుంది.

- ఇది గణితం, కంప్యూటర్ సైన్స్, భౌతిక మరియు జీవ శాస్త్రాలను వినియోగించి సంక్లిష్టమైన జీవ సంబంధిత డేటా అర్థం చేసుకొనేందుకు అవసరమైన సాఫ్ట్‌వేర్ సాధనాలు మరియు పద్ధతులను అభివృద్ధి చేస్తుంది.
- బయోఇన్ఫర్మేటిక్స్‌లో జన్యుశ్రేణి నిర్ధారణలు మరియు జన్యు వ్యక్తీకరణ నమూనాల కొలతలతో సహా అధిక మొత్తంలో డేటాను ఉత్పత్తి చేసే ఎక్స్‌పెరిమెంట్స్ వినియోగించబడతాయి.
- ఈ విధంగా ఆవిష్కరించబడిన జీవసంబంధిత డేటాను నూతన ఔషధాల ఆవిష్కరణ మరియు అభివృద్ధిలో విరివిగా వినియోగిస్తారు.

**భారతదేశంలో బయోటెక్నాలజీ:** మనదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో బయోటెక్నాలజీ రంగం ఒకటి. మనదేశం యొక్క ఆర్థిక ప్రగతిని వేగిర పరచడంలో ఇది కీలకపాత్ర పోషించగలదని విశ్లేషకుల అంచనా. 1982లో జరిగిన 69వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశంలో బయోటెక్నాలజీ అభివృద్ధి గురించి తొలిసారిగా ప్రతిపాదించారు. 1982లోనే నేషనల్ బయెటెక్నాలజీ బోర్డు ఏర్పాటైంది. 1986లో కేంద్ర సైన్స్ & టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ ఏర్పాటు చేశారు. ఈ సంస్థ ఈ రంగంలో మానవ వనరులను పెంపొందించడం కోసం యూనివర్సిటీల్లో వివిధ కోర్సులను ప్రారంభించింది.

**బయో ఎకానమీ:** బయోటెక్నాలజీ మరియు లైఫ్ సైన్సెస్‌లో పరిశోధన మరియు ఆవిష్కరణల ద్వారా నడిచే ఆర్థిక కార్యకలాపాలను బయో ఎకానమీగా పిలుస్తారు.


**బయోటెక్నాలజీ రంగ సామర్థ్యం:** భారతదేశ బయో ఎకానమీ రంగం 2025 నాటికి 150 బిలియన్ డాలర్ల లక్ష్యాన్ని మరియు 2030 నాటికి 300 బిలియన్ డాలర్లకు పైగా లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగుతోంది. భారతదేశం ప్రపంచంలోని మొదటి 12 బయోటెక్నాలజీ గమ్యస్థానాలలో ఒకటిగానూ మరియు ఆసియా పసిఫిక్‌లో మూడవ స్థానంలోనూ ఉంది. మనదేశంలోని విస్తారమైన వ్యవసాయ వనరులు, 7500 కి.మీ. పొడవైన తీర ప్రాంతం మన దేశ బయోటెక్నాలజీ రంగాన్ని పరిపుష్టం చేస్తూ, రేపటి దేశ ప్రగతికి చోదక శక్తిగా నిలుస్తోంది. జీనోమ్ ఎడిటింగ్, సింథటిక్ టెక్నాలజీ, మైక్రోబియల్ బయోరిసోర్సెస్, ఎంజైమ్ మరియు మెటబాలిక్ ఇంజనీరింగ్ లాంటి సాంకేతిక అంశాలపై నేటి యువతలో అవగాహన పెరుగుతున్న కారణంగా బయోటెక్నాలజీ అన్నది ట్రెండింగ్ కెరీర్ ఎంపికగా మారింది.

**బయోటెక్నాలజీ సంస్థలు:** ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ (ఐఏఆర్ఐ) ఢిల్లీ, నేషనల్ డెయిరీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (ఎన్‌డీఆర్ఐ) కర్నాల్ (హర్యానా), ఇండియన్ వెటర్నరీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (ఐవీఆర్ఐ) ఇజత్‌నగర్ (యూపీ) వంటి ప్రదేశాల్లో బయోటెక్నాలజీ పరిశోధనా కేంద్రాలు ప్రారంభించారు. 1983లో ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో ఉన్న బయోటెక్నాలజీ పరిశోధనా సంస్థను నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ప్లాంట్ బయోటెక్నాలజీగా మార్చారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 7 సీపీఎంబీ

(సెంటర్ ఫర్ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ) సంస్థలు ఏర్పాటయ్యాయి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ బయోటెక్నాలజీలో పరిశోధనలు ప్రారంభించాయి. ఢిల్లీలోని నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనెటిక్ రిసోర్సెస్ (ఎన్‌బీపీజీఆర్)లో బయోటెక్నాలజీ పద్ధతులు ఉపయోగించి బీజ ద్రవ్యం (జర్మ్‌ప్లాజమ్) పరిరక్షణను ప్రారంభించారు. ఈ సంస్థలోనే నేషనల్ ఫెసిలిటీ ఫర్ ప్లాంట్ టిష్యూకల్చర్ రిసాయిసిటరీ ఉంది. త్రివేంద్రంలోని ట్రోపికల్ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో అతిశీతల పరిరక్షణ (క్రయోప్రిజర్వేషన్) పద్ధతిలో వివిధ రకాల మొక్కల భాగాలు భద్రపరుస్తున్నారు. లఖ్‌నవూలోని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడిసినల్ అండ్ ఆరోమాటిక్ ప్లాంట్స్ (సీఐఎంఏపీ), ఢిల్లీలోని నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనెటిక్ రిసోర్సెస్‌లో నేషనల్ జీన్‌బ్యాంకులు ఏర్పాటయ్యాయి. అంతర్జాతీయ స్థాయి పరిశోధనలో సహాయ సహకారాల కోసం యూఎన్ఓ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ జెనెటిక్ ఇంజనీరింగ్ అండ్ బయో టెక్నాలజీని ఢిల్లీలో ప్రారంభించారు.

**ప్రభుత్వం చేపట్టిన చర్యలు:** బయోటెక్నాలజీ రంగ పురోగతికి భారత ప్రభుత్వం ఈ క్రింది చర్యలు చేపట్టింది.

**i) నేషనల్ బయోఫార్మామిషన్:** మనదేశంలో ఫార్మాస్యూటికల్ రంగ అభివృద్ధిని ప్రోత్సహించడానికి పరిశ్రమలు మరియు విద్యాసంస్థల ముఖ్య సహకారాన్ని పెంపొందించడానికి ఈ మిషన్ ప్రారంభించారు.




**ii) ఇన్నోవేట్ ఇన్ ఇండియా పథకం (i3):** బయోటెక్నాలజీ రంగంలో వ్యవస్థాపన మరియు స్వదేశంలో తయారీని ప్రోత్సహించడానికి i3 పథకం ప్రారంభించబడింది. i3 పథకాన్ని బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (BIRAC) అమలు చేస్తుంది.

**iii) బయోటెక్ కిసాన్:** వ్యవసాయరంగం వినూత్న సాంకేతికతలు పరిష్కారాలు అభివృద్ధి చేయడం, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయడం మరియు రైతులను ఏకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ (DBT) **బయోటెక్ కృషి ఇన్నోవేషన్ సైన్స్ అప్లికేషన్ నెట్‌వర్క్** (బయోటెక్ కిసాన్)ను 2017లో ప్రారంభించింది.

**iv) అటల్ జై అనుసంధాన్ బయోటెక్ మిషన్:** తల్లి మరియు శిశు ఆరోగ్యం, యాంటీమైక్రోబయల్ నిరోధకత, పోషకాహారం, క్లీన్ టెక్నాలజీ, అంటువ్యాధులకు టీకాలు లాంటి విషయాలలో ఎదురయ్యే సవాళ్ళను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ పథకం ప్రారంభించబడింది. DBTఈపథకాన్ని అమలు చేస్తుంది.

**v) వన్‌హెల్త్ కన్సార్టియం:** మనదేశానికి వెలుపలి వైపు నుండి వచ్చే వ్యాధికారక జీవులు, జునోటిక్ వ్యాధి కారకాల యొక్క ఇన్ఫెక్షన్‌లను సర్వే చేయడానికి DBT దీనిని 2021లో ప్రారంభించింది.

**vi) బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (BIRAC):** బయోటెక్నాలజీ రంగంలో అభివృద్ధి చెందుతున్న సంస్థలను బలోపేతం చేయడం ద్వారా వ్యూహాత్మక పరిశోధన మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి DBTదీనిని స్థాపించింది.

**vii) బయోటెక్ పార్కులు:** బయోటెక్నాలజీ రంగ ఉత్పత్తులు మరియు సేవలలోకి పరిశోధనలను ఆహ్వానించేందుకు గానూ డీబీటీ దేశవ్యాప్తంగా బయోటెక్ పార్కులు మరియు ఇన్‌క్యుబేటర్లను ఏర్పాటు చేసి, వాటికి కావాల్సిన మౌళిక సదుపాయాలను సమకూరుస్తోంది.

**viii) స్టార్టప్‌లు:** మనదేశంలో బయోటెక్ రంగం మొదటి సారిగా 2022లో ఒకే క్యాలండర్ సం॥లో 1000 కంటే ఎక్కువ కొత్త స్టార్టప్‌లను నమోదు చేసింది. ప్రారంభంలో 50 నుండి 6756కు స్టారప్‌ల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2025 నాటికి బయోస్టార్టప్‌ల సంఖ్యను 10వేలకు పైగా పెంచాలని ప్రభుత్వ లక్ష్యం.

## బయోటెక్నాలజీ – అనువర్తనాలు

### 1) మెడిసినల్ బయోటెక్నాలజీ (రెడ్ బయోటెక్నాలజీ):

బయోటెక్నాలజీని వైద్య, ఆరోగ్యరంగంలో రోగ నిర్ధారణ మరియు వ్యాధుల చికిత్స కోసం కింది విధంగా ఉపయోగిస్తారు.

**i) జన్యు చికిత్స:** ఈ విధానంలో ఏదైనా ఒక వ్యాధి వ్యాప్తిని నియంత్రించడానికి, నివారించడానికి లేదా పూర్తిగా నయం చేయడానికి జన్యుశాస్త్రాన్ని ఉపయోగిస్తారు. జన్యుశాస్త్రం (జెనెటిక్స్) రోగి కణాలలోని లోపభూయిష్ట జన్యువును తొలగించి ఆస్థానంలో ఆరోగ్యకరమైన జన్యువుతో భర్తీ చేయడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేస్తుంది.

**ii) CART సెల్ థెరపీ:** ఇది క్యాన్సర్ నివారించడానికి వినియోగించే చికిత్సా విధానం. ఈ విధానంలో T కణాలుగా పిలువబడే రోగనిరోధక కణాలను, ప్రయోగశాలలో జన్యుపరంగా మార్పులు చేస్తారు. తద్వారా అవి క్యాన్సర్ కణాలను మరింత సమర్థవంతంగా గుర్తించి తొలగిస్తాయి.

**iii) జీనోమ్ సీక్వెన్సింగ్:** ఒక జీవిలోని మొత్తం జన్యువులను ఒక వరుస క్రమంలో క్రమబద్ధీకరించడాన్ని జీనోమ్ సీక్వెన్సింగ్ అంటారు. వ్యాధుల నిర్ధారణకు, వ్యాధుల చికిత్సా లక్ష్యాలను గుర్తించడానికి జీనోమ్ సీక్వెన్సింగ్ ఉపయోగిస్తారు.

ఉదా: కోవిడ్–19 వైరస్ యొక్క జీనోమ్ సీక్వెన్సింగ్ దాని వ్యాక్సిన్ల అభివృద్ధికి బాగా ఉపయోగపడింది.

**చికిత్సా ప్రొటీన్లు:** సహజంగా లభించే మానవ ప్రొటీన్లను జన్యుపరంగా మార్పులు చేసినట్లయితే, వాటిని చికిత్సా ప్రొటీన్లు అంటారు. వీటిని క్యాన్సర్, హెచ్ఐవీ మరియు ఇతర వ్యాధుల చికిత్సల్లో విస్తృతంగా వాడతారు. ఉదా: ఇన్సులిన్, మోనోక్లోనల్ యాంటీబాడీస్.

### 2) ఇండస్ట్రియల్ బయోటెక్నాలజీ (వైట్ బయోటెక్నాలజీ):

బయోటెక్నాలజీ ప్రాసెసింగ్ అనేది ఎంజైమ్‌లు మరియు విభిన్న

రకాల సూక్ష్మజీవుల నుండి రసాయనాలు, విభిన్న రకాల సమ్మేళనాలు, ఇంధనాలు మరియు వివిధ పరిశ్రమలలో ఉపయోగపడే ఉత్పత్తులను తయారు చేస్తారు. ఉదా॥ ఆహార పానియాల పరిశ్రమలో S.cerevisiae అన్న ఈస్ట్‌ఉపయోగిస్తారు. అదేవిధంగా సూక్ష్మజీవుల ఎంజైమ్‌లను వాషింగ్ డిటర్జెంట్లు, ఫుడ్ ప్రాసెసింగ్, సౌందర్య సాధనాలు మొ॥లగు వాటిలో ఉపయోగిస్తారు. ఇంకా ఈ విధానంలో వ్యాక్సిన్లు, సూక్ష్మ జీవనాశకాలు ఔషధాల తయారీలో వాడతారు.

**3) శక్తి రంగం:** శిలాజ ఇంధనాల ద్వారా వెలువడే కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి గానూ ఈ రంగంలో మొక్క జొన్న, గడ్డి నుండి బయో ఇథనాల్ మరియు బయో డీజిల్ లాంటి జీవ ఇంధనాలు తయారు చేస్తున్నారు. అదే విధంగా బయోమాస్ నుండి ఇథైల్ ఆల్కహాల్ తయారీ, పెట్రో పంటలు, ఆల్గల్ హైడ్రో కార్బన్స్ లాంటివి ఉత్పత్తమవుతున్నాయి.



టిష్యూ కల్చర్

**4) ఫుడ్ ప్రాసెసింగ్ రంగం:** కిణ్వప్రకియ ద్వారా తయారయ్యే బ్రెడ్, వైన్ లాంటి పదార్థాల తయారీలో బయోటెక్నాలజీ ఉపయోగపడుతోంది. **ఫెర్మెంటేషన్ బయోటెక్నాలజీ** ప్రస్తుతం ప్రత్యేక విభాగంగా ఏర్పాటైంది. విటమిన్లు, అమైనోఆమ్లాలు జీవ సాంకేతికత ద్వారానే తయారవు తున్నాయి.

**5) అగ్రికల్చరల్ బయోటెక్నాలజీ (గ్రీన్ బయోటెక్నాలజీ):** ఈ రంగంలో బయోటెక్నాలజీని ఉపయోగించి జీవ పురుగు మందులు, జీవ ఎరువులు తయారు చేస్తున్నారు. వీటి వల్ల కాలుష్యం తగ్గుతోంది. సేంద్రియ వ్యవసాయానికి కూడా బయోటెక్నాలజీ తోడ్పడుతోంది. ఇందులో భాగంగా టిష్యూ కల్చర్ విధానంలో పెంచిన మొక్కలు వేగంగా పెరుగుతూ అధిక దిగుబడినిస్తున్నాయి. జెనెటిక్ ఇంజనీరింగ్ ద్వారా జన్యుమార్పిడి మొక్కలు తయారు చేస్తున్నారు. ఇవి తెగుళ్ళను తట్టుకుంటూ అధిక దిగుబడి నిస్తున్నాయి. జీన్ ఎడిటింగ్ ద్వారా నూతన వంగడాలను తయారు చేస్తున్నారు. చేపల పెంపకం, రొయ్యల పెంపకం నందు బయోటెక్నాలజీ వినియోగం ద్వారా అధికదిగుబడి పొందుతున్నారు. పట్టుపురుగులు, తేనెటీగల పెంపకం మరియు పాడిపరిశ్రమ యందు ఈ సాంకేతికతను వినియోగిస్తున్నారు. పిండ మార్పిడి, కృత్రిమ గర్భధారణ లాంటి పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక పాలదిగుబడి, అధిక మాంసం ఉత్పత్తి సాధ్యమవుతున్నాయి.

**6) పర్యావరణ బయోటెక్నాలజీ:** నేల, జలకాలుష్యాన్ని తగ్గించడానికి, కాలుష్య కారకాలను విచ్ఛిన్నం చేయడానికి జీవ సాంకేతిక విధానాలు తోడ్పడుతున్నాయి. బయోరెమిడిమేషన్, ఫైటో రెమిడిమేషన్ పద్ధతుల ద్వారా కాలుష్యాన్ని తొలగిస్తున్నారు. జన్యుపరివర్తత సూక్ష్మ జీవులను వినియోగించి సముద్రంలోని చమురు తెట్టులను తొలగిస్తున్నారు.

**7) యానిమల్ బయోటెక్నాలజీ:** బయోటెక్నాలజీ జన్యుపరంగా మార్పుచేసిన అనేక జంతువులను సృష్టించడానికి తోడ్పడింది. ఉదా: మొదటి జన్యుమార్పిడి జంతువు – డాలీ (గొర్రె)

**సవాళ్లు:**

**i) నైతిక ఆందోళనలు:** బయోటెక్నాలజీ విధానంలో జన్యులలో మార్పిడి ద్వారా ఉద్భవించే కొత్త జీవుల వల్ల సమాజంలో నైతికంగా ఊహించని పరిణామాలు తలెత్తే అవకాశం ఉందని విశ్లేషకుల భావన. ఉదా॥ మానవ క్లోనింగ్. క్లోనింగ్ విధానంలో మానవాళిని సృష్టించినట్లయితే సామాజిక సంబంధాలు విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉంది.

**ii) భద్రతాపరమైన ఆందోళనలు:** సింథటిక్ బయాలజీలో ఇటీవల వచ్చిన నూతన పోకడల ననుసరించి ప్రయోగశాలలో కృత్రిమంగా ఉత్పత్తి చేసే జీవులు జీవ ఆయుధాలుగా మారే ప్రమాదం ఉంది. ఉదా: కోవిడ్–19, ఆంత్రాక్స్.

**iii) అస్థిరతకు దారితీసే అవకాశం:** బయోటెక్నాలజీ అనువర్తనాలలో భాగంగా అమలౌతున్న నూతన జన్యుమార్పిడి నైపుణ్యాలు, వాటి ద్వారా ఉద్భవించే వినూత్న ఉత్పత్తులు సరికొత్త అస్థిరతలకు దారితీసే ప్రమాదం ఉంది. ఉదా॥ రీకాంబినెంట్ డీఎన్ఏ టెక్నాలజీ ఉనికిలోకి వచ్చిన ప్రారంభంలో దానివల్ల విభిన్న రకాలైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరించారు.

**iv) పర్యావరణపరమైన ఆందోళనలు:** బయోటెక్నాలజీ వల్ల వ్యవసాయరంగంలో అనూహ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. దానివల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతినే ప్రమాదం కూడా ఉంది. ఉదా॥ జన్యుమార్పిడి పంటలు మరియు అడవుల్లో ఉండే మొక్కల మధ్య క్రాస్ పాలినేషన్ (పరపరాగ సంపర్కం) జరిగి కలుపు నివారణా మందులను (హెర్బిసైడ్స్) తట్టుకొనే సరికొత్త కలుపు మొక్కలు ఉద్భవిస్తాయి. వీటిని నియంత్రించడం కష్టం. వీటినే "సూపర్‌వీడ్స్" అంటారు. ఇంకా తెగుళ్ళను తట్టుకొనే మొక్కల వల్ల ఉపయోగపడే కీటకాలకు హాని కలుగుతుంది.

**చివరగా:**

మారుతున్న కాలానికనుగుణంగా మానవాళికి అవసరమైన వసతులు, సౌకర్యాలను సమకూర్చడానికి సరికొత్త సాంకేతికతల సహకారం ఆవశ్యం. లోపాలను వీలైనంత తక్కువ స్థాయికి తగ్గించగలిగినట్లయితే బయోటెక్నాలజీ కూడా మానవాళి మహోపకారి అవుతుందడనంలో సందేహం లేదు. ఆ దిశగా శాస్త్రవేత్తలు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావాలని ఆశిద్దాం.

**–పుట్టా పెద్ద ఓబులేసు,**
స్కూల్ అసిస్టెంట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
రావులకొలను, సింహాద్రిపురం, కడప,
m : 9550290047

# చెట్టంత మనిషి

ఇప్పుడు చిన్న తరగతుల చరిత్రపాఠాల్లో ఉన్నాదో లేదో కానీ, రహదారుల పక్కన చెట్లు నాటించిన, మండపాలు కట్టించిన, బావులు తవ్వించిన అశోకుడి గురించి మేము చదువుకున్నాము. ఆ తరువాత చాలా మంది పెద్ద పెద్ద రాజుల గురించి, చక్రవర్తుల గురించి తెలుసుకున్నప్పుడు,వాళ్లు పాల్గొన్న యుద్ధాలు, చేసిన దండయాత్రలు, ఆక్రమించుకున్న రాజ్యాలు వంటి విషయాలే తప్ప, అశోకుడి లాంటి మంచి పనులు చేసినట్టు పెద్దగా వినలేదు. పైగా, తన పాలనలోని 'ధార్మిక' విలువల గురించి అశోకుడు తానే స్వయంగా శాసనాలు వేయించుకున్నాడు. దారి వెంబడి చెట్లు పెంచడంలో తామే ఫస్ట్ అంటుంది ఐరోపా. అందుకు రెండువేల ఏండ్ల మునుపే, భారతదేశంలో ఆ మూల నుంచి ఈ మూలకు సంచరించడానికి, వాణిజ్యం సజావుగా జరగడానికి రోడ్ల పక్కన చెట్లు, వసతిగృహాలు, ఆరోగ్యకేంద్రాలు ఏర్పాటు చేసిన దార్శనికత అశోకుడిది.




మానవుడి పురోగతి అంతా చెట్టు చుట్టూతూనే ఎదిగింది. చెట్టును చూసి చాలా నేర్చుకోవచ్చు. 'చెట్టు నా ఆదర్శం' అన్నాడు ఒక కవి. కానీ స్వార్థం తలకెక్కితే చెట్టు కలపగా మాత్రమే కనిపిస్తుంది. నిజానికి, చెట్లను కాపాడడం ఆదర్శమో పరోపకారమో కానక్కరలేదు. మనిషికి మనుగడకు అత్యవసరమైన కర్తవ్యం అది. కూర్చున్న కొమ్మను నరుక్కునే మూర్ఖత్వం, లాభం కోసం తన చావును కొనితెచ్చుకునే దుర్మార్గం మానవ వ్యవస్థలను ఆవరించిన తరువాత, గంజాయి వనంలో తులసిమొక్కల వంటి వృక్షప్రేమికులు, పచ్చదనాన్ని ప్రేమించే ఉలిపికట్టెలు అపురూపమైన ఆదర్శమూర్తులయ్యారు. 'వనజీవి' రామయ్య వంటి వారు చాలా అరుదుగా ఉంటారు. ఎన్ని లక్షల మొక్కలు నాటారు, అవి ఎన్ని వనాలుగా విస్తరించాయి అన్న లెక్కల కంటె, ఆయన ఒక ఆకుపచ్చని సందేశాన్ని జీవితాంతం మోసుకు తిరిగారు. చరిత్ర దాన్ని గౌరవంగా గుర్తుంచుకుంటుంది.


రెండు వందలేండ్ల కిందట, చెట్లను ఆలింగనం చేసుకుని, ఖండఖండాలై పోయిన 'బిష్ణోయ్'ల త్యాగం గొప్పది. అభివృద్ధి కోసం వనాలను నరికేసే ఆధునిక ధోరణి అప్పుడప్పుడే మొదలయి ఉండాలి. ప్రాచీన, మధ్య యుగాలలో, భూమి విస్తారంగానూ, జనావాసాల సంఖ్య తక్కువగానూ ఉండడం వల్ల, మానవ కృత విధ్వంసం ప్రమాదస్థాయికి చేరలేదు. అయితే, వినియోగానికి మించి చెట్టూచేమలకు హానిచేయవద్దని, 'కసుగాయలను' ఏరవద్దని, నీడనిచ్చేచెట్లను నరక వద్దని నమ్మిన సంస్కృతి మనది. అవసరమైన చోట్ల చెట్లను, తోటలను పెంచడాన్ని ఒక ధార్మికవిలువగా పరిగణించారు. సప్తసంతానాలలో ఉద్యానాల పెంపకం కూడా ఒకటి. మనుషులు రాబోయే తరాలలో కూడా తమ జ్ఞాపకాన్ని కొనసాగించే మంచి పనులే సంతానాలు. కొడుకొక్కడే కాదు, వంశం పేరు నిలబెట్టేది. నువ్వు తవ్వించిన బావి, నువు కట్టిన మండపం, నువ్వు పెంచిన తోట అన్నీ నీ పేరున చిరస్థాయిగా నిలుపుతాయి. అని ధర్మశాస్త్రాఉల, పురాణాలు వృక్షపోషణము ప్రోత్సహించాయి.

దురదృష్టవశాత్తు, కంచే చేను మేసినట్టు, వృక్షాలను, అరణ్యాలను రక్షించవలసిన వారే న ఏడు భక్షకులుగా తయారయ్యారు. అధిక లాభాలనో, ఫలసాయాన్నో, నిట్టనిలువు అభివృద్ధినో అందించే క్రమంలో పర్యావరణాన్ని, పచ్చదనాన్ని నాశనం చేసే ప్రణాళికలు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో యథేచ్ఛగా అమలుచేస్తున్నారు. వాటిని వ్యతిరేకించేవాళ్లను, అడ్డుగా ఉన్నవాల్లను అప్రదిష్టపాలు చేయడమో, మరీ ప్రతిఘటన అధికంగా ఉంటే అడ్డు తొలగించుకోవడమో ప్రపంచవ్యాప్తంగా చూస్తున్నాము. పర్యావరణ విధ్వంసాన్ని ఒక విధానంగా అమలు చేసే శక్తులకు ఎదురొడ్డుతున్న ఉద్యమాలు ఒక రకం. వ్యక్తిగత స్థాయిలో మొక్కల పెంపకాన్ని ఒక విలువగా ప్రచారం చేసే స్వచ్ఛంద సేవకులు మరొకరకం. ఒక పక్కన అడవులను తుడిచి పెట్టే చర్యలను అనుమతిస్తున్న ప్రభుత్వాలే, మరోవైపున వివిధ పథకాల పేరుతో

మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తుండడం విచిత్రం. చెట్టుకు ఎంతో కొంత నీడ దొరుకుతుందని సంతృప్తిపడడం తప్ప వృక్ష ప్రేమికులు ఏమి చేయగలరు?

'వనజీవి' రామయ్య, మొక్కలు నాటడాన్ని వ్యక్తిగత స్థాయిలో ఒక ఉద్యమంగా చేపట్టారు. అందుకు ప్రభుత్వయంత్రాంగంలోని అనుకూల అంశాల సహాయం తీసుకున్నారు. జీవితం అంతా దాన్నొక వ్యసనంగా మార్చుకున్నారు. సొంత జీవితంలో కూరుకుపోకుండా, పరహితం కోరే ఏదో ఒక కార్యక్రమంలో భాగం కావాలని అనుకునేవారే తక్కువ. పరిమిత స్థాయిలో ఉడతాభక్తిగా చేసేవారు కొందరు. అట్లాకాక, అదే పనిగా జీవితం సాగించడం అరుదు. సమాజంలో ఇటువంటి 'ఉద్వేగ' పూరిత ఆచరణ ఉన్న వారి వల్లనే, లోకంలోని చెడుకు ఎంతో కొంత విరుగుడు కుదురుతుంది. 'పిచ్చిపట్టినట్టు' పని చేసేవారి వల్లనే మంచిపనులు జరుగుతుంటాయి. దరిపెల్లి రామయ్య అందుకే ధన్యజీవి. అనేకానేక అవార్డులు, చివరగా పద్మశ్రీ పురస్కారం, అన్నీ రామయ్య ప్రస్థానంలో మైలురాళ్లే తప్ప, తల మీద ధరించిన 'వృక్ష రక్షతి రక్షితః' అన్న నినాదమే ఆయన ఆచరణకు అసలైన కిరీటం.

రామయ్యలోని ఈ వృక్షావేశపు మూలాలను మూడుతరాల ముందునుంచి తవ్వితీసి జిల్లా నరేష్ ఈ పుస్తకంలో పూసగుచ్చారు. అనేక సమస్యలతో, అనుకోని మలుపులతో ఉన్న నాటకీయమైన జీవితమేమీ కాదు రామయ్యది. ఆయన జీవితాన్ని నడిపించిన ఒకే ఆదర్శం. లక్ష్యం, గమ్యం అంతా మొక్కవోని వృక్షదీక్షనే. ఆయన





పట్టుదలను చూసి ఎవరైనా ముగ్ధులు కావలసిందే తప్ప. మరో ఆలోచన ఎవరికీ రాదు. అధికారులు కూడా అతి త్వరలోనే రామయ్య నిబద్ధతను చూసి ప్రోత్సాహమో ్రశంసలో ఇవ్వక తప్పేది కాదు. అందుకే ఈ పుస్తకంలోని ఎనిమిది అధ్యాయాలలో రామయ్య "ఇంతింతై వటుడింతయై.. నభోరాశిపై నంతై" ఎదిగిపోయారు. కొన్ని వ్యక్తిగత విషాదాలు, చిన్నచిన్న ఇతర సమస్యలు రామయ్య జీవితంలో లేకపోలేదు. అట్లాగే, ఎన్నో విజయాలు, సన్మానాలు ఆయనకు అందాయి. రాష్ట్రపతి భవన్‌లో పద్మశ్రీ అయ్యారు. ముఖ్యమంత్రులతో కలిసి వేదికలు పంచుకున్నారు. ఎదురేలేని జీవిత విజయాలు ఆయనవి. రామయ్య జీవితవిశేషాలు, ఉద్యమవిశేషాలు అన్నీ ఒక్కటి కూడా తప్పకుండా నరేష్ ఈ పుస్తకంలో క్రోడీకరించారు.

నరేష్ రచనాపద్ధతి, శైలి గురించి ప్రత్యేకంగా చెప్పాలి. పుస్తకం ఆసాంతం ఒక స్థితిమితమైన, సరళమైన వచనంలో సాగింది. కథనాత్మక ధోరణి వల్ల పఠనీయత అద్భుతంగా ఉంది. రచయితకు వనజీవి మీద, ఆయన ఆశయం మీద ఎంతో ప్రేమ ఉన్నదని రచనాపద్ధతిలోనే తెలిసిపోతోంది. పాత్రికేయ నేపథ్యం వల్ల ఇంతటి నైపుణ్యం సాధించారని అనుకోవచ్చును కానీ, అంతకు మించిన రచనాభినివేశం, సాధన లేకపోతే ఇటువంటి పుస్తకం రాయడం కష్టం.

సమాజానికి స్ఫూర్తి అందించే వ్యక్తులు అంటే సమాచార సాధనాలు సెలబ్రిటీలుగా భావించే వారిని, లేదా సంచలనాత్మక విజయాలు సాధించినవారిని మాత్రమే లెక్కించే ఆనవాయితీ ఏర్పడిపోయింది. అట్లా కాక, క్షేత్రస్థాయిలో, సాధారణ జీవితం గడుపుతూ, ప్రజల మధ్యనే తమ సేవాచరణను అందించే అనేక మంది జీవితకథనాలు గ్రంథస్థం కావలసి ఉన్నది. పద్మ అవార్డు గ్రహీత కాబట్టి, రామయ్యకు, ఆయన ఆశయానికి చివరి ఏడెనిమిది సంవత్సరాలలో మంచి ప్రసిద్ధే వచ్చినప్పటికీ, దీర్ఘకాలం ఆయన నిరాడంబరంగా, పరిమిత ప్రచారంలోనే ఉండిపోయారు. నిశ్శబ్ద కృషి చేసేవారిని, సమాజం ఎప్పుడో ఒకప్పుడు గుర్తించాలి. వారి జీవితాచరణను తరువాతి తరాలవారికి తెలియజెప్పాలి. ఆ బాధ్యతను గుర్తించి జిల్లా నరేష్ ఈ పుస్తకం రాశారు. అభినందనలు.

–కె శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్




# ఉమ్మడి ప్రకాశం జిల్లా శిలా మరియు ఖనిజ సంపద

ఉమ్మడి ప్రకాశం జిల్లా 20,250 చదరపు కిలోమీటర్లలో విస్తరించి యున్నది. ఈ జిల్లాకి ఉత్తరంలో గుంటూరు జిల్లా, పశ్చిమంలో కర్నూలు జిల్లా, నెల్లూరు, కడప జిల్లాలు, దక్షిణంలో మరియు వాయువ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కలదు. ఈ జిల్లాలోని ప్రముఖమైన పట్టణాలు ఒంగోలు, అద్దంకి, పొదిలి, కనిగిరి, మార్కాపూర్. కోల్‌కత్తా-చెన్నై రహదారి ఈ ప్రాంతంగుండా వెళ్తుంది. ఈ నగరాలను కలిపే బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ ఈ ప్రాంతం నుండి వెళ్తుంది.

ఈ జిల్లా యొక్క పశ్చిమ ప్రాంతంలో NNE - SSW దిశలో ఉన్న స్ట్రక్చరల్ రిడ్జెస్‌ని చూడగలము. ఇవి 842 మీ ఎత్తు వరకు వున్నవి. ఈశ్వరకుప్పం కొండ వాయువ్యంలో వున్నది. ఇది అతి పెద్ద ఎత్తుగల కొండ, ఇది 901 మీ ఎత్తు కలదు. ఇది ఒక స్ట్రక్చరల్ డోమ్. దీనిలో ఉన్న శిల బైరన్ కొండఫార్మేశన్‌కు చెందిన క్వార్ట్‌జైట్. ఈ జిల్లా యొక్క తూర్పు ప్రాంతం ప్లేన్ లాండ్‌లో అక్కడక్కడ కొండలు, చిన్న పాటి గుట్టలు కలవు. ఇందులో కొన్ని ప్రముఖమైనవి నిశాన్ కొండ (665 మీ), చీమకుర్తి (658మీ). దీనిని ఆనుకొని అలూవియల్ ప్లేన్ అనగా గుండ్లకమ్మ, మూసి నదుల ఫ్లడ్‌ప్లేన్ సెడిమెంట్స్ మరియు ఒంగోలు వద్ద బీచ్ సెడిమెంట్స్ కలవు.

ఈ ప్రాంతంలో ఈస్ట్రన్ ఘాట్ యొక్క కొండలైట్ చార్నోకైట్ గ్రూప్‌లకు చెందిన శిలలు అనగా గార్నెట్ - సిల్లి మనైట్ నైస్, క్వార్ట్‌జైట్, హైపర్‌స్టీన్ నైస్, పైరాక్సీనైట్‌లని, మాగ్నటైట్ క్వార్ట్జైట్ వీటిని పొదలి వద్ద చూడగలము. మిగ్మటైసడ్ క్వార్ట్జ్ మైకా శిస్ట్‌తో పాటు ఆంఫిబొలైట్ తూర్పు మరియు ఆగ్నేయంలో చూడగలము. దక్షిణ మధ్య ప్రాంతాలలో శిలలు చాలా వరకు మిగ్మటైస్ అవ్వబడినవి. దక్షిణ-మధ్య ప్రాంతంలో కయనైట్ స్టారోలైట్ బయోటైట్ మస్కోవైట్ శిస్ట్‌తో పాటు అన్‌క్లాసిఫైడ్ మెటమార్ఫిక్స్ యొక్క పార్ఫిరో బ్లాస్ట్‌స్‌ని చూడగలము. వీటితో ఫెర్రుజినస్ క్వార్ట్జైట్ మరియు క్రిస్టలైన్ లైమ్‌స్టోన్‌లను దక్షిణ-మధ్య ప్రాంతంలో చూడవచ్చును.

ధార్వార్ సూపర్‌గ్రూప్‌కు చెందిన క్వార్ట్జ్ క్లోరైట్-సెరిసైట్ శిస్ట్‌తో కూడిన క్వార్ట్జైట్ కడప బేసిన్ యొక్క త్రస్‌లెడ్ కాంటాక్ట్‌కి తూర్పులో ఉన్నవి.

ఈ ప్రాంతంలో పలు ఇగ్నియస్ ఇంట్రూశన్స్‌ని చూడగలము. ఇవి చాలా వరకు EGMB మరియు ధార్వేర్ క్రేటాన్ యొక్క కాంటాక్ట్ జోన్‌లో కలవు. ఇవి ఆల్‌కలి గ్రానైట్స్, నెఫిలిన్ సయనైట్స్, హార్న్‌బ్లెండ్ సైనైట్స్, వీటి యొక్క అవుట్‌క్రాప్స్‌ని కనిగిరి, పొదిలి, అద్దంకి, దర్శి ప్రాంతాలలో చూడగలము. చీమకుర్తి కాంప్లెక్స్‌కు చెందిన నొరైట్-గ్యాబ్రోతోపాటు చిన్న మొత్తంలో అనార్తొసైట్, పెరాక్సినైట్‌లని కూడా ఈ ప్రాంతాలలో చూడగలము. వాటి మార్జిన్స్‌లో ఫెయలైట్-క్వార్ట్జ్ మాన్‌జోనైట్ పొదలలివద్ద చూడగలము.

పురిమెట్ల వద్ద లాంప్రోఫైర్ డైక్‌ని చూడగలము. పశ్చిమ ప్రాంతంలో కడప బేసిన్ యొక్క నల్లమలై గ్రూప్‌కు చెందిన బైరన్ కొండ ఫార్మేశన్, కంభం ఫార్మేశన్, శ్రీశైలం క్వార్ట్‌జైట్‌లు కలవు. బైరవకొండ ఫార్మేశన్‌లో క్వార్ట్‌జైట్‌తో పాటు స్లైట్ కలదు. కంభం ఫార్మేశన్‌లో చాలా వరకు శేల్, ఫిలైట్ శిలలు కలవు. దోమల వద్ద క్వార్ట్‌జైట్‌తో కూడిన ఈశ్వర కుప్పం డొమ్ కలదు. నల్లమలై గ్రూప్‌శాలలపైన అన్‌కన్‌ఫర్మెబుల్‌గా శ్రీశైలం క్వార్ట్‌జైట్ ఉంటుంది. ఇది ఒకప్లాటూ రూపంలో ఉంటుంది. కర్నూలు గ్రూప్‌కు చెందిన శిలలు ముఖ్యంగా బనగానపల్లి క్వార్ట్‌జైట్, నార్జిలైమ్‌స్టోన్‌లపైన అన్‌కన్‌ఫర్మబుల్‌గా శ్రీశైలం క్వార్ట్‌జైట్ కలదు. బేసల్ బనగానపల్లి క్వార్ట్‌జైట్‌తోపాటు సన్నటి కంగ్లామరేట్ ఉంటుంది. ఇది డైమండిఫెరస్‌గా నిర్ధారించబడినది. దీనిని ఆగ్నేయంలో కృష్ణానదికి సమీపంలో చూడగలము.

నార్జిలైమ్‌స్టోన్ బనగానపల్లి క్వార్ట్‌జైట్‌పైన ఉంటుంది. మరియు ఇది ప్లాగీ, మాసివ్‌గా ఉంటుంది. అప్పర్ గోండవానా శిలలు లోవర్ క్రిటేశియస్ పీరియడ్‌కు చెందినవి. ఇవి ఆర్క్యయన్ శిలలపైన అన్‌కన్‌ఫర్మెబుల్‌గా ఉంటవి. వీటిని ఇడుపులపాడు, పూనూరు, బుదవాడ, పావలూరు, వేమవరం, ఉప్పు గుందూరు, కందుకూరు ప్రాంతాలలో చూడవచ్చును. ఈఫార్మేశన్స్‌లో చాలా వరకు సాండ్‌స్టోన్‌లో శేల్ ఇంటర్‌కెలేశన్స్‌తో కూడి వుంటుంది. ఈ గోండ్‌వానా శిలలపైన పలు ప్రాంతాలలో లాటరైట్ క్యాపింగ్స్ 17 m. నుండి 37 m ఎత్తులో m.s.l పైన ఉన్నవి.

కోస్తా ప్రాంతంలో మరియు గుండ్లకమ్మ, మూసి నదులకు ఇరు ప్రక్కల క్వాటర్‌నెరిసెడిమెంట్స్ కలవు. ఇవి ఫ్లూవియల్ మరియు మెరైన్ సెడిమెంట్స్‌గా గుర్తించారు. గుండ్లకమ్మ నది యొక్క ఫ్లడ్‌ప్లేన్‌లో వాల్కానిక్ యాష్‌ని తోబా వాల్కా నిజంతో కొరిలేట్ చేయబడినది. ఈ బేసిన్‌లో పలు ఫాసిల్స్‌ని కనుగొన్నారు. అవి బొవాయిడ్ సర్విడ్స్, ఇక్వస్ ఎలిఫస్ మొలర్స్, ప్రీ మొలర్స్, స్టాగ్ యొక్క హార్న్, టర్టుల్ యొక్క షెల్.

ఈ జిల్లాలో రెడ్‌సాండీసాయిల్ మధ్య ప్రాంతంలో, మిక్స్‌డ్ రెడ్ మరియు బ్లాక్ సాయిల్ పశ్చిమంలో, లాటరైటిక్ సాయిల్ కందుకూరు ప్రాంతంలో, డెల్టాయికి అల్లూవియల్ సాయిల్ అద్దంకి పరిసరాలలో చూడగలము.

ఈ జిల్లా యొక్క పశ్చిమ ప్రాంతం అడవి ప్రాంతం. మధ్యప్రాంతం వ్యవసాయానికి పనికి వచ్చే ప్రాంతం. అక్కడక్కడా గ్రాస్ లాండ్స్ ఉన్నది. కోస్తా ప్రాంతం వ్యవసాయానికి చాలా మెరుగ్గా వున్నది. కారణం పుష్కలంగా నీటి వసతి మరియు సారవంతమైన సాయిల్ వల్ల ఈ జిల్లాలో గుండ్లకమ్మ మరియు మూసి నదుల మధ్య ఉన్న ప్రాంతం నియొటెక్టానిక్ యాక్టివిటికి ఆధారంగా పలు ఎపిసెంటర్స్ కలవు. ఈ ప్రాంతం సీస్మిక్ ఏక్టివిటికి గురైనట్లు ఆధారాలు ఉన్నవి. ఈ ప్రాంతాన్ని సీస్మోటెకానిక్ స్టడి ప్రకారం మూడు సీస్మిక్ జోన్స్‌గా నిర్ధారించారు. జోన్-1 (పశ్చిమంలో) జోన్-2 (మధ్యప్రాంతంలో) మరియు జోన్-3 (తూర్పు ప్రాంతం)

**ఖనిజ సంపద:**

ఈ జిల్లాలో ఖనిజ సంపద పుష్కలంగా ఉన్నది. మేజర్ మినరల్స్ మైనర్ మినరల్స్‌తో పాటు క్రిటికల్ మినరల్స్ కూడా దొరికే అవకాశమున్నది.

**ఐరన్ ఓర్:**

ఐరన్ ఓర్ మాగ్నటైట్ క్వార్ట్‌జైట్ రూపంలో పలు ప్రాంతాలలో కలదు. వీటి బ్యాండ్స్ ఈస్ట్రన్ ఘాట్‌కు చెందిన పై రాక్సిన్ గ్రాన్యులైట్స్‌లో ఉంటుంది. చెప్పుకోదగ్గ మాగ్నటైట్ క్వార్ట్‌జైట్ బ్యాండ్స్ ఒంగోలు, అద్దంకి ప్రాంతాలలో లోగ్రేడ్ ఓర్ దొరుకుతుంది. ఒంగోలు, కొనిజేడు, సోనంపూడి ప్రాంతాలలో 292 మిలియన్ టన్స్ ఓర్ 30 నుండి 37 శాతం ఐరన్ ఉంటుంది. అద్దంకి ప్రాంతంలో బైరపల్లి, ఎర్రపాలెం, తుమ్మవరం, మానికేశ్వరం డిపాజిట్స్‌లో 4 మిలియన్ టన్స్ ఉంటుంది.

**డైమెన్‌శన్‌స్టోన్:**

చాలా ప్రసిద్ధి చెందిన గ్యాలాక్సీ గ్రానైట్ అనగా బ్రాన్‌జైట్‌తో కూడిన గ్యాబ్రో చీమకుర్తి ప్రాంతంలో కలదు. ఇది ఈ ప్రాంతంలో మాత్రమే కలదు. దేశంలో ఎక్కడా దొరకదు. దీనిని విస్తృతంగా మైనింగ్ చేస్తున్నారు. విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఇది కాకుండా, బ్లాక్‌గ్రానైట్ (డొలరైట్) మరియు గ్రానైట్స్, సైనైట్స్‌ని కూడా మైనింగ్ చేస్తున్నారు.

**స్లేట్:**

మంచి క్వాలిటి స్లేట్ మార్కాపూర్ వద్ద మైన్ చేస్తున్నారు. ఇది 38 కిలోమీటర్ల పొడువు 3.2 కిలోమీటర్ల వెడల్పు కలిగి యున్నది. చిన్న ఓబోబాయనపల్లి నుండి మల్లపేట మధ్యలో కలదు.

**క్లే నిక్షేపాలు:**

ఈ జిల్లాలో క్లే నిక్షేపాలు పుష్కలంగా కలవు. ఇది ఎక్కువ శాతం మైకేశియస్ మరియు ప్లాస్టిక్ వెరైటీస్‌గా ఉన్నవి. వీటి నిక్షేపాలు కందుకూరు ప్రాంతంలో అప్పర్ గోండ్‌వానా ఫార్మేశన్స్‌తో అసోసియేట్ అయినవి.

**కయనైట్:**

ఈ కయనైట్ లేంటి కులర్ అగ్రిగేట్స్ రూపంలో క్వార్ట్‌జ్ వీన్స్‌లో చూడగలము. ఈ క్వార్ట్‌జ్ వీన్స్ కయనైట్ శిస్ట్‌లో చుండి ప్రాంతంలో 10 కిలోమీటర్ల పొడవు, 6 కిలోమీటర్ల వెడల్పుగల బెల్ట్‌లో కలవు.

**మాంగనీస్:**

మాంగనీస్ ఓర్ కంభంకి ఈశాన్యంలో మరియు బేసినపల్లికి ఈశాన్యంలో దొరుకుతుంది.

### బెరైటీస్:

బెరైటీస్ బేసినపల్లికి 5 కిలోమీటర్ల దూరంలో ఉత్తరంలో కలదు. ఈబెరైట్‌తో పాటు గజ్జలకొండ ప్రాంతంలో చాల్కోపైరైట్, పైరైట్, మాలకైట్, అజురైట్ కుంభం ఫార్మేశన్ యొక్క క్లోరైట్ ఫిల్లైట్, డొలమైట్‌లో చూడగలము.

### గ్రావెల్ నిక్షేపాలు:

సాగిలేరు వ్యాలీలో పుష్కలంగా గ్రావెల్ నిక్షేపాలు కలవు. వీటిలో ఓల్డ్ వర్కింగ్స్ ఉండటం విశేషం. ఈసర్ఫేస్ గ్రావెల్స్ గిద్దలూరు, పోరుమామిళ్ల మరియు కలసపాడు ప్రాంతాలలో 40 కిలోమీటర్లలో విస్తరించి యున్నది. ఈ గ్రావెల్స్ నల్లమలై కొండ ప్రాంతం నుండి వచ్చినట్లు నిర్ధారించారు. జి.ఎస్.ఐ. ఈ గ్రావెల్ సాంపుల్స్‌ని టెస్ట్ చేసి ఇవి డైమండి ఫెర్రస్ నేచర్ ఉన్న గ్రావెల్స్ అని నిర్ధారించారు.

### ఫౌన్డ్రిసాండ్:

గ్రే, యెల్లో, బఫ్ కరడ్ సాండ్ కోస్తా ప్రాంతంలో గుంటూరు జిల్లాలోని బాపట్లకు ప్రకాశం జిల్లాలోని చిన్న గంజామ్ మధ్యలో 35 కిలోమీటర్ల పొడవు, 1 నుండి 2 కిలోమీటర్ల వెడల్పు గల ప్రాంతంలో విస్తరించి యున్నది. ఈ సాండ్ బెడ్స్ 2 నుండి 5 మీటర్ల తిక్‌నెస్‌తో 85 నుండి 90 శాతం $SiO_2$ తో కూడి యుంటుంది. ఇది ఫౌండ్రి సాండ్‌గా ఉపయోగిస్తారు.

### క్వార్ట్జ్:

ఈ జిల్లాలో క్వార్ట్జ్ వీన్స్ / రీఫ్స్ పలు ప్రాంతాలలో కలవు. ఇవి చాలా మంచి క్వాలిటి క్వార్ట్జ్. ఇందులో 98 శాతం నుండి 99.7 శాతం వరకు $SiO_2$ ఉంటుంది. దీనిని గ్లాస్ పరిశ్రమలో ఉపయోగిస్తారు. ఇందు హైక్వాలిటి క్వార్ట్జ్ అనగా 99.9 శాతం ఉన్న $SiO_2$ వాటిని ఎలక్ట్రికల్ కండక్టివిటి సరిపడా ఉన్నవాటిని ఎలక్ట్రానిక్ చిప్స్ మ్యానుఫాక్చరింగ్‌కు ఉపయోగిస్తారు. వీటి నిక్షేపాలు దర్శి, అద్దంకి, గిద్దలూరు, బొమ్మిరెడ్డిపల్లి, ఇడమకల్లు మరియు పలు ప్రాంతాలలో ఉనవవి.

### మినరల్ పిగ్‌మెంట్స్:

ఈ మినరల్ పిగ్‌మెంట్స్ సామాన్యంగా ఓకరస్ పదార్థాల నుండి తీయబడుతుంది. వీటిని, పేంట్, ప్లాస్టర్, మొరటార్ సిమెంట్, లినోలియం, రబ్బర్ పరిశ్రమలలో ఉపయోగిస్తారు. ఈ జిల్లాలో కుంభం ఫార్మేశన్‌లో డొలమైట్-శేల్ కాంటాక్ట్‌లో దొరుకుతుంది. వీటి నిక్షేపాలు చింతగింజలపాడు వద్ద 2000 టన్నుల రిజర్వు ఉన్నట్లు నిర్ధారించారు. జి.ఎన్.ఐ బోర్నాల, నల్లగొండ వద్ద చిన్న మొత్తంగా ఉన్నట్లు రిపోర్ట్ చేసారు.


### మాలిబ్‌డినైట్ ($MOS_2$):

ఇది మాలిబ్‌డినం యొక్క ముఖ్యమైన ఓర్. దీనిని స్టీల్, ఎలక్ట్రికల్ పరిశ్రమలలో ఉపయోగిస్తారు. ఈ జిల్లాలో ఈ ఖనిజం స్టోరాడిక్‌గా E-W ట్రెండింగ్ క్వార్ట్జోఫెల్స్ పాతిక్ వీన్స్‌లో. ఈ వీన్స్ కనిగిరి గ్రానైట్‌లో ఇంట్రూసివ్స్‌గ టవి. ఇది సల్ఫైడ్స్‌తో పాటు దొరుకుతుంది. వీటి నిక్షేపాలు కనిగిరి, పొదిలి, దెవంగనగర్ ప్రాంతాలలో కలవు. వీటిలో మాలిబ్డినం వ్యాల్యూస్ 5.78 ppm నుండి 215 ppm వరకు ఉంటవి.

### వల్కానిక్‌యాశ్:

ఈ వల్కానిక్‌యాశ్ గుండ్లకమ్మ నదిలో, టెర్రెసెస్‌లో చూడగలము. దీనిని సుమాత్ర దీవిలో జరిగిన వీల్‌కానిక్ ఎరప్‌శన్‌తో కొరిలేట్ చేశారు. దీనిని 75,000 సంవత్సరాల క్రిందట జరిగిన విస్ఫోటకానికి చెందినదిగా నిర్ధారించారు. దీనిని డిటర్జెంట్స్‌లో ఉపయోగిస్తున్నారు.

– కమతం మహేందర్ రెడ్డి
m : +91 90320 12955
e : mahikam.reddy0@gmail.com



# గణితం మీద ఇష్టం పెంచే 'సుడోకు'!

## సెప్టెంబర్ 9న అంతర్జాతీయ సుడోకు దినోత్సవం

ఇంటెలిజెన్స్ గేమ్‌గా సుడోకు గౌరవం ఇచ్చే రోజుగా సెప్టెంబర్ 9న అంతర్జాతీయ దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ అద్భుతమైన, మేథోశక్తి ఆటకు గౌరవం ఇచ్చే రోజు ఇది. సుడోకు గేమ్ యొక్క లక్ష్యం 9×9 గ్రిడ్‌ను పూరించడమే. తద్వారా ప్రతి నిలువు వరుస, అడ్డ వరుస మరియు 3×3.

తొమ్మిది గడులు.. తొమ్మిది అంకెలు. అటు చూసినా ఇటు చూసినా ఒకటి నుంచి తొమ్మిది వరకు అన్ని అంకెలూ రావాలి. ఒక్కటీ మిస్ కాకూడదు, ఒకే అంకె మరోసారి రాయకూడదు. ఇవన్నీ సుడోకు (sudoku) ఆటలో నియమాలు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది నిత్యం ఆడే ఈ ఆటంటే పిల్లలతో పాటు పెద్దలకూ చాలా ఇష్టం. దీని వల్ల లెక్కల మీద ఇష్టంతోపాటు ఏకాగ్రత, దీక్ష పెరుగుతాయి.



'సుడోకు' జపాన్‌లో (Japan) చాలా ప్రసిద్ధి చెందింది. అయితే పుట్టింది మాత్రం అమెరికాలో. 1979లో హోవర్డ్ గార్న్స్ అనే ఆయన దీన్ని కనిపెట్టారు. ఆ తర్వాత ఇది పలు పత్రికల్లో ప్రచురితమైంది. అయితే 1986లో జపాన్‌కు చెందిన పజిల్ కంపెనీ 'నికోలీ' ఈ ఆటకు 'సుడోకు' అని పేరు పెట్టడంతో ప్రపంచమంతా తెలిసింది. 'సుడోకు' అంటే 'ఒకే సంఖ్య' అని అర్థం.

సుడోకు ఆడాలంటే లెక్కలు తెలిసి ఉండాలని చాలామంది పొరబడుతుంటారు. నిజానికి అదేమీ అక్కర్లేదని సుడోకు నిపుణులు అంటున్నారు. ఒకటి నుంచి తొమ్మిది వరకు అంకెలు గుర్తుపట్టగలిగేవారు ఎవరైనా సుడోకు ఆడొచ్చంటున్నారు. ఈ ఆట ఆడేందుకు గణితశాస్త్రంతో పని లేదని, కేవలం ఆలోచనాశక్తి చాలని వివరిస్తున్నారు.

సుడోకులోనూ అనేక రకాలున్నాయి. జిగ్‌సా సుడోకు, సమురాయ్ సుడోకు, మినీ సుడోకు, లాజిక్ 5, కిల్లర్ సుడోకు.. ఇలా ఒకే ఆటని రకరకాలుగా ఆడతారు. పేరుకు ఆటే అయినా ఇది ఆడేందుకు ఒక్కరే సరిపోతారు. ఒకచోట కూర్చుని పెన్ను, కాగితం పట్టుకొని గడులు నింపడమే ఇందులో కీలకం.

సుడోకు ఎలా ఆడాలి, తొందరగా ఎలా పూర్తి చేయాలి అనే విషయాలను వివరిస్తూ కొంతమంది పుస్తకాలు రాశారు. అలాగే సుడోకు పేపర్లతో నిండిన పుస్తకాలను మార్కెట్లో అమ్ముతుంటారు. త్రీడీ సుడోకులు కూడా అందుబాటులోకి వచ్చాయి. వీటితోపాటు ఫోన్లో సుడోకు ఆడేందుకు ప్రత్యేకమైన యాప్స్ అందుబాటులో ఉన్నాయి.

2006లో ఇటలీ (Italy)లో ప్రపంచ సుడోకు ఛాంపియన్ (Championship) షిప్ ఏర్పాటు చేశారు. ఏటా ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఇవన్నీ విన్నాక మీకూ సుడోకు మీద ఆసక్తి కలుగుతోందా? ఇంకెందుకు ఆలస్యం.. వెళ్లి ఆడేయండి. మెదడును పదునుగా మార్చుకోండి.

– దక్కన్‌న్యూస్
m : 9030 6262 88
e:desk.deccan@gmail.com

DECCAN
దక్కన్
CHANNEL



## అత్యున్నత విశ్వవ్యాప్తి విలువకు న్యాయసమ్మతం

# శిల్ప వైభవం

భారతదేశమంతటా గుప్త కాలపు ఆలయాలు అత్యంత తార్కికంగా రూపకల్పన చేయబడ్డ నిర్మాణాలు. వాటి శిల్ప రూపకల్పన బౌద్ధ మరియు హిందూ శైలుల అంశాలను కలిపి, గుప్త యుగపు సాంస్కృతిక మరియు మత సమ్మేళనాన్ని ప్రతిబింబిస్తుంది. శిల్పక లక్షణాల సృజనాత్మక సమన్వయం, అందులో సవివరమైన చెక్కింపులు మరియు అలంకరణా రూపకల్పనలు, ఆ కాలపు అద్భుతమైన శిల్పకళా నైపుణ్యాన్ని మరియు కళా ప్రావీణ్యాన్ని కనబరుస్తాయి. ఆలయాలు ప్రత్యేక నిర్మాణశైలితో ప్రశంసనీయం గాను, మత చిహ్నాల సమతౌల్యం, మెరుగైన రూపకల్పన మరియు సంక్లిష్టమైన శిల్ప కళాసౌందర్యం వాటి ప్రత్యేకత.



ఈ ఆలయాలు సాధారణంగా చతురస్ర గర్భగృహ పథకం, సమతల పైకప్పు, ప్రదక్షిణ మార్గం, మరియు తక్కువ ఎత్తు గల శిఖరంతో నిర్మించబడ్డాయి. ప్రధాన ద్వారాలు ఎక్కువగా T ఆకారంలో ఉండి, వాటిపై అలంకార బ్యాండ్లు, ద్వారపాలులు, గణులు, నది దేవతలు, సింహ శిరాలు, కమల ముకులు వంటి ప్రతిరూపాలు చెక్కబడి ఉండేవి.

గుప్త ఆలయాల వాటా ఎక్కువగా సూర్యరశ్మిలో ఎండబెట్టిన ఇటుకలు మరియు టెర్రకోటాతో నిర్మించబడ్డాయి. కొన్నింటికి సాండ్‌స్టోన్ వాడబడింది. ఉదయగిరి గుహలు రాయి చెక్కిన శిల్ప కళను అసాధారణ స్థాయిలో ప్రదర్శించే మినహాయింపు. ప్రణాళిక, శిల్ప స్తంభాలు, సవివరమైన చెక్కింపులు గుప్త యుగ శిల్పకారుల సృజనాత్మక మేధస్సును ప్రతిబింబిస్తాయి. సహజ రాయి రూపాన్ని సృజనాత్మకంగా ఉపయోగించి, కొన్ని అదనపు నిర్మాణాలతో కలిపి ఉపయోగకరమైన స్థలాలను సృష్టించారు.

### చారిత్రక ప్రాముఖ్యత


గుప్త ఆలయాలు భారతీయ కళ, శిల్పకళ మరియు సంస్కృతికి సువర్ణయుగాన్ని ప్రతిబింబిస్తాయి. ఆలయాల శ్రేణి, దేవత గుహ (గర్భగృహం), చిన్న మండపం, ముఖ మండపం వంటి భాగాల రూపకల్పన వికాసాన్ని చూపుతుంది. ఇవే తరువాత భారతీయ ఆలయ రూపకల్పనలో మూల

| | ఆస్తి పేరు (కాంపోనెంట్) | రాష్ట్రం / జిల్లా / ప్రాంతం |
|---|---|---|
| 1 | దేవాలయం నెం. 17, గుప్త దేవాలయం | సాంచి, రైసెన్ జిల్లా, మధ్యప్రదేశ్ |
| 2 | గుహ నెం. 1, ఉదయగిరి | ఉదయగిరి, విద్యాశా జిల్లా, మధ్యప్రదేశ్ |
| 3 | నచ్చన దేవాలయం, పన్నా | నచ్చన, పన్నా జిల్లా, మధ్యప్రదేశ్ |
| 4 | ఇటుకతో నిర్మించిన గుప్త దేవాలయం, భీటర్గావ్ | భీటర్గావ్, కాన్పూర్ జిల్లా, ఉత్తరప్రదేశ్ |
| 5 | గుప్త దేవాలయం, దేవగఢ్ | దేవగఢ్, లలిత్‌పూర్ జిల్లా, ఉత్తరప్రదేశ్ |
| 6 | కంకాళి దేవి దేవాలయం, తిగవ | తిగవ, కట్నీ జిల్లా, మధ్యప్రదేశ్ |
| 7 | శివ దేవాలయం, భూమరా | భూమరా, సత్నా జిల్లా, మధ్యప్రదేశ్ |
| 8 | శివ దేవాలయం, సకోర్ | సకోర్, దమోహ్ జిల్లా, మధ్యప్రదేశ్ |
| 9 | వామన దేవాలయం, దేవోరి | దేవోరి, సాగర్ జిల్లా, మధ్యప్రదేశ్ |
| 10 | భీమ్-కి-చౌరి, దారా | దారా, కోటా జిల్లా, రాజస్థాన్ |
| 11 | టెరేస్ విష్ణు దేవాలయం (పద్మావతి ఇటుక దేవాలయం), పావయా | పావయా, గ్వాలియర్ జిల్లా, మధ్యప్రదేశ్ |
| 12 | టెరేస్ ఇటుక దేవాలయం, లౌర్యా, నందనగఢ్ | లౌర్యా-నందనగఢ్, పశ్చిమ చంపారన్ జిల్లా, బీహార్ |
| 13 | టెరేస్ ఇటుక దేవాలయం, అహిచ్ఛత్ర | అహిచ్ఛత్ర, బరేలీ జిల్లా, ఉత్తరప్రదేశ్ |
| 14 | మనియార్ మఠ్, రాజగిర్ | రాజగిర్, నాలందా జిల్లా, బీహార్ |
| 15 | 5వ శతాబ్ద దేవాలయం, స్థలం 3 (మహావిహార), నాలందా | నాలందా జిల్లా, బీహార్ |
| 16 | మహాబోధి దేవాలయం, బోధ్ గయా | బోధ్ గయా, గయా జిల్లా, బీహార్ |
| 17 | రాతి దేవాలయం నెం. 2, నాలందా | నాలందా జిల్లా, బీహార్ |
| 18 | అఫ్సాద్ విష్ణు దేవాలయం | అఫ్సాద్, నాలందా జిల్లా, బీహార్ |
| 19 | ముండేశ్వరి దేవాలయం, రామ్‌ఘఢ్ | రామ్‌ఘఢ్, కైమూర్ జిల్లా, బీహార్ |
| 20 | భితరి దేవాలయం, భితరి | భితరి, ఘాజీపూర్ జిల్లా, ఉత్తరప్రదేశ్ |

సూత్రాలుగా మారాయి.

**సాంచి ఆలయం నెం. 17:** భారతదేశంలో స్వతంత్ర హిందూ ఆలయాల మొదటి ఉదాహరణల్లో ఒకటి. ఇది బౌద్ధ స్థూప నిర్మాణం నుండి దేవాలయ నిర్మాణాల దిశగా జరిగిన మార్పును సూచిస్తుంది. దీని ద్వారా గుప్త యుగంలో సాంస్కృతిక, మత, కళాత్మక పరిణామాలను అర్థం చేసుకోవచ్చు.

**గుహ నెం. 1 (ఉదయగిరి) :** చారిత్రక ప్రాముఖ్యత కలిగి ఉంది, ఎందుకంటే ఇది ఆ కాలపు మతాచారాలు మరియు సాంస్కృతిక సంప్రదాయాలపై విశదమైన అవగాహనను అందిస్తుంది. గుహ లోపలి శిల్పాలు, బాస్ట్రిలీఫులు (reliefs), అలంకరణలు పురాణ గాథలు, దేవతలు మరియు రాజ ప్రదర్శనలకు సాక్ష్యం.



**నాచనా (మధ్యప్రదేశ్) - పార్వతి ఆలయం:** నాగర మరియు ద్రావిడ శిల్ప శైలుల మేళవింపుతో సాంస్కృతిక మార్పిడులపై స్పష్టమైన అవగాహనను ఇస్తుంది.

**దశావతార ఆలయం - దేవఘఢ్ (ఉత్తర ప్రదేశ్):** హిందూ మత సంప్రదాయాలను ప్రతిబింబించే శిఖర నిర్మాణం కలిగి ఉంది. శిఖరం కలిగిన తొలి ఆలయాల ఉదాహరణలలో ఒకటి. విష్ణువు దశావతారాల సవివర చెక్కింపులు ఆ కాలపు సమృద్ధమైన ఐకానోగ్రాఫిక్ సంప్రదాయానికి ఉదాహరణ.

**భితర్గావ్ ఆలయం (కాన్పూర్ సమీపంలో):** గుప్త యుగపు ఇటుక ఆలయంలో ఎత్తైన పిరమిడ్ వంటి శిఖరం మరియు స్తంభాలతో కూడిన ముందు మండపం ఉంది.




**టిగావా (మధ్యప్రదేశ్):** గుప్త కాలపు ప్రముఖ విష్ణు ఆలయం. విష్ణువు మూర్తి ప్రధానంగా ఉంటుంది. గుప్త శిల్ప సూత్రాలకు అనుగుణంగా నిర్మాణం.

**సాంస్కృతిక వారసత్వం**

గుప్త యుగం కేవలం శిల్ప విజయాలకు మాత్రమే కాకుండా, కళ, సాహిత్యం, గణితం, విజ్ఞానశాస్త్రం వంటి రంగాలకు చేసిన కృషికి ప్రసిద్ధి.

సాంచి ఆలయం బౌద్ధ మరియు హిందూ శిల్ప మూలకాల మేళవింపుతో ఆ కాలంలో జరిగిన సాంస్కృతిక మార్పులు మరియు మతసమ్మేళనంను ప్రతిబింబిస్తుంది.

ఇది భారతీయ ఆలయ చరిత్రలో ప్రాముఖ్యమైన దశ, వివిధ మత-సాంస్కృతిక ప్రభావాల ఏకమైపోవడాన్ని చూపిస్తుంది.

అన్ని గుప్త ఆలయాలు హిందూ దేవాలయాల మొదటి నమూనాలు. ఇవి ప్రాచీన భారతదేశంలోని సాంకేతిక పురోగతిపై విలువైన దాఖలాలు.

**క్రిటీరియా** (Criteria)

**క్రిటీరియన్** (i):

గుప్త ఆలయాల ప్రాముఖ్యత వాటి ప్రయోగాత్మక విలువలో ఉంది. వీటివల్ల ఆలయ రూపకల్పనకు ముందడుగు పడింది మరియు తరువాతి శతాబ్దాలలో ప్రామాణీకరణ సాధ్యమైంది.

ఇవి తార్కిక ప్రమాణాలు, నిర్మాణ సరసత, సమతౌల్యం, బౌద్ధ మరియు హిందూ శైలుల సమ్మేళనం, సవివర శిల్పాలు, సృజనాత్మక రూపకల్పన మూలకాలతో ప్రత్యేకతను సాధించాయి. రాయి చెక్కిన శిల్ప నిర్మాణంలో ఇవి అసాధారణ ప్రతిభను ప్రదర్శించాయి.

**క్రిటీరియన్** (iii):

గుప్త ఆలయాలు గుప్త యుగంలోని శిల్ప శైలులు, సాంస్కృతిక మరియు మతపరమైన ఆచారాల మార్పు యొక్క ప్రత్యేక సాక్ష్యం.

సాంచి ఆలయం బౌద్ధ-హిందూ శైలుల సమ్మేళనానికి ప్రతీక. ఇది మతసంస్కృతుల మధ్య మార్పులను ప్రతిబింబిస్తుంది. ఇది భారతదేశంలో కనుగొనబడిన ప్రాచీన ఆలయాలలో ఒకటి.

5, 6వ శతాబ్దాలలో అభివృద్ధి చెందిన గుప్త ఆలయాల గవాక్షద్వారాలు, సవివరమైన ద్వారాల అలంకరణలు గుప్త యుగ శిల్ప వైభవానికి సాక్ష్యం.


కొన్ని ఆలయాలు ఇవాళ కూడా జీవించి పూజార్థంలో ఉపయోగిస్తున్నందున వాటి వారసత్వం 'జీవంతం'గా నిలిచింది.

గుప్త ఆలయాలు ప్రస్తుతం భారత పురాతత్వ సర్వే (ASI) ఆధ్వర్యంలో రక్షణలో ఉన్నాయి. వాటి నిర్మాణ సమగ్రత, చారిత్రక ప్రాముఖ్యత, కళా వారసత్వాన్ని కాపాడటానికి సంరక్షణ ప్రయత్నాలు జరిగాయి.

పరిపాలన, నిలుపుదల, మరియు అవగాహన కార్యక్రమాలు క్రమం తప్పకుండా జరుగుతున్నాయి.

ఇవి అన్ని ప్రాచీన స్మారక చిహ్నాలు మరియు పురావస్తు స్థలాల చట్టం కింద రక్షించబడ్డాయి.

గుప్త ఆలయాలు భారతదేశపు శిల్ప, సాంస్కృతిక,







మతమూల్యాలను ప్రతిబింబిస్తాయి.

ప్రపంచ వారసత్వ జాబితాలో ఈ ఆలయాలను చేర్చడం వల్ల ఇవి విశ్వవ్యాప్త గుర్తింపును పొందుతాయి.

ఇవి ఓపెన్ ఎయిర్ మ్యూజియంల వలె, ప్రాచీన భారతీయ కళ, నిర్మాణం, మతంపై అధ్యయనం చేసే పండితులు, విద్యార్థులకు విలువైన అనుభవాన్ని కలిగిస్తాయి.

ప్రతిపాదిత వరల్డ్ హెరిటేజ్ నామినేషన్ పూర్తిగా సమర్థించబడింది, ఎందుకంటే ఇవి:

- అత్యున్నత విశ్వవ్యాప్త విలువను కలిగి ఉన్నాయి.
- ఆలయ నిర్మాణాల అభివృద్ధిలో ముందడుగు వేశాయి.
- తరువాతి మత, సాంస్కృతిక ప్రభావాలపై దీర్ఘకాల ప్రాభావం చూపాయి.

### ప్రామాణికత మరియు సమగ్రత (Authenticity & Integrity)

- గుప్త ఆలయాలు కాల ప్రభావాన్నితట్టుకుని నిలిచి, ఆ కాలపు శిల్ప ప్రతిభను ప్రతిబింబిస్తున్నాయి.
- ప్రతిపాదిత ఆలయాలు తమ విశిష్ట విలువను తెలియజేయడానికి అవసరమైన అన్ని లక్షణాలు కలిగి ఉన్నాయి.
- భితర్గావ్ ఇటుక ఆలయం, దేవఘడ్ దశావతార ఆలయం గుప్తకాలపు పదార్థ వైవిధ్యాన్ని సూచిస్తాయి.
- శతాబ్దాల వాడుక వలన పాడయినా, గర్భగృహం, మండపం, శిఖరం వంటి ముఖ్య భాగాలు ఇంకా నిలిచాయి.
- సాంచి, నలంద, లౌరియా, రాజగిరి కొన్నింటిలో పని చేసిన పునరుద్ధరణ మినహా ఇతర ఆలయాలలో ఎలాంటి పెద్ద మార్పులు జరగలేదు.
- గుప్త ఆలయాలు పెద్ద సాంస్కృతిక ప్రశ్నాపరిధిలో (land-scape) ఉన్నాయి. వీటిలో చాలా బౌద్ధ స్మారక చిహ్నాల సమీపంలో ఉండి, ఆ కాలపు సాంస్కృతిక పూర్ణతను ప్రతిబింబిస్తాయి.

### ఇతర సమాన వారసత్వాలతో పోలిక

- అజంతా బౌద్ధ గుహలు (క్రీపూ 2, 1వ శతాబ్దం) - ఉదయగిరి గుహలు వీటితో పోలిస్తే నిర్మాణ పరంగా తక్కువ కానీ వారి రాయి చెక్కకళ, సవివర రూపాలు గుప్త యుగం ప్రతిభను చూపిస్తున్నాయి.
- గుప్త కాలపు 5-6వ శతాబ్దంలో అజంతాలో సవివర శిల్ప గుహలు తయారయ్యాయి.
- నాచనా ఆలయం నిర్మాణ శైలి - సాంచి (Temple 1), దేవఘఢ్ ఆలయం వంటి గుప్త ఘట్ట ఆలయాలతో పోల్చదగినది.
- గర్భగృహ ద్వారం శిల్పాల పోలికలు సిర్పూర్ లక్ష్మణ ఆలయంతో (ఛత్తీస్‌గఢ్) తులనీయమైనవి.
- ఎరాన్ విష్ణు ఆలయం విపులమైన గర్భగృహ ప్రణాళికను చూపుతుంది, కానీ తలుపు దృఢభాగాలు తరువాతి కాలపు (ప్రత్యహార, 8-9వ శతాబ్దం)వి.
- లౌరియా నందనగఢ్ ఇటుక దేవాలయం పహార్పూర్ (బంగ్లాదేశ్) దేవాలయానికి పూర్వ నమూనాగా నిలిచింది.
- నలందా (site 3) ఆలయం మహాబోధి ఆలయానికి శిల్ప పరంగా దగ్గరగా ఉంది, కానీ కాస్త ముందే నిర్మించబడినది.
- సింహ శిరా శిల్పాలు కూడా అభివృద్ధి చెందిన గుప్త ఆలయాలలో (దేవఘఢ్) కనబడతాయి.

**నిష్కర్ష:** గుప్త ఆలయాలు హిందూ దేవాలయ శిల్ప కళ యొక్క మొదటి రూపాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఇవి ఆలయ నిర్మాణ శైలిలో ప్రాథమిక నమూనాలను స్థాపించాయి. ఈ ఆలయాలు ప్రాచీన భారత నిర్మాణకళలో ఒక విప్లవాత్మక దశను సూచిస్తున్నాయి. గుప్తుల కాలంలో అభివృద్ధి చెందిన ఈ ఆలయాలు ఆ తర్వాతి శతాబ్దాల్లో భారతదేశంలోని అనేక ఆలయ నిర్మాణాలకు పునాది అయ్యాయి.

- ఎసికె. శ్రీహరి
m : 9849930145
e : ackvs08@gmail.com

# ప్రపంచ నదుల ప్రాముఖ్యత

## సెప్టెంబర్ 24న అంతర్జాతీయ నదుల దినోత్సవం

**భా**రతదేశాన్ని నదుల భూమిగా పిలుస్తారు. భారతదేశంలో అనేక నదులు ఉద్భవించి ప్రవహిస్తున్నాయి. భారతదేశంలో ప్రధాన, చిన్న నదులతో సహా దాదాపు 200 ప్రధాన నదులు ఉన్నాయి. అలాంటి నదులను మన దేశంలో పవిత్రంగా భావిస్తారు. నదులకు దేవతా హోదా ఇస్తారు. వారిని అమ్మవారిగా పూజిస్తారు. అయితే, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నాలుగో ఆదివారం ప్రపంచవ్యాప్తంగా రివర్స్ డే గా జరుపుకుంటారు. ఈ ఏడాది సెప్టెంబర్ 24న అంతర్జాతీయ నదుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. నదుల హక్కు అనేది ఈ ఏడాది థీమ్. నదులను జాతీయ ఆస్తులుగా ప్రకటించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2005లో మొదటిసారిగా ప్రపంచ నదీ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నదులను రక్షించే లక్ష్యంతో ఈ వేడుకను ప్రారంభించారు. ప్రతి సంవత్సరం అంతర్జాతీయ నదుల దినోత్సవం భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా అనేక నదులు ఉన్నాయి. ప్రతి నదికి దాని స్థల పురాణానికి సంబంధించి అద్భుతమైన కథ ఉంటుంది. దేశమంతటా ప్రవహించే నదులు వాటి వైభవాన్ని, అందాన్ని చాటిచెబుతున్నాయి.

హిందూ మతంలో యమున, బ్రహ్మపుత్ర, సింధు, గోదావరి, నర్మద, కృష్ణ, మహానది, తపతి, వివస్త, సరస్వతి, కుంభ, కావేరి, శరావతి వంటి నదులను అత్యంత పవిత్ర నదులుగా గొప్పగా పరిగణిస్తారు. నదిలో స్నానం చేయడం, పూజించడం పవిత్రంగా భావిస్తారు. పవిత్ర నదిలో స్నానం చేయడం వల్ల మనస్సు, శరీరం రెండూ శుభ్రమవుతాయని భావిస్తారు. నదీస్నానం చేస్తే ఆరోగ్యం మెరుగవుతుందనే బలమైన విశ్వాసం కూడా ఉంది. నది ఉన్నా లేకపోయినా గంగా, యమున, సింధు, గోదావరి, నర్మద, కృష్ణా, కావేరీ అనే సప్త నదులను ఇంట్లో స్నానం చేసేటపుడు స్మరించుకుంటారు. గంగా నదికి ప్రత్యేక స్థానం ఇస్తారు. గంగా పూజ, గంగాస్నానం అన్నీ పవిత్రమైనవి.

హిమాలయ కొండల్లో ప్రవహించే సింధు నది నుండి మన నాగరికత ప్రారంభమైంది. భారతదేశం చారిత్రక విలువలు సింధు నదితో ముడిపడి ఉన్నప్పటికీ, గంగా భారతదేశంలో అత్యంత ప్రసిద్ధ, పురాణ నదిగా పరిగణించబడుతుంది. గంగా నది హిందువులకు అత్యంత పవిత్రమైన నది. గంగా నది హిమాలయాలలోని గంగోత్రిలో పుడుతుంది. గంగానదికి ఉన్నంత ప్రాముఖ్యతను, ఘనతను పొందిన నది ప్రపంచంలో మరొకటి లేదు. సింధు, గంగానదితో పాటు, గోదావరి నది భారతదేశంలో అత్యంత ముఖ్యమైన నది. గంగానది తర్వాత ఇది రెండవ అతిపెద్ద నది. హిందూ గ్రంథాలలో గోదావరి నదిని పవిత్ర నదిగా పరిగణిస్తారు. గోదావరి నది అనేక శతాబ్దాలుగా గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించింది. భారతదేశంలోని ప్రతి నది లక్షలాది ప్రజల జీవనాధారంగా నిలుస్తుంది.

భారతదేశాన్ని నదుల భూమిగా పిలుస్తారు. భారతదేశంలో అనేక నదులు ఉద్భవించి ప్రవహిస్తున్నాయి. భారతదేశంలో ప్రధాన, చిన్న నదులతో సహా దాదాపు 200 ప్రధాన నదులు ఉన్నాయి.



నదుల హక్కు అనేది ఈ ఏడాది థీమ్. నదులను జాతీయ ఆస్తులుగా ప్రకటించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2005లో మొదటిసారిగా ప్రపంచ నదీ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నదులను రక్షించే లక్ష్యంతో ఈ వేడుకను ప్రారంభించారు.

**థీమ్:**

సెప్టెంబర్ నాల్గవ ఆదివారం జరుపుకునే 2025 ప్రపంచ నదుల దినోత్సవం యొక్క థీమ్ "మన నదులు, మన భవిష్యత్తు". ఈ రోజు నదుల ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది మరియు వాటి రక్షణ కోసం ప్రజలలో అవగాహన మరియు నాయకత్వంను ప్రోత్సహిస్తుంది.

– ఫోరం ఫర్ ఏ బెటర్ హైద్రాబాద్

m : 9030 6262 88

FORUM FOR A BETTER HYDERABAD

DECCAN HERITAGE ACADEMY TRUST

CELEBRATING

World Rivers Day

Celebrated on the fourth Sunday of September

ప్రపంచ నదుల దినోత్సవం, ప్రపంచ జలమార్గాల వేడుక!
'జీవ వైవిధ్యంలోనూ నదులు కలిగించే ప్రాముఖ్యత'

# మంజీర నది సందర్శన

## నాల్గో ఆదివారం - సెప్టెంబర్ 28, 2025

ప్రపంచ నదుల దినోత్సవాన్ని ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో వాటర్ వారియర్ Er. వేదకుమార్ మణికొండ అధ్యక్షతన "ప్రపంచ నదుల దినోత్సవం", కెనడా సంయుక్తంగా 2021 నుంచి మూసీ రివర్ బెడ్ పరిసర ప్రాంతంలో చెరువులు, నదుల చారిత్రక ప్రాముఖ్యతను, విలువలను తెలియజేయడానికి, సందర్శన, నడకలు, విద్యా కార్యక్రమాల ద్వారా తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో చెరువులు, నదుల పునరుద్ధరణ, పరిరక్షణ ముఖ్యంగా హైదరాబాద్ పూర్వ జీవనాడి "మూసీ నది" పరిరక్షణకు ప్రజల్లో అవగాహన పెంచడానికి "ప్రపంచ నదుల దినోత్సవం" నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లో సహజ వారసత్వ చారిత్రాత్మక సంపద "మూసీ నది" యొక్క గొప్ప చరిత్రను ప్రతిబింబించే ఫోటో ఎగ్జిబిషన్ ను కూడా నిర్వహించారు.



Mr.మార్క్ ఏంజెలో, WRD ఛైర్, కెనడా "ప్రపంచ నదుల దినోత్సవం" సందర్భంగా మా కార్యకలాపాలపై ఒక సందేశాన్ని పంపారు:

Mr.Mark Angelo, WRD Chair, Canada sent a message on our Activities during the "World Rivers Day"

"Thanks so much Vedakumar, it looks like you had a great event. And congratulations on the great success of Musi River Front Walk & Green India Challenge. We are happy to add your organisation to our WRD references page along with some of the other groups we work closely with. The wonderful work that you do is a great fit with World Rivers Day. Congratulations again on all your efforts! We'll also ensure you're on our distribution list.

Thank you again.
With best wishes........
Mark Angelo, WRD Chair, Canada".

ఐదేళ్లుగా జరుపుకుంటున్న "ప్రపంచ నదుల దినోత్సవాన్ని ఈ ఏడాది కూడా ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్, DHAT ఆధ్వర్యంలో వాటర్ వారియర్ Er. వేదకుమార్ మణికొండ అధ్యక్షతన 28.9.2025న (ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి "మంజీరా నది యొక్క Edward డ్యాం మరియు ఏడుపాయల" మెదక్ జిల్లాలో నిర్వహిస్తున్నారు.

పర్యావరణ వేత్తలు, కళాశాలలు, పాఠశాలల పిల్లలు, ఉపాధ్యాయులు, ఇతర సామాజిక వర్గాలు, వ్యక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అందరికీ ఆహ్వానం.

- ఫోరం ఫర్ ఏ బెటర్ హైద్రాబాద్
e: fbhgreens@gmail.com
m : 9793059793

# కోర్టు తీర్పుల్లో సాహిత్యం ఎంత అవసరమో అంత అనవసరం కూడా

కోర్టు తీర్పుల్లో సాహిత్యం కన్పించడగమనేది ఓ ప్రత్యేకమైన విషయం. సాహిత్యంలో వున్న విషయాలు కోర్టు తీర్పులను ప్రభావితం చేయవు. కోర్టుల తీర్పులని శాసనమే ప్రభావితం చేస్తుంది. అలా చేయాలి కూడా. సాహిత్యాన్ని గానీ, సాహిత్యంలోని అంశాలను కోర్టు అప్పుడప్పుడు ఉపయోగించుకుంటున్నాయి. ఈ విషయం మీద విమర్శ వుంది. న్యాయమూర్తులు తమ సాహిత్య ప్రతిభను చూపించుకోవడానికి సాహిత్యాన్ని ఉపయోగించు కుంటున్నారని అంటున్నారు. తమ నిర్ణయాలను సమర్థించుకోవడానికి మాత్రమే సాహిత్యం ఉపయోగ పడుతుంది. అందులో ఎలాంటి సందేహం లేదు. అలాంటప్పుడు సాహిత్యాన్ని తీర్పుల్లో ఉదహరిస్తే తప్పేమిటీ? తీర్పులను సులభతరం చేయడానికి ఇవి ఉపయోగ పడుతాయి. అలాంటి కేసును పరిశీలిద్దాం.



**ప్రకాశ్ కదమ్, మరి ఇతరులు వర్సెస్ రాంప్రసాద్ విశ్వనాథ్‌గుప్త మరి ఇతరులు**

ఈ కేసు సుప్రీంకోర్టు ముందుకు బెయిలు రద్దు చేయడాన్ని సవాలు చేస్తూ వచ్చింది. ఈ కేసులో ముద్దాయి పోలీసు అధికారులు. పోలీసు అధికారులని ఉపయోగించుకొని హత్యను చేయించారు. ఇది ఆరోపణ. పోలీసుల ప్రకారం ఎన్‌కౌంటర్‌లో వాళ్ళు మరణించారు. అది నకిలీ ఎన్‌కౌంటర్ అని ఆరోపణ. కిడ్నాప్ చేసి నకిలీ ఎన్‌కౌంటర్ సృష్టించి చంపినారని ప్రథమ సమాచార నివేదకని పోలీసులు విడుదల చేశారు. సెషన్స్ కోర్టు నిందితులకు బెయిలు మంజూరు చేసింది. కానీ హైకోర్టు ఆ బెయిలును రద్దు చేసింది. ముద్దాయిలు హైకోర్టు నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాలు చేశారు. హైకోర్టు నిర్ణయాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టు తన తీర్పుని ప్రకటించింది. కేసులోని తీవ్రతని గమనించి సుప్రీంకోర్టు ముద్దాయిలకు కఠిన శిక్షలు వుండాలని, ఇది వారి విధ్యుక్త ధర్మం కాదని న్యాయమూర్తులు మార్కండేయ ఖట్జూ అభిప్రాయపడినారు.

సమాజంలో హింస, రక్తపాతం జరగకుండా వుండాలంటే ఇలాంటి నేరాలకు కఠిన శిక్షలు వుండాలి. పోలీసుల చేతిలో చాలా అధికారం వుందని వారు ఇలాంటి నేరాలు చేయగలరని న్యాయమూర్తి ఖట్జూ తన తీర్పులో అన్నారు.

తీర్పులోని సాహిత్యం విషయాల అవగాహనను పెంచాలి. అదేవిధంగా సమాజం మీద దాని ప్రభావాన్ని పెంచాలి. న్యాయమూర్తి కోణం నుంచి కూడా నైతిక రాజకీయ సిద్ధాంత నిర్మాణాన్ని అనుబంధంగా వుండాలి. అయితే ప్రకాశ్ కదమ్ కేసులో న్యాయమూర్తి మార్కండేయ ఖట్జూ ఉదహరించిన సాహిత్య విషయాలు కేసులోని సందర్భానికి తగినట్టుగా వాస్తవానికి అనుగుణంగా లేదు. అయినా కూడా పోలీసు అధికారుల చర్యలలోని తీవ్రతని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడతుంది.

సీజర్‌ని అతని సన్నిహితులు కొట్టి చంపిన తరువాత మార్ ఆంటోని బాధతో వుంటాడు. భావోద్వేగానికి గురై నిరంకుశ హత్య వల్ల సమాజంలో హింస రక్తపాతం పెరుగుతందని అంటాడు. ఈ విషయాన్ని న్యాయమూర్తి తన తీర్పులో ఉదహరించాడు. కానీ కేసుని వాస్తవాలు పరిస్థితులు భిన్నంగా వున్నాయి. ఒక వ్యక్తి వున్న విభేదాల కారణంగా చంపివేయమని పోలీసులని మరొక వ్యక్తి ఆదేశిస్తాడు. కిరాయి హంతకుడి మాదిరిగా పోలీసులని ఉపయోగించుకుంటాడు. రోమన్ రిపబ్లికిజాన్ని దెబ్బతీస్తాడన్న భయంతో సెనేటర్లు సీజర్‌ని పొడిచి చంపుతారు. కదమ్ కేసులోని పరిస్థితులు వేరు. న్యాయమూర్తులకి సాహిత్యాభినివేశం వుండటం ఎంత ముఖ్యమో వాటిని తీర్పులలో సరైన రీతిలో ఉపయోగించుకోవడం అంతకన్నా ముఖ్యం. ఆ విధంగా చేయనప్పుడు తీర్పులలో సాహిత్యం ఎందుకు అన్న విమర్శలు వస్తూ వుంటాయి. తీర్పు లక్ష్మీ ఆ కేసులో వున్నటువంటి పౌర్వలు. వాళ్లు ముద్దాయిలు కావొచ్చు, బాధితులు కావొచ్చు. న్యాయవాదులు, ప్రాసిక్యూటర్లు కూడా కావొచ్చు. వీళ్ళే కాకుండా

తీర్పులోని రేషియోని ఉపయోగించుకోవాలనుకుంటున్న పార్టీలు న్యాయవాదులు కూడా కావొచ్చు. నకిలీ ఎన్‌కౌంటర్ల ప్రభావం సమాజంపై ఏ విధంగా వుంటుందో ప్రజలకు తెలియ చెప్పడం ఈ తీర్పులోని ఉద్దేశ్యం. అయితే ఈ ఉదహరణ వల్ల దానికి బలం చేకూరలేదు.

న్యాయపాలన దెబ్బతిన్నప్పుడు ఆటవిక చట్టం ఆధిక్యంలోకి వస్తుంది. చిన్నచేపలను పెద్ద చేపలు మింగేస్తాయి. ఇదే సమన్యాయం. మహాభారతంలో తన శిక్షాదండాన్ని రోజు ఉపయోగించక పోవడం వల్ల తన రాజ్యాన్ని రక్షించుకోలేక పోతాడు. ఈ ఉదాహరణ కూడా కేసులోని విషయాలకు అనుకూలంగా వున్నట్టు అన్పించదు. రోమన్ రిపబ్లిక్‌కి ముప్పుగా మారినందువల్ల సెనేటర్లు జూలియస్ సీజర్‌ని చంపడానికి నిర్ణయం తీసుకుంటారు. కేసులోని విషయాలు వేరు.



సాహిత్యంలో అస్పష్టత వుండవచ్చు. సందేహాలు వుండవచ్చు. కానీ తీర్పుల్లో స్పష్టత వుండాలి. సులభంగా అర్థం చేసుకునే విధంగా వుండాలి. సంక్లిష్టమైన భాషలో ఉదాహరణల వెనుక వుండడానికి వీల్లేదు. ప్రకాశ్ కదమ్ కేసులో ఉపయోగించిన భాష సరళమైనదే. కానీ జస్టిస్ ఖట్జు ఉదహరించిన విషయాలు కేసుకి సరిపోయే విధంగా లేవు. ఉదహరించిన విషయాలు కేసుని హైలైట్ చేసే విధంగా వుండాలి. ఈ కేసులో ఆ విధంగా అన్పించడం లేదు.

మరణించిన వ్యక్తి దుస్థితిని తన తీర్పులో న్యాయమూర్తి ఖట్జు వివరిస్తాడు. నిందులైన పోలీసు అధికారుల క్రూరత్వంపై దృష్టిని పెడతాడు. 'మన సమాజం భయంకరమైన లోయల్లోకి దిగజారింద'ని తీర్పు ప్రారంభంలో న్యాయమూర్తి రాస్తాడు. కేసులోని విషయాలని పరిచయం కావడానికన్నా ముందే ఆ తీర్పు చదివే వ్యక్తి మనస్సులోకి విషయం ప్రవేశిస్తుంది. కేసు విషయంలో పరిచయం అయిన తరువాత ఈ విషయాలు రాస్తే ఆ తీర్పు చదివే వ్యక్తి ఆ చనిపోయిన వ్యక్తికి అనుకూలంగా ఆలోచించే అవకాశం ఏర్పడుతుంది.

తీర్పులు సరళంగా వుండాలి. సంక్షిప్తంగా వుండాలి. మంచి తీర్పు లక్షణం అదే. ఈ తీర్పు సరళంగా వున్నప్పటికీ ఇందులో ఉదహరించిన విషయాలు తీర్పులో ఆటంకంగా మారతాయి. ఆ విధంగా మారినప్పుడు తీర్పుల్లో సాహిత్యం ఎందుకు అన్న ప్రశ్నలు సహజంగానే వస్తాయి. తీర్పులోని అంశాలు బలంగా వున్నాయి. అయినప్పటికీ సాహిత్యాన్ని ఎక్కువగా వాడటం వల్ల అనవసరంగా పొడిగించినట్లు ఆ తీర్పు చదువరి భావిస్తాడు. సందర్భోచితంగా సాహిత్యాన్ని తమ తీర్పుల్లో ఉదహరించినప్పుడు ఆ తీర్పు చదువరి ఆనందిస్తాడు ప్రశంసిస్తాడూ. అలా లేనప్పుడు అవి ఆటంకంగా, పళ్ల కింద రాయి మాదిరిగా పరిణమిస్తాయి.

ఈ కేసులో ఉదహరించిన సాహిత్య విషయాలు కదమ్‌లోని తీర్పుని ప్రభావితం చేయలేదు. నిజానికి సాహిత్య విషయాలు తీర్పులను సుసంపన్నం చేస్తాయి. పాఠకుల మనస్సులని ప్రభావితం చేస్తాయి. ఆ సాహిత్యం పట్ల ఆకర్శితులవుతారు. సంక్లిష్టమైన మానవ స్వభావాన్ని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడాలి.

ఇక, కేసులోని విషయానికి వస్తే ఒక వ్యక్తిని చంపడానికి పోలీసులని ఆశ్రయిస్తాడు మరో వ్యక్తి. పోలీసులు అతన్ని చంపి నకిలీ ఎన్‌కౌటర్‌గా చూపిస్తారు. ఈ విషయం బయటపడి వాళ్ల మీద హత్యా తదితర నేరాల క్రింద కేసులు నమోదువుతాయి. సెషన్స్ కోర్టు పోలీసు ముద్దాయిలకు బెయిలును మంజూరు చేస్తుంది. దాన్ని హైకోర్టు రద్దు చేస్తుంది. దాన్ని సవాలు చేస్తూ ముద్దాయి పోలీసులు సుప్రీంకోర్టును ఆశ్రయిస్తారు. సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పుని సమర్థిస్తూ ఇలా అంటుంది.

"నిందితుడికి ఒకసారి బెయిలు మంజూరు చేసిన తరువాత బెయిల్‌ని దుర్వినియోగం చేస్తాడన్న అవకాశం వున్నప్పుడే బెయిలుని రద్దు చేయాలి. అయితే ఇది చాలా తీవ్రమైన కేసు. ప్రాథమికంగా చూసినప్పుడు కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు తమ ప్రత్యర్థిని చంపడానికి పోలీసులని ఉపయోగించుకున్నారు. పోలీసులు కాంట్రాక్ట్ క్లిర్లుగా మారినారు. ఇలాంటి కేసుల్లో సాక్షుల మనస్సుల్లో అభద్రతాభావం ఏర్పడుతుంది. తమని చంపే అవకాశం వుందని కూడా భావించే అవకాశం వుంది. వారిని బెదిరించే అవకాశం కూడా వుంది.

ఈ అంశాలను త్రోసిపుచ్చలేం. నిందితులకి బెయిలు మంజూరు చేసేటప్పుడు సెషన్స్ జడ్జి ఈ విషయాలను విస్మరించారు. హైకోర్టు వీటిని పరిగణనలోకి తీసుకొని బెయిలుని రద్దు చేసింది. అది సమంజసం కూడా. అంతే కాకుండా ఇలాంటి నకిలీ ఎన్‌కౌంటర్ కేసులు రుజువైన సందర్భాలలో వారికి మరణ శిక్ష విధించాలి. ఇలాంటి నేరాలని అరుదైన వాటిలో అరుదైన కేసుగా పరిగణించాలని "సుప్రీంకోర్టు" తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఎన్‌కౌంటర్లు అంటే చట్టాన్ని కాపాడాల్సిన వ్యక్తులు చేసే క్రూరమైన హత్య అని సుప్రీంకోర్టు పేర్కొంటూ అప్పీళ్లను కొట్టి వేసింది.

తీర్పులలో సాహిత్యం ఎంత అవసరమో, కొన్ని సందర్భాలలో అంత అనవసరమని ఈ తీర్పు రుజువు చేసింది. తీర్పు చాలా గొప్పది. ఉదాహరణలు సరిపోలేదు. అదే బాధాకరమైన విషయం.

**-మంగారి రాజేందర్ (జింబో)**
m : 9440483001
e : rajenderzimbo@gmail.com




## ఆంధ్రప్రదేశ్‌లో ఒకే ఒక అంధుని కోసం ఏర్పాటైన

# మహారాజ సంగీత కళాశాల


ఏడవరాజైన పూసపాటి విజయరామ గజపతిరాజుగారు (1883-1922) విజయనగరం సంస్థానాన్ని పరిపాలించారు. వీరు విద్యకు మరియు వైద్యకు చాలా ప్రాముఖ్యత ఇచ్చారు. 1860వ సంవత్సరములో సంస్కృత పాఠశాలను నిర్మించారు. తన సంస్థానములోని ఉద్యోగి జోగారావు కుమారుడు అవధుడైపనటువంటి గంగబాబును గమనించాడు. ఇలాంటి అంధులు చదువు సంధ్యలకు నోచుకోలేక ఆటపాటలు లేక నిరాశలో జీవించే వారిని గమనించి 5 ఫిబ్రవరి 1919వ తారీకున విజయరామ గాన పాఠశాలను ఏర్పాటు చేసారు. విజయనగరం కోట ప్రాంతములోని టౌన్‌హాల్‌ను సంగీత కళాశాలగా మార్చారు.



కర్ణాటక శాస్త్రీయ సంప్రదాయాలకు పరిరక్షించే ఈ పాఠశాల యందు ప్రస్తుతము వీణ, గాత్రం, వయోలిన్, మృదంగం మరియు సన్నాయి వాద్యాలలో శిక్షణ ఇస్తున్నారు. శ్రీ ఘంటశాల వెంకటేశ్వరరావు గారు, శ్రీమతి పి.సుశీల గారు మరియు శ్రీ రంగం గోపాలరత్నం గారు సైతం ఈ పాఠశాల విద్యార్థులే. అంతేగాదు సినీ మ్యూజిక్ డైరెక్టర్లు అయిన సాలూరు రాజేశ్వరరావు మరియు భూవనేశ్వర మిశ్రో సైతం ఈ కళాశాల విద్యార్థులే అని గర్వంగా చెబుతారు.

1919లో ఒక అంధ విద్యార్థి చాగంటి గంగబాబు కోసం సంగీత పాఠశాలను నిర్మించింది. భారతదేశములో ఈ కళాశాల మొట్టమొదటిది అనుటలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు. 1919 నుండి ఇప్పటి వరకు ఒక ప్రవాహములా ఇప్పటికి చక్కగా కొనసాగుతూ అందరి ఆదరణలను పొందుతుంది. అంతేగాక వేలాది మందికి సంగీత జ్ఞానాన్ని ఇప్పించగలిగింది. ఈ సంగీత పాఠశాల. ఆ కళాశాలలోని మొదటి






ప్రిన్సిపాల్‌గా హరికథా పితామహుండయిన ఆదిభట్ల నారాయణ దాసుగారు పనిచేసారు.

**పూసపాటి రాజులది సూర్యవంశం. ఆ వంశపు రాజుల వంశావలి గమనిద్దాం.**

1) శ్రీ పూసపాటి పెద్ద విజయరామరాజు గారు (1) (1708-1757)

2) శ్రీ పూసపాటి ఆనందరాజు గారు (1732-1760)

3) శ్రీ పూసపాటి చిన్నవిజయరామరాజు గారు (2) (1748-1794)

4) శ్రీ పూసపాటి నారాయణ గజపతిరాజుగారు (1786-1845)

5) శ్రీ పూసపాటి విజయరామ గజపతిరాజు గారు (3) (1826-1879)

6) శ్రీ పూసపాటి ఆనంద గజపతిరాజుగారు (1850-1897)

7) శ్రీ పూసపాటి విజయరామ గజపతిరాజు గారు (4) (1883-1922)

8) శ్రీ పూసపాటి అలకనారాయణ గజపతిరాజుగారు (1902-1937)

9) శ్రీ పూసపాటి విజయరామ గజపతిరాజుగారు (పి.వి.జి. రాజుగారు) (1924-1995)

10) శ్రీ పూసపాటి ఆనంద గజపతిరాజుగారు (1950-2016)


11) శ్రీ ప్రస్తుతము పూసపాటి అశోక గజపతిరాజు గారు (ప్రస్తుత గోవ గవర్నర్ గారు) (1951-ఇప్పటి వరకు).

-డా॥ జి.యస్.రామయ్య
ఇంటాక్ సభ్యులు-కర్నూలు, ఆంధ్రప్రదేశ్
m : 898 555 0007



# బాపు సాహిత్య దృష్టికి మూలమైన జీవిత నేపథ్యం

గాంధీజీ 18 ఏళ్ళ వయస్సులో ఇంగ్లాండుకు వెళ్ళారు. దాంతో అంతవరకు పత్రికలు చదవని ఆయనకు కొత్త ప్రపంచం తెలియవచ్చింది. లండనులో 21 సంవత్సరాల వయస్సులో గాంధీజీ శాకాహారం గురించి తన తొలి రచనను వ్యాసంగా ప్రచురించారు. భారతీయ విద్యార్థులకోసం 'లండన్ గైడ్' అనే చిన్న పుస్తకాన్ని, తర్వాత దక్షిణాఫ్రికాలోని భారతీయుల స్థితిగతులు, వారి చరిత్ర గురించి 'యాన్ అప్పీల్ టు ఎవ్రి బ్రిటన్', 'ఇండియన్ ఫ్రాంచైజ్' అనే కరపత్రాలు వెలువరించారు. తరువాతి కాలంలో 'ఎ గైడ్ టు హెల్త్', 'గ్రీన్ ఫామ్ ప్లెట్' వంటి వ్యాసాలు వెలువరించారు. ముప్పైదేళ్ళ వయస్సులో 'ఇండియన్ ఒపీనియన్' పత్రికను దక్షిణాఫ్రికాలో మొదలుపెట్టి దానికి సంబంధించి చాలా పనులు తనే నిర్వహించేవారు. 'హింద్ స్వరాజ్' అనే గుజరాతీ పుస్తకం 1909లో వెలువడిన ఆయన తొలి రచన. 1920లో 'యంగ్ ఇండియా', 'నవజీవన్' ప్రారంభించిన గాంధీజీ 1933లో తన 64 ఏళ్ళ వయస్సులో 'హరిజన్' పత్రికను తెలుగుతోపాటు ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ, తమిళం, మరాఠీ, గుజరాతీ, కన్నడ, బెంగాలీ, ఒడియా భాషలలో విజయవంతంగా నడిపారు. ఆయన రోజుకు సాధారణ రాతలో 50 పేజీలు దాకా సగటున రాసేవారు. ఆయన జీవితకాలంలో ఒక లక్ష దాకా ఉత్తరాలు రాశారని అంచనా!





ఆయన ప్రధానంగా ఇంగ్లీషు, గుజరాతీ, హిందీ భాషలలో రచనలు చేసిన వ్యక్తి. ఆయన జీవితకాలంలో రాసిన పుస్తకాలు, పత్రికా వ్యాసాలు, కరపత్రాలు, ఉత్తరాలు అన్నీ కలిపి వంద సంపుటాలు అంటే సుమారు, 50 వేల పేజీలు 'ది కంప్లీట్ వర్క్స్ ఆఫ్ మహాత్మా గాంధీ'గా మనకు అందుబాటులో ఉన్నాయి. ఈయన ఎంత విస్తృతంగా, ఎంత వేగంగా రాసేవారో, తరువాతి కాలంలో మొత్తం ప్రపంచం ఆయన గురించి అంత తీవ్రంగా, లోతుగా ఆలోచన చేస్తోంది, విమర్శిస్తోంది, చర్చిస్తోంది! ఒక అంచనా ప్రకారం మొత్తం ప్రపంచంలో అన్ని భాషల్లో కలిపి ఎక్కువ రచనలు బైబిలు సంబంధించి ఉండగా, రెండవ స్థానాన్ని గాంధీజీ సాహిత్యం ఆక్రమిస్తోంది. ఆయుధాల కన్నా అహింసతో కూడిన పోరాటానికి అవకాశాలు 11 రెట్లు ఎక్కువ. గత శతాబ్ది కాలంలో జరిగిన పోరాటాలలో సాయుధమైనవి 27 శాతం విజయం సాధిస్తే, అహింసా మార్గంలో సాగిన పోరాటాలలో 51 శాతం విజయం సాధించాయి.

నిజానికి గాంధీజీ కెమిస్ట్రీ మీద ఆసక్తి కలిగి ఉన్నా, ల్యాబ్ సరిగా లేకపోవడంతో ఫిజిక్స్ అంశాలను చదువుకోవల్సి వచ్చింది. అలాగే వైద్యశాస్త్రంలో డిగ్రీ గడించి జీవితంలో స్థిరపడాలనుకుంటే, కుటుంబ సభ్యుల సలహామేరకు బారిస్టరు అయిన వ్యక్తి కూడా ఆయనే! ఆ వృత్తిలో తరువాతి దశలో బాగా రాణించినా, మంచి రాబడి అందుబాటులోకి వచ్చినా ఆ వృత్తి మానవాళికి దోహదపడదని తిరస్కరించడమే కాక, తన ప్రజలందరినీ కోర్టులోకి వెళ్లకుండా సామరస్యంతో చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించు కోమని చెప్పిన సాహసి కూడా ఆయనే. భారత స్వాతంత్ర్యోద్యమంలో సైతం ఆయన కేవలం సహాయ నిరాకరణ, దండి, క్విట్ ఇండియా ఉద్యమాల్లోనే కీలకంగా కనబడతారు. మిగతా కాలాన్ని పారిశుధ్యం గురించి అవగాహన పెంచడం, వ్యవసాయ పరిజ్ఞానవ్యాప్తి, విజ్ఞాన పరిశోధనను గ్రామాలలోకి తీసుకెళ్ళడం. మద్యపానం అలవాటును నిర్మూలించేందుకు పాటుబడడం, నయీతాలిమ్ పేరున విద్యాప్రణాళికను భారతదేశానికి రూపొందించడం, గ్రామ పునర్నిర్మాణం, సమాజ నిర్మాణం వంటి బృహత్తర కార్యక్రమాలను ఆయన ఎడతెరిపి లేకుండా చేపట్టడానికి వినియోగించారు. ఒకవైపు స్వాతంత్ర్యోద్యమంతో సాగుతూనే కుటుంబపరమైన అవరోధాలు, ముఖ్యంగా తన పెద్ద కొడుకు, రెండో కొడుకు ఘనకార్యాల కారణంగా సతమతమయ్యేవారని కూడా మనం కూడా గుర్తుపెట్టుకోవాలి.

డి.జి. టెండూల్కర్ రచించిన ఎనిమిది సంపుటాల 'మహాత్మా' రచన రాతప్రతిని 1948లో అనుబంధో పాధ్యాయ కూలంకషంగా చదవడం తటస్థించింది. ఆ కారణంగానే గాంధీజీ బట్టలు కుట్టడం,

ఉతకడం, క్షవరం చెయ్యడం, చెప్పులు కుట్టడం, నూలు వడకడం, వంట చెయ్యడం, పాములు పట్టడం, బోధించడం, రోగులకు సహకరించడం, గ్రంథ రచన, వ్యాస రచన ఇలా 26 రకాల శ్రమజీవన సౌందర్యంలో నైపుణ్యం సాధించారని పరిశీలించి 1954లో 'బహురూపి గాంధీ' అనే రచనగా అనుబంధోపాధ్యాయ సృజించారు.

ఈ పుస్తకానికి జవహర్ లాల్ నెహ్రూ తన ముందు మాటను 1964 మార్చి పదవతేదీన రాస్తూ గాంధీజీ వివిధ రకాల నైపుణ్య సాధన గురించి ఇలా వ్యాఖ్యానించారు– "ఆయన అనేక అంశాలపై శ్రద్ధ చూపిన పద్ధతి ఎంతో ఆసక్తి గొలిపే విషయం. ఆయనది పైపైన ఆసక్తి కాదు. ఒకసారి ఒక అంశంపై ఆసక్తి చూపడం మొదలుపెడితే దాన్ని ఎంతో లోతుగా అధ్యయనం చేసేవారు. జీవితంలో చిన్న చిన్న అంశాలు అని మనం భావించేవాటిపై ఆయన చూపిన అపరిమితమైన శ్రద్ధే వారి మానవతా వాదంలో విశిష్టత కావచ్చు. అది ఆయన వ్యక్తిత్వానికి మూలం." ఈ స్థాయిలో దృష్టి,




సాధన ఉన్న గాంధీజీ వంటి 'యూనివర్సల్ కమ్యూనికేటర్'కి రచనా, పత్రికా రచన అనేవి జీవితకాలపు సాధనాలు. ఆయన జీవితాంతం రచయితగా, పత్రికా రచయితగా సాగారు.

గాంధీజీ దక్షిణాఫ్రికా నుంచి సాధించిన విజయమే మనదేశపు ప్రముఖులను ఆకర్షించింది. గాంధీజీ కథలు, నవలలు, నాటకాలు రాయలేదు. కానీ వాటినెప్పుడూ ఆయన తక్కువ చేయలేదు. తను ఫిక్షన్ రచయిత కాకపోయినా కాల్పనిక రచయితలను చాలా రకాల స్థాయిలలో ప్రేరేపించారు. గుజరాతీ, మరాఠీ భాషా ప్రాంతాలు, హిందీ, బెంగాలీ ప్రాంతాలు, తెలుగు, తమిళ, మళయాళ కన్నడ, ఒరియా ప్రాంతాలు ఏ మాత్రం గాంధీజీ ప్రభావానికి మినహాయింపు కాదు. ఆయన జీవితాన్ని, ఆయన జీవన విధానాన్ని, స్వాతంత్ర్య పోరాటాన్ని వివరించి, విశ్లేషించే రచనలు చేసిన వారు ఒకవైపు, ఆయన ప్రభావంతో ఎదిగి వచ్చి ప్రజోపయోగ దృష్టితో రచనలు, కళారూపాలు సృజించిన మహనీయులు మరోవైపు చాలామందే ఉన్నారు.

అదే సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి ప్రతిభావంతుణ్ణి గాంధీజీ కలిశారు, స్నేహాన్ని కొనసాగించారు. రవీంద్రనాథ్ ఠాగోర్ వంటి రచయితలను అన్ని ప్రాంతాల నుంచి ఆయన మిత్రులుగా కలిగి ఉన్నారు. ప్రఫుల్లచంద్ర రే, జగదీశ్ చంద్రబోస్ వంటి శాస్త్రవేత్తలను ఆయన ఆరాధించారు. నందలాల్ బోస్ వంటి కళాకారులు, పన్నాలాల్ ఘోష్, ఎమ్. ఎస్. సుబ్బలక్ష్మి వంటి సంగీత విద్వాంసులు ఆయనకు మిత్రులే. ఆయన స్పృశించని రంగం లేదు, దృష్టి పెట్టని విషయం లేదు. అయితే ఏ అంశం అయినా ప్రజోప యోగంగా ఉండటమే కాదు, అది అందంగా కూడా అమరాలని వాంఛిస్తారు. అదే సమయంలో ఆ కళారూపం వాస్తవానికి దగ్గరగా, సత్యంతో పూర్తి సమన్వయం కలిగి ఉండాలని ఆశిస్తారు.

1946 ఏప్రిల్ ఏడవ తేదీ 'హరిజన్' పత్రిక సంచికలో ఇలా అంటారు – Why can't you see the beauty of color in vegetables? And then there is beauty in speckless sky. But now, you want colors of the rainbow which a mare optical illusion. We have been thought to believe that what is beautiful need not be useful and what is useful cannot be beautiful. I want to show that what is beautiful can also be beautiful అని అనగలిగే ధీశక్తి, ప్రణాళికాత్మకమైన ప్రతిభ ఒక్క గాంధీజీకే సొంతం!

### గాఢమైన చదువరి, చక్కని అనువాదకుడు, నేర్పుగల సంపాదకుడు

1929లో ఇరువురు భారతీయ వ్యక్తులు వేరు వేరు పనుల మీద గాంధీజీని వచ్చి సబర్మతీ ఆశ్రమంలో కలిశారు. వారిలో ఒకరు తరువాతి కాలంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పంజాబ్ ప్రాంతపు ఆంగ్ల రచయిత ముల్క్‌రాజ్ ఆనంద్ కాగా; మరొకరు వ్యవసాయం, రైతు, ప్రకృతి వనరులు, వస్తువినియోగం, దుబారా వంటి విషయాలకు సంబంధించి గాంధీజీ ఆలోచనలను సిద్ధాంతాలుగా రూపకల్పన చేసిన దక్షిణభారత దేశపు మధురై ప్రాంతానికి చెందిన దళిత క్రైస్తవ మేధావి జె.సి. కుమారప్ప! ముల్క్‌రాజ్ ఆనంద్ తన నవలను చర్చించి తిరగ రాయాలని జె.సి. కుమారప్ప తన సిద్ధాంత గ్రంథానికి ముందుమాట రాయించుకోవాలని గాంధీజీని ఒకే సంవత్సరం వేర్వేరుగా కలిశారు.

పాకీ వృత్తిలో ఉన్న వ్యక్తి ఒక రోజు దిన చర్యను నవలా వస్తువుగా తీసుకుని ముల్క్‌రాజ్ ఆనంద్ తన 'ది అన్ టచ్‌బుల్' నవలను రచించారు. అప్పటికే ఆయన గాంధీజీ నిర్వహించే 'యంగ్ ఇండియా' పత్రికలో అస్పృశ్యుల గురించి, దళిత జాతుల గురించి కొన్ని వ్యాసాలు చదివి ఉన్నారు. లండన్ నుంచి బొంబాయి వచ్చి నేరుగా మరుసటి రోజునే గాంధీజీని కలిశారు. తన తొలి పరిచయం రోజున జరిగిన సంభాషణను సర్వేపల్లి రాధాకృష్ణ పండితుడు గాంధీ శతజయంతికి సంపాదకత్వం వహించి, వెలువరించిన సంకలనంలో ఒక వ్యాసంగా ముల్క్ రాజ్ ఆనంద్ రాశారు. (ఈ సంకలనంలోని ఈ వ్యాసంతోపాటు మరో ముప్పయి




నందలాల్ బోస్



పన్నాలాల్ ఘోష్



ఎమ్.ఎస్.సుబ్బలక్ష్మి



జె.సి.కుమారప్ప



ముల్క్‌రాజ్ ఆనంద్

మూడు వ్యాసాలను పొత్తూరు పుల్లయ్య అనువదిస్తే అన్నపూర్ణ పబ్లిషర్స్ 1970లో 'గాంధీ మహాత్ముడు నూరేళ్ళు' అనే గ్రంథంగా ప్రచురించారు.)

గాంధీజీతో లోతుగా చర్చించిన తరువాత ముల్క్‌రాజ్ ఆనంద్ 'ది అన్ టచ్ బుల్' నవలను ముందుమాట కోసం అందజేశారు. నవలను పూర్తిగా చదివిన తరువాత దాదాపు మూడోవంతు నిడివి తగ్గించమని, ఆ వివరాలను వివరిస్తూ సూచనలు చేయడంతోపాటు ముందుమాటను కూడా గాంధీజీ రాశారు. పూర్తయిన తర్వాత ప్రచురణ ఆలస్యం అవుతుంటే, గాంధీజీ ఒక పబ్లిషర్‌కి చెప్పి పుస్తకం త్వరగా వచ్చేలా చూశారు. తరువాత అది అంతర్జాతీయ ఖ్యాతిని పొందడం అనంతర కాలపు చరిత్ర. భారతీయాంగ్ల రచనా ప్రపంచంలో ముల్క్‌రాజ్ ఆనంద్, రాజారావు, ఆర్.కె. నారాయణ్‌లను రచయితల త్రయంగా పరిగణిస్తారు. ముల్క్‌రాజ్ ఆనంద్ 'ది అన్ టచ్‌బుల్' (1934), రాజారావు 'కాంతాపుర' నవల (1938), ఆర్. కె. నారాయణ్ 'వెయిటింగ్ ఫర్ ది మహాత్మా' (1955) నవలలు గాంధీజీ జీవన, సిద్ధాంతాలను వస్తువుగా చేసుకుని రూపుదిద్దుకున్నవే. వీరి ప్రభావం భారతీయాంగ్ల రచయితలపై, భారతీయ భాషా రచయితలపై ఎంతగానో ఉంది!

కుమారప్ప 1931లో స్వాతంత్ర్యసమరయోధుడిగా జైలు శిక్ష కూడా అనుభవించారు. రెండవ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ కోసం 1931 ఆగస్టు నెలలో గాంధీజీ, మహదేవ్ దేశాయి లండను వెళ్ళిన సమయంలో 'యంగ్ ఇండియా' పత్రిక ఎడిటర్‌గా బాధ్యతలు కూడా కుమారప్ప స్వీకరించారు. అందులో చేసిన రచనల కారణమై రెండున్నర సంవత్సరాల కారాగార శిక్ష కూడా బహుమతిగా అందుకున్నారు. పర్యావరణం, గ్రామీణాభివృద్ధి సంబంధించి గాంధీజీ ప్రతిపాదించిన పునర్నిర్మాణ ప్రణాళికకు శ్రమ చేసిందంతా కుమారప్పగారే. దాదాపు ఏకకాలంలో ఇద్దరు విభిన్న నేపథ్యాలు గల రచయితలను గాంధీజీ ఎలా ప్రభావితం చేశారో పరిశీలించాం. గుజరాతీ, హిందీ, మరాఠీ, ఉర్దూ, బెంగాలీ, మళయాళం, కన్నడ, తెలుగు ఇత్యాది భాషలలో గాంధీజీ ప్రభావం విశేషంగా కనబడుతుంది.

రచయితగా గాంధీజీ విధానాన్ని ఒక్కసారి మనం గుర్తు చేసుకోవాలి. తన రచనలలో ఒక్క మాటను కూడా గాఢంగా యోచించకుండా ప్రయోగించలేదని, ఒకర్ని మెప్పించాలని కానీ, బుద్ధిపూర్వకంగా కానీ, అతిశయోక్తిగా కానీ ఏమీ రాయలేదని, రచన తనకు సంయమనాన్ని అలవరిచిందని తన ఆత్మకథలో గాంధీజీ ప్రకటించారు. గాంధీజీ మంచి రచయితే కాకుండా, గాఢమైన చదువరి, నేర్పుగల సంపాదకుడు, చక్కని అనువాదకుడు. తన రచనలను తానే ఆంగ్లంలోకి అనువదించుకున్న సందర్భాలు ఉన్నాయి. అలాగే టాల్ స్టాయి, జాన్ రస్కిన్ వంటి వారి రచనలను అనువాదం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. వాస్తవికమైన విషయాలను చెబుతూనే ఆయనకు అలంకారికమైన శైలి కూడా సాధ్యమయింది.

'టు ది హంగ్రీ, గాడ్ షుడ్ అప్పియర్ ఇన్ షేప్ ఆఫ్ బ్రెడ్ (అన్నార్తునికి దైవం ఆహారరూపంలోనే దర్శనమియ్యాలి)' అని అనగల సాహసి గాంధీజీ. మలబారు ప్రాంతంలో ఒక బహిరంగ సభలో కౌముది అనే బాలిక తన ఆభరణాలను కానుకగా ఇచ్చినపుడు ఆటోగ్రాఫ్ అడిగితే గాంధీజీ "నీవు త్యజించిన ఆభరణాలకంటే నీ త్యాగబుద్ధి ప్రశస్తమైన ఆభరణం" అని రాసి సంతకం చేశారు. తమ మతంలో చేర్చుకోవాలని వీధులలో ప్రచారం చేసేవారిని తానామోదించలేదని అంటూ "గులాబీ పువ్వు సుగంధాన్ని మాత్రమే ప్రసరింప చెయ్యాలి. దానికి ప్రచారం అవసరం లేదు. ఆ పువ్వుకు సుగంధమే దాని ప్రవచనం" అని కూడా గాంధీజీ వ్యాఖ్యానించారు.

1939 డిసెంబరు 23వ తేదీ సంచిక 'హరిజన్' పత్రికలో గాంధీజీ ఇలా రాశారు "నేను వాడిన cavil అనే క్రియకు తప్పు లెన్నుతూ విమర్శించడమనే' అర్థమున్నదని, అది ఆ సందర్భానికి పొసగదని ఈ పాఠకుడు సూచించారు. ఇంగ్లీషు మాటలను నేను చాలా జాగ్రత్తగానే ఉపయోగిస్తాను. అయినా ఎంత శ్రద్ధ వహించినా ఆ విదేశీ భాష నాకు పూర్తిగా స్వాధీనం కాకపోవడం వల్ల ఇటువంటి తప్పులు వస్తూ వుంటాయి. ఆ మాటకు నిఘంటువులో ఉన్న అర్థం ఇంతకు ముందు నాకు తెలియదు. ఆ మాటను ఎక్కడో చదవడమో, వినడమో సంభవించి 'అభ్యంతరం చెప్పడం' అని దాని అర్థమని అనుకున్నాను. అప్రయత్నంగా నేను ఆ మాటను తప్పుగా ప్రయోగించినందుకు పాఠకునికి క్షమాపణ తెలిపాను.

– డా. నాగసూరి వేణుగోపాల్
m : 9440732392
e : venunagasuri@gmail.com

# ఉపాధ్యాయ దినోత్సవ ఔన్నత్యం

## సెప్టెంబర్ 5న టీచర్స్ డే

ప్రతి మనిషి చదువు చాలా అవసరం. మనిషి జీవించడానికి గాలి, నీరు, ఆహారం ఎంత అవసరమో విద్య కూడా అంతే ముఖ్యం. దేశం ప్రగతి బాటలో నడవడానికి, ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడ్డానికి విద్యే మూలం. అందుకే ఆ విద్యను అందించే గురువును ఎంత ప్రశంసించినా తక్కువే. విజ్ఞానాన్ని అందించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులను నింపేది ఉపాధ్యాయులే. డాక్టర్, ఇంజనీర్, రైటర్, సైంటిస్టు ఇలా ప్రతి రంగంలో ఉన్న ప్రముఖులందరూ ఒకప్పుడు ఓ గురువు అడుగుజాడల్లో నడిచినవాళ్లే. ఉపాధ్యాయులు కేవలం సబ్జెక్ట్ విషయాలే కాదు.. క్రమ శిక్షణ, విలువలు, నైతికత, మానవత్వం, ఆత్మవిశ్వాసాలను ఓనమాలతో పాటే నేర్పిస్తారు. అందుకే సమాజానికి అవసరమైన నాలుగు వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి కూడా ఒకటిగా నిలిచింది. రేపటి తరాన్ని, దేశ భవిష్యత్తును రూపొందించేది టీచర్లే. అటువంటి టీచర్ల కృషిని ఉపాధ్యాయ దినోత్సవం రోజున స్మరించుకోవడం విద్యార్థుల ప్రథమ కర్తవ్యం. అందుకే మన దేశంలో ప్రతి ఏటా సెప్టెంబర్ 5వ తేదీన అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవడం సంప్రదాయం అయింది.



టీచర్, ప్రొఫెసర్, లెక్చరర్, సార్, మాస్టర్, కోచ్, ట్రైనర్, పండిట్ ఎలా పిలిచినా ఒక విషయాన్ని నేర్పించిన వాళ్లు, బోధించే వాళ్లు గురువులవుతారు. అన్ని బంధాల్లోకంటే టీచర్, విద్యార్థి బంధం చాలా భిన్నమైనది. ఎందుకంటే ఇద్దరి మధ్య ఎటువంటి రక్త సంబంధం ఉండదు. పాఠశాలలోని తరగతి గదిలోనే వారి బంధం మొదలవుతుంది. ఒకప్పుడు గురువంటే విద్యార్థుల్లో భయం ఉండేది. భక్తి ఉండేది. ఇప్పుడు భయం స్థానంలో స్నేహం ఉంటుంది. ఒక టీచర్.. తన ప్రియమైన విద్యార్థితో ఫ్రెండ్‌లాగేనే వ్యవహరిస్తున్నాడు. చదువే కాదు.. ఆటలు, పాటలు కూడా నేర్పిస్తున్నారు. విద్యార్థులతో కలసి ఆడుతున్నారు, పాడుతున్నారు. టెక్ట్స్ బుక్స్‌లో సబ్జెక్ట్‌ని మెకానికల్‌గా కాకుండా అర్థమయ్యే విధంగా సింపుల్‌గా చెప్పడానికి ప్రయత్నిస్తున్నారు. విద్యార్థుల్లో ఉండే ప్రతిభను బయటకు తీస్తున్నారు. ఏ విద్యార్థికి ఏ విషయంలో టాలెంట్ ఉందో గుర్తిస్తున్నారు. చదువుతో పాటు తమకు నచ్చిన రంగాల్లో కూడా రాణించేలా ప్రోత్సహిస్తున్నారు. అందుకే కాలంతో పాటు గురు, శిష్యుల బంధం కూడా ట్రెండీగా మారింది. దీంతో విద్యార్థులు కూడా తమ ఉపాధ్యాయుల పట్ల అమితమైన ప్రేమను పెంచుకుంటున్నారు.

సాఫ్ట్‌వేర్ నుంచి సినిమా స్టార్ వరకూ ప్రతి ఒక్కరూ తమకు అక్షరాలు నేర్పించిన టీచర్లను మరువలేరు. వ్యక్తి ఎంత ఎదిగినా దానికి పునాది వేసేది కచ్చితంగా టీచర్లే. వారి ఇచ్చే అక్షర జ్ఞానం, వారందించే అవగాహన, లోతైన విశ్లేషణ, చెప్పే మాట, తిట్టే తిట్లు అన్ని విద్యార్థి మంచి కోసమే. ఉపాధ్యాయులు రెండు మొట్టికాయలు వేసినా, తిట్టినా, అలిగినా, మాట్లాడకపోయినా అందులో విద్యార్థి శ్రేయస్సు దాగి ఉంటుంది.

సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను స్మరించుకుంటూ సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటాం. ఉపాధ్యాయ దినోత్సం అనగానే విద్యార్థులకు మొదట గుర్తుకు రావాల్సిన వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఉపాధ్యాయ దినోత్సవం రోజున విద్యార్థులు కచ్చితంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి తెలుసుకోవాలి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యాపకుడు, దౌత్యవేత్త, మేధావి, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా దేశానికి సేవలందించిన వ్యక్తి. 1952 నుంచి 1962 మధ్య ఉపరాష్ట్రపతిగా, 1962 నుంచి 1967 వరకు రాష్ట్రపతిగా ఆయన పని చేశారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888వ సంవత్సరంలో తమిళనాడులోని ఓ మధ్యతరగతి కుటుంబంలో పుట్టారు. మద్రాస్ యూనివర్సిటీలో ఏంఏ (ఫిలాసఫీ) వరకు చదువుకున్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత భారతీయ తత్వశాస్త్రంపై అనేక రచనలు చేశారు. ఎన్నో వ్యాసాలు రాశారు. దాంతో ఆయనెంతో పేరు ప్రఖ్యాతులను సొంతం చేసుకున్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన సంవత్సరం 1947లో డాక్టర్ రాధాకృష్ణన్ UNESCOలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. అసాధారణ తెలివి తేటలు, క్రమ శిక్షణ, నిబద్ధతత కారణంగా ఆయన్ని ఎన్నో పదవులు వరించాయి. విద్యార్థుల కోసం, భవిష్యత్తు తరాల కోసం చాలా పాటుపడ్డారు. ఒక టీచర్‌గా సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. విద్యార్థులు ఆయనని అమితంగా అభిమానించారు.

– కె. సత్యప్రసన్న
e:desk.deccan@gmail.com

# సంపూర్ణ అక్షరాస్యత ఎప్పుడు?

## సెప్టెంబర్ 8న ఇంటర్నేషనల్ లిటరసీ డే

**1967** నుంచి ఇంటర్నేషన్ లిటరసీ డేని యునెస్కో ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 8న జరుపుకుంటారు. అక్షరాస్యత అనేది అందరికీ ప్రాథమిక మానవ హక్కు. ఇది ఇతర మానవ హక్కులు, స్వేచ్ఛ, ప్రపంచ పౌరసత్వానికి తలుపులు తెరుస్తుంది. అక్షరాస్యత సమానత్వం, వివక్ష లేని గౌరవం, చట్ట నియమం, సంఘీభావం, న్యాయం ఆధారంగా శాశ్వత శాంతి సంస్కృతిని పొందేందుకు పునాది. చదవడం, రాయడం ద్వారా వ్యక్తులను శక్తివంతం చేయడంలో ప్రపంచ రిమైండర్‌గా పనిచేస్తుంది.




ఇటీవల కాలంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నా.. విద్యా, ఉపాధి, వృద్ధి అవకాశాలకు దూరంగా ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల కొద్ది ప్రజలు ఉన్నారు. ప్రభుత్వాలు, సంస్థలు, సంఘాలు కలిసి అక్షరాస్యత అంతరాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరికీ ఉజ్వల భవిష్యత్తును అందించే దిశగా ఇంటర్నేషనల్ లిటరసీ డే ప్రోత్సహిస్తుంది.

ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు. ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కేరళ, ఢిల్లీ, ఉత్తారాఖండ్, హిమాచల్ లాంటి కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుండటం తప్ప మరోటి కాదు. బీహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు సగటు అక్షరాస్యతా శాతానికి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మొత్తం మీద ప్రపంచ నిరక్షరాస్యుల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే దేశంలో 90 శాతం అక్షరాస్యత సాధించాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు గడుస్తున్నా 78 శాతం అక్షరాస్యతనే సాధించగలిగాము. అందరూ చదివినప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతుంది.

2030 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని కేంద్రప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే విద్యా రంగంలో నెలకొన్న సవాళ్లతో పాటు 2019, 2020లో కరోనా మహమ్మారి కారణంగా ఈలక్ష్యానికి అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతున్నాయి. మరోవైపు ప్రజల్లో విద్యపై అవగాహన పెంచడానికి ఐక్యరాజ్యసమితి ప్రతీ ఏడాది సెప్టెంబర్ 8న అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. 1966 నుంచి విద్యపై విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రపంచ నిరక్షరాస్యుల్లో 34% మంది భారత్‌లోనే ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా కరోనా తర్వాత 2.4 కోట్ల మంది తిరిగి పాఠశాలల్లో చేరలేదు. వారిలో 1.1 కోట్ల మంది అమ్మాయిలున్నారు. కరోనా ప్రభావం, లాక్‌డౌన్లతో దేశంలో 15లక్షల స్కూళ్లు మూత పడ్డాయని, 24.7 కోట్ల విద్యార్థులు ఏడాది పాటు చదువుకి దూరమయ్యారని యునెస్కో వెల్లడించింది. తర్వాత కూడా 30%మంది విద్యార్థులు తిరిగి పాఠశాలల్లో చేరలేదని నివేదికలు వెల్లడిస్తున్నాయి. సంపూర్ణ అక్షరాస్యత మినహిస్తే.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అక్షరాస్యతలో భారత్ గణనీయమైన పురగోతి సాధించింది.

### థీమ్..

సెప్టెంబర్ 8న జరుపుకునే అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం 2025 యొక్క థీమ్ **"డిజిటల్ యుగంలో అక్షరాస్యతను ప్రోత్సహించడం."** పెరుగుతున్న డిజిటల్ ప్రపంచాన్ని నావిగేట్ చేయడానికి అవసరమైన నైపుణ్యాలతో వ్యక్తులను సన్నద్ధం చేయడం యొక్క ప్రాముఖ్యతను ఈ థీమ్ ప్రత్యేకంగా చెబుతుంది.

– దక్కన్‌న్యూస్
m : 9030 6262 88
e:desk.deccan@gmail.com



## భావితరాలకు బహుమానంగా

# బాల సాహిత్య పఠనా కార్యక్రమం

సిద్ధిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలోని అనంతసాగర్ ఉన్నత పాఠశాలలో ఆగస్టు 21, 2025న రెండు బాలల కథాపుస్తకాల ఆవిష్కరణ ఘనంగా జరిగింది. విద్యార్థులు స్వయంగా రచించిన "అనంతసాగర్ అక్షర కెరటాలు" పుస్తకాన్ని బాల చెలిమి, డెక్కన్ ల్యాండ్ సంపాదకులు మణికొండ వేదకుమార్ ఆవిష్కరించగా, ఏడవ తరగతి విద్యార్థి బి. విశ్వతేజ రచించిన "విశ్వతేజం" కథల పుస్తకాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆచార్యుడు డా. రఘు ఆవిష్కరించారు. ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేక చరిత్ర ఉంటుందని, దానిని భావితరాలకు అందించడానికి పుస్తకాల రూపంలో భద్రపరచడం ఎంతో అవసరమని వేదకుమార్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. చిన్న వయసులోనే విద్యార్థులు సాహిత్యాభిరుచి పెంపొందించుకోవడంతో పాటు తమ రచనల ద్వారా లోకాన్ని ఆకర్షించాలని సూచించారు. బాలల రచనలను ప్రచురించడంలో చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ ముందుకు వస్తుందని, ఉపాధ్యాయులు విద్యార్థులను పుస్తకాల పఠనానికి ప్రోత్సహించాలని చెప్పారు.

అనంతసాగర్ జిల్లా పరిషత్ పాఠశాల వేదికపై నాలుగు బాలచెలిమి గ్రంథాలయాలు ప్రారంభమయ్యాయి. ఈ గ్రంథాలయాలు అనంతసాగర్, కడవేరుగు, పోతారెడ్డిపేట, అనాజీపూర్ గ్రామాలలో స్థాపించబడ్డాయి.

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 100 బాలచెలిమి గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ సంస్థ పని చేస్తోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో 19 బాలచెలిమి గ్రంథాలయాలు స్థాపించబడ్డాయని, మిగతా గ్రంథాలయాలను కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని మణికొండ వేదకుమార్ తెలిపారు.

ఈ సందర్భంలో తెలంగాణ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన విద్యా ప్రణాళికలను వివరించారు. కేరళ ప్రభుత్వ నమూనాలో వచ్చే విద్యా సంవత్సరం నుండి పఠన కార్యక్రమాల్లో పాల్గొనే విద్యార్థులకు గ్రేస్ మార్కులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. 1 నుండి 4 తరగతుల వరకు వారానికి ఒక పీరియడ్‌ను ప్రత్యేకంగా పఠన కార్యక్రమాలకే కేటాయిస్తారు. 5 నుండి 12 తరగతివరకు విద్యార్థులు వార్తాపత్రికల పఠనం మరియు ఇతర సాహిత్య విన్యాసాల్లో పాల్గొనాల్సి ఉంటుంది. ఉపాధ్యాయులకు ప్రత్యేక హ్యాండ్బుక్‌లు, శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం తోపాటు, స్కూల్ కల్చరల్ ఫెస్టివల్స్‌లో పఠన విభాగాన్ని చేర్చే విషయంలో కూడా ప్రభుత్వం పరిశీలనలో ఉందని తెలిపారు.

డా. రఘు మాట్లాడుతూ చిన్న వయసులోనే కథలు రాయడం పిల్లల సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తుందని, ఆ కథలు వారి జీవన పయనంలో విలువైన దశలుగా నిలుస్తాయని అన్నారు.

ప్రధానోపాధ్యాయురాలు కోట జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ఖైతి దుర్గయ్య సంపాదకత్వంలో రూపొందిన పుస్తకాల ఆవిష్కరణ అనంతరం పాఠశాలలో బాల చెలిమి గ్రంథాలయం ప్రారంభించబడింది. ఈ గ్రంథాలయానికి 100 కంటే ఎక్కువ పుస్తకాలను బహుమతిగా అందజేసి సమృద్ధిని తీసుకువచ్చారు. బాల సాహితీవేత్తలు గరిపెల్లి అశోక్, కథల తాతయ్య రాజమౌళి, తోట మధుసూదన్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు, యువకులు, విద్యార్థులు, సాహిత్యప్రేమికులు ఈ కార్యక్రమంలో పాల్గొని బాల రచయితలకు అభినందనలు తెలిపారు.

– ఖైజర్ భాషా, m : 9030 6262 88
e: desk.deccan@gmail.com

# ఆంగ్లో, ఫ్రెంచి శైలి డాక్ ఘర్ అయిటిపాముల చరిత్ర

నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని గ్రామం అయిటిపాముల. 65నం. జాతీయ రహదారి మీద కనిపించే ఈ వూరి చరిత్రను చూడడానికి రమ్మని జర్నలిస్టు, నమస్తే తెలంగాణా దినపత్రిక కార్యాలయంలో పనిచేసే విక్రమ్ నన్ను అయిటిపాములకు తీసుకుని వెళ్ళాడు. పజ్జూరు నుంచి మా బృందసభ్యుడు రాగి మురళి వచ్చి మాతో కలిసాడు. ఈ గ్రామసందర్శనంలో మాతోపాటు అయిటిపాముల గ్రామస్తులు ఎంపిటీసి పబ్బు వేంకటేశ్వర్లు, లక్ష్మారెడ్డి, రిటైర్డ్ టీచర్, ఇటికాల సురేందర్, పసునూరి పృథ్వీరాజ్, కొప్పు సైదులు పాలుపంచుకున్నారు.

అయిటిపాముల వంటి పేరున్న గ్రామాలు చాలానే వున్నాయి. అయిటిపాముల, ఇనుపాముల, తాటిపాముల, ఎనుపాముల, కారుపాముల పేర్లున్న గ్రామాలున్నాయి. నకిరేకల్లులో పూర్వం కరోడ్గిరి వుండేది. ఇపుడాభవనం కాంప్లెక్స్ గా మార్చబడ్డది. నిజాంరాజ్యంలోనికి ప్రవేశించేవారు (ముఖ్యంగా బ్రిటిష్ వారు) తమ నాణేలను నిజాం నాణేలుగా ఇక్కడ మార్చుకునేవారు. దానిని ఆధారం చేసుకుని కొందరు ఇనుపాములను 'in'farmలగా, అయిటిపాములను 'out'farmలగా చెప్పిన వారి క్రియేటివిటీ గొప్పదే. ఈ గ్రామాల పేర్లు పూర్వమే శాసనాలలో చెప్పబడ్డాయి కనుక ఈ వివరణ తప్పు.

అయిటిపాముల గ్రామంలో పాత దేవాలయాల స్థానంలో కొత్తగుళ్ళు కడుతున్నారు. పాతగుడుల శిల్పాలు కొన్ని బయటపెట్టి వున్నాయి. దేవాలయాలు గోడలు, ఇతరాలు నేలలో పరిచినట్లున్నారు. పాతదేవాలయాల శిల్పాలలో కళ్యాణీ చాళుక్యుల శైలిలో వున్న ఆదిత్యుడు, 5పడగల నాగదేవతాశిల్పం, చతుర్భుజుడు, వెనక



ధ్వజస్తంభం

చేతులలో చక్రం, శంఖాలు, ముందు చేతులలో అక్షమాల, కమండలాలు ధరించి, మూడుతలలతో కనిపించిన ఈ విగ్రహం బ్రహ్మదేవునిది. బ్రహ్మదేవుని శిల్పాలు మనకు 9 నుంచి 12వ శతాబ్దాలలో అక్కడక్కడ కనిపిస్తాయి. ఈ శిల్పం శైలి కందూరుచోడుల శిల్పాలతో పోలివుంది. కనిపించిన రెండు పానవట్టాలలో ఒకటి రెండంచుల చిన్నపానవట్టం, రెండవది 5అంచుల పెద్దపానవట్టం ఇవి కూడా చాళుక్యులశైలివే. రెండువినాయకశిల్పాలున్నాయి. ఒకటి పెద్దది మోదకభక్షకుడు, అర్ధచంద్రాకార కిరీటం, పరశు వు, అంకుశం, విరిగిన దంతం, నాగ ఉదర బంధాలతో రాష్ట్రకూటశైలి అనిపిస్తున్నది. మరొక వినాయకవిగ్రహం అలంకృత కిరీటం, చెవులు కూడా తీర్చిదిద్దబడ్డాయి, ద్విభుజుడు, నాగోదర బంధం లేదు.పరశువు, అంకుశాలు లేవు. కుడిచేత విరిగిన దంతం, ఎడమచేయి విరిగి వుంది. ఇది జైనమా అని సందేహం.

రాష్ట్రకూటశైలిలో చెక్కిన అష్టభుజి మహిషాసురమర్దిని. కుడివైపు చేతులలో చక్రం, బాకు, ఖడ్గం, త్రిశూలాలు, ఎడమవైపు చేతులలో శంఖం, శూలం, డాలు, మహిషుని కొమ్ములున్నాయి. కుడివైపు సింహం, ఎడమవైపు మహిషరూపంలో మహిషాసురుడు చెక్కబడ్డారు. కరండమకుటం, పెద్దకుండలాలు, కంఠహారం, కుచబంధంతో కటివస్త్రం, కడియాలు ధరించివుంది. బ్రహ్మ విగ్రహంలో వున్నట్టు శంఖ, చక్రాలుండడం వల్ల ఈ శిల్పం బ్రహ్మశిల్పం కాలానికి చెందినదవుతుంది. శివాలయ ద్వారపాలకుడిగా ఎక్కడా భైరవరూపం కనిపించదు. తలమీద ఏకఛత్రంతో (ఛత్రం జైనశిల్పలక్షణం), జటలు, చెవులకు



కొత్త శివాలయం



సరాయి

పెద్దకుండలాలు, కంఠహారాలు, భుజకేయూరాలు, ఉదరబంధం, కటిహారాలు, కపాలజంధ్యం, నాగాభరణుడు, చతుర్భుజుడైన ఈ భైరవుడు ఢమరుకం, త్రిశూలం, ఖడ్గం, రక్తపాత్ర, ఖండిత శిరస్సులతో రూపంలో వీరభద్రుని వేషధారణ, ఎత్తుమడిమల పావుకోల్లు ధరించివున్నాడు. నగ్నమైన కటిభాగం, జానువులపై నాగబంధం, కుడివైపున నగ్నంగా కూర్చునివున్న లజ్జాగౌరిని పోలిన స్త్రీమూర్తి, ఎడమవైపు తలపై రుద్రాక్షమాలచుట్టి, దండకడియాలు, చేతికి, కాళ్ళకు కడియాలు, ఎడమవైపునుంచి పట్టీతో వేలాడిన డోలుతో పురుషమూర్తి వున్నారు. ఇంతవరకు ఎక్కడా కనిపించని ఈ విగ్రహం శైవకాలాముఖులదై వుంటుంది. గుడికి దక్షిణంగా నిలబెట్టివున్న ధ్వజస్తంభం. నలుపలకల ఈ స్తంభంమీద ఎన్నో శిల్పాలు నాలుగుదిక్కుల చెక్కివున్నాయి. తూర్పు దిక్కున షణ్ముఖుడు, పైన సూర్యచంద్రులు, పైన గజలక్ష్మి, పైన హనుమంతుడు, పైన కచ్ఛపం, లగుడధారి, పైన నంది వున్నాయి. దక్షిణం దిక్కున శృంగారభంగిమ, పైన శిల్పాలు చెదిరి పోయాయి. ఉత్తరంవైపున ద్విభుజుడైన దండం ధరించిన ద్వారపాలకుడున్నాడు.



వినాయకుడు

గ్రామంలో పాటిమీద, ఆర్జాలబాయి దగ్గర విరిగిన నంది, తలలేని చాముండి, పొట్టభాగం కనిపిస్తున్న వినాయకుడు, పోతరాజుగా పిలుస్తున్న రాయి, నేలలో కూరుకున్న మరొక విగ్రహం కనిపించాయి. దానిని పైకి లేపి చూస్తే చతుర్భుజియైన దేవతకు వెనక కుడిచేతిలో పాశం, ముందు ఎడమచేతిలో పుస్తకం వున్నాయి ముఖం దెబ్బతిన్నది. ఏడురాళ్ళ కమ్మలు, కంఠహారాలు, భుజభూషణాలు, పద్మంపై పద్మాసనంలో కూర్చుని వుంది అర్ధనగ్నదేవత. ఈ దేవత సరస్వతి. 13వ శతాబ్దశిల్పశైలిలో వుంది.

గ్రామంలో కుతుబ్షాహీలనాటి మసీదుంది. మసీదు గేటుమీద ఇంగ్లీష్ అక్షరాలలో 'మస్జిద్-ఎ-సరాయె మిరాయెం' అనివుంది. ఈ మసీదు ఎకరం కంటే పెద్దస్థలంలో విస్తరించి, దీర్ఘ చతురస్రాకారంలో వుంది. ఈ మసీదుకు రెండు మీనార్లున్నాయి. కనుక ఇది షియాల ప్రార్థనాస్థలం. మసీదు ప్రాంగణంలో రెండువైపుల పదికన్నా ఎక్కువ గదులున్నాయి. పూర్వం ఈ గ్రామానికి వచ్చిన ముస్లింలు గుర్రాలను కట్టేసుకోవడానికి, తాత్కాలికంగా వుండి పోవడానికి సత్రంవలె వుండేది. రాళ్ళతో కట్టిన గోడలతో చిన్నచేదబావి వుంది. ద్వారంలో రెండువైపుల కూర్చొనే అరుగులు, కోటద్వారాల వద్ద వుండే విధంగా వున్నాయి.



మ్యూజికల్ స్టోన్స్



చాళుక్యశైలి పానవట్టం



శృంగారశిల్పం


గణపతి


సరస్వతి


బ్రహ్మ


సూర్యుడు

పరడ గ్రామంలో కళ్యాణీ చాళుక్యచక్రవర్తి జగదేకమల్లుని కాలంలో, క్రీ.శ. 1143లో ఉదయనచోడుడు శాసనం వేయించాడు. ఈ శాసనంలో ఉదయనచోడుడు కరణం బమ్మదేవునికి కందూరు 1100లోని బోదిలేడు 70 నెమ్మాని ప్రభుత్వాన్ని అష్టభోగస్వామ్యంగా కరణబ్రహ్మదేవునికి దానమిచ్చాడు. కరణం బమ్మదేవుడు అందునుంచి తంద్రిపేరన మల్లసముద్రం తవ్వించాడు. భూమిని దానమిచ్చాడు. మల్లికార్జున దేవునికి, కేశవదేవరకు అంగరంగ భోగాలకు దానాలు చేసాడు. 20మంది బ్రాహ్మణులకు తగునన్ని దానాలు యిచ్చాడు.

ప్రస్తుతం అయిటిపాములలోవున్న బమ్మదేవర చెరువు ఈయన పేరుమీద ఎవరైనా తవ్వించి వుండవచ్చు నేమో. పరడలో మల్లికార్జునుని గుడి, నకిరేకల్లులో నకరేశ్వరాలయం, ఇనుపాములలో శివాలయం, ఒల్లాలలో కేశవదేవరాలయం, చందుపట్లలో శైవ,వైష్ణవ దేవాలయాలున్నాయి. వీటి మధ్యన వున్న అయిటిపాములలో 18వ శతాబ్దపు చిన్న శాసనశకలం దొరికింది. ఆ శాసనంలో 'వికృతి సంవత్సర ఫాల్గుణ శుద్ధ... శనివారం నాడు విడము డాల ఆ...' అని వుంది. లిపిని బట్టి 18వ శతాబ్దం నాటిదని నిర్ణయించారు. (నల్గొండ జిల్లా శాసనసంపుటి-1,పేజి నం.365, శాసనం సం.162) కందూరుచోడుల పాలనాకాలంనాటి శాసనకాలం దొరికివుంటే అయిటిపాముల చరిత్రలో ఒక పేజీ పెరిగివుండేది.

ఊరి బయట బండమీద సహజంగా ఏర్పడ్డ రాతిగుంటలు రెండు కలిసి ఎడమపాదం గుర్తు అనిపించేచోట ప్రజలు పూజిస్తున్న ఆనవాళ్ళున్నాయి. ఎదురుగా నీటిజల పుట్టిన చోట కుండం కొట్టినట్టున్నారు. అదొక తీర్థమైనది.

బమ్మదేవర చెరువుకు తూర్పున వదులసంఖ్యలో పెదరాతియుగపు సమాధులున్నాయి. వాటిలో కొన్ని తవ్వినవి, లోపలినుంచి మూతరాయి తొలగించినవి, బంతిరాళ్ళతో రాతికుప్పల సమాధులున్నాయి. ఒకటి, రెండు వడిసెలరాళ్ళు ఈ ప్రదేశంలో దొరికాయి. చెరువులో మునిగి మరికొన్ని సమాధులున్నాయని గ్రామస్తులు చెప్పారు.


పురామానవుని జీవనసంస్కృతి ఆధారాలు, మధ్యయుగాల దేవాలయాలు, శిల్పాలు, మసీదు, స్థానికపాఠశాలలో ఆంగ్లో, ఫ్రెంచి శైలి డాక్ ఘర్ (రహదారిబంగ్లా) అయిటిపాముల చరిత్రను తెలంగాణా చరిత్రలో పదిలపరుస్తున్నాయి.

ఊరిబయట ఏనెగుట్టల్లో మోగేరాళ్ళున్నాయి. వీటిని Singing Rocks అంటారు. ఎక్కువమట్టుకు ఏనెగుట్టల్లోని రాళ్ళల్లో చేతితో తట్టినా, రాయితో కొట్టినా ఖన్ ఖనమంటు శబ్దాలొస్తాయి. ఆ రాళ్ళస్వభావం కారణంగా, అవి ఏర్పడినపుడు లోపల ఉన్న ఖాళీస్థలాలు, కొంత లోహఖనిజాలుండడం మూలంగా ధ్వనులు పుడతాయని పరిశోధకులు అభిప్రాయం. సైమాటిక్స్ అంటారు.

– శ్రీరామోజు హరగోపాల్,
m : 99494 98698
e: akshara25@gmail.com


హనుమాండ్లు


మహిషాసురమర్ధిని


నాగశిల


నాగవీరుడు


భైరవుడు



# ఓజోన్ పొరను రక్షించుకుందాం

## సెప్టెంబర్ 16న ఓజోన్ పొర పరిరక్షణ అంతర్జాతీయ దినోత్సవం

ఓజోన్ పొర, వాయువు యొక్క పెళుసుగా ఉండే కవచం. సూర్యుని కిరణాల హానికరమైన భాగం నుండి భూమిని రక్షిస్తుంది. తద్వారా గ్రహం మీద జీవితాన్ని సంరక్షించడంలో సహాయపడుతుంది.

ఓజోన్ క్షీణత పదార్థాల నియంత్రిత ఉపయోగాల యొక్క దశలవారీ, సంబంధిత తగ్గింపులు ఓజోన్ పొరను దీని కోసం భవిష్యత్ తరాలకు రక్షించడంలో సహాయపడటమే కాకుండా, వాతావరణ మార్పులను పరిష్కరించడానికి ప్రపంచ ప్రయత్నాలకు గణనీయంగా దోహద పడ్డాయి. అంతేకాకుండా, ఇది హానికరమైన అతినీలలోహిత వికిరణాన్ని భూమికి చేరకుండా పరిమితం చేయడం ద్వారా మానవ ఆరోగ్యం, పర్యావరణ వ్యవస్థలను రక్షించింది.



### మాంట్రియల్ ప్రోటోకాల్

మాంట్రియల్ ప్రోటోకాల్ ఓజోన్ పొరను రక్షించడానికి ప్రపంచ ఒప్పందంగా జీవితాన్ని ప్రారంభించింది. ఇది ఇప్పటి వరకు అత్యంత విజయవంతమైన పర్యావరణ ఒప్పందాలలో ఒకటిగా నిలిచింది. ఓజోన్-క్షీణించే పదార్థాలను దశలవారీగా తొలగించడానికి ఐక్య ప్రపంచ ప్రయత్నం అంటే నేడు, ఓజోన్ పొరలో రంధ్రం నయం అవుతోంది. తద్వారా మానవ ఆరోగ్యం, ఆర్థిక వ్యవస్థలు. పర్యావరణ వ్యవస్థలను కాపాడుతుంది. కానీ, ఈ సంవత్సరం ప్రపంచ ఓజోన్ దినోత్సవం హైలైట్ చేయడానికి ప్రయత్నిస్తున్నందున, మాంట్రియల్ ప్రోటోకాల్ చాలా ఎక్కువ చేస్తుంది. వాతావరణ మార్పులను మందగించడం. ఆహార భద్రతకు దోహదపడే శీతలీకరణ రంగంలో శక్తి సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడటం వంటివి.

**నేపథ్యం:** సాధారణంగా ఉపయోగించే అనేక రసాయనాలు ఓజోన్ పొరకు విపరీతమైన హాని కలిగిస్తున్నట్లు కనుగొనబడింది. హాలోకార్బన్లు, రసాయనాలు, ఇందులో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కార్బన్ పరమాణువులు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ హాలోజన్ పరమాణువులతో (ఫ్లోరిన్, క్లోరిన్, బ్రోమిన్ లేదా అయోడిన్) అనుసంధానించబడి ఉంటాయి. బ్రోమిన్ కలిగి ఉన్న హాలోకార్బన్లు సాధారణంగా క్లోరిన్ కలిగి ఉన్న వాటి కంటే చాలా ఎక్కువ ఓజోన్-క్షీణించే సామర్థ్యాన్ని (ODP) కలిగి ఉంటాయి. ఓజోన్ క్షీణతకు చాలా క్లోరిన్ మరియు బ్రోమిన్‌లను అందించిన మానవ నిర్మిత రసాయనాలు మిథైల్ బ్రోమైడ్, మిథైల్ క్లోరోఫామ్, కార్బన్ టెట్రాక్లోరైడ్ మరియు హాలోన్స్, క్లోరోఫ్లోరో కార్బన్లు (CFCలు) మరియు హైడ్రోక్లోరోఫ్లోరో కార్బన్లు (HCFCలు) అని పిలువబడే రసాయనాల కుటుంబాలు.

### ఓజోన్ పొర రక్షణ కోసం వియన్నా కన్వెన్షన్

ఓజోన్ పొర క్షీణత యొక్క శాస్త్రీయ నిర్ధారణ ఓజోన్ పొరను రక్షించడానికి చర్య తీసుకోవడానికి సహకారం కోసం ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి అంతర్జాతీయ సమాజాన్ని ప్రేరేపించింది. 22 మార్చి 1985న 28 దేశాలు ఆమోదించి, సంతకం చేసిన ఓజోన్ పొర రక్షణ కోసం వియన్నా కన్వెన్షన్‌లో ఇది అధికారికంగా రూపొందించబడింది. సెప్టెంబర్ 1987లో, ఓజోన్ పొరను క్షీణింపజేసే పదార్థాలపై మాంట్రియల్ ప్రోటోకాల్ ముసాయిదా రూపకల్పనకు దారితీసింది.

– కట్టా ప్రభాకర్
m : 8106721111
e: akumarkatta@gmail.com



# కాకతీయుల కాలం నాటి
# శృంగార బావి రహస్యం!

కాకతీయ రాజులు వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. రాజ్యం సుభిక్షంగా ఉన్నప్పుడే రాజ్య ప్రజలు బాగుంటారని ఆశించి రాజ్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. కాకతీయ సామ్రాజ్యం అనగానే మొట్టమొదటిగా గుర్తుకొచ్చేది కాకతీయుల కాలం నాటి వాస్తు శిల్ప కళా వైభవం. ఆ వైభవానికి ప్రతీకగా ఎన్నో దేవాలయాలు ప్రత్యేకమైన కట్టడాలు విరాజిల్లుతున్నాయి.

క్రీస్తు శకం తొమ్మిదవ శతాబ్దం రాష్ట్ర కూటులకు సామంతులుగా ఉన్న కాకతీయులు ఆంధ్రదేశమంతటిని ఏకతాటిపై తీసుకొచ్చి శాతవాహనుల తరువాత పరిపాలించిన హైందవ రాజ్య వంశం కాకతీయులు. కాకతీయుల కాలంలోనే ఆంధ్ర త్రిలింగ అన్న పదాలు సమానార్థకాలై దేశపరంగా జాతి పరంగా ప్రసిద్ధి చెందాయి. త్రిలింగ అన్న పదం కాలక్రమేణా తెనుగుగా మారిపోయింది.

వీరికి "ఆంధ్రదేశాధీశ్వర" అనే బిరుదు కూడా ఉంది వీరి రాజధాని నేటి ఓరుగల్లు ప్రాంతం. కాకతీయుల కాలంలో వ్యవసాయానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చి. అనేకమైన చెరువులు తవ్వించి రాజ్య సుభిక్షానికి కారణమై ఇప్పటివరకు కూడా ఆ చెరువులు బావులు ఉపయోగపడుతున్నాయి. తాగునీటి సాగునీటి అవసరాలను తీరుస్తున్నాయి.

అందులోనే భాగంగా ఓరుగల్లు ప్రాంతానికి దగ్గరలో ఉన్న నేటి శివానగర్ ప్రాంతంలో బయటికి వచ్చిన మెట్ల బావి. ఈ బావిని శృంగార భావి అని కూడా అంటారు. ఈ బావి మూడు అంతస్తులలో నిర్మించారు రాణి రుద్రమదేవితో సహా రాజులు రాణులు స్థానం ఆచరించేవారు అని స్థానికులు చెప్తున్నారు. శృంగార భావిలో నుండి నేరుగా వేయి స్తంభాల గుడికి ఒక సొరంగ మార్గం ఉందని చెబుతున్నారు. కాకతీయులు 365 బావులను తవ్వించారని అందులో ఈ అంతస్తుల బావి ఒకటి. మూడంతస్తులుగా ఉన్న ఈ బావిలో శత్రువులు గనక ప్రవేశిస్తే కింది అంతస్తులో ఉన్న బటులు నీటిలో కనిపించే ముఖ ప్రతిబింబం ద్వారా మీది అంతస్తులో ఉండే వారిని హతం చేసేవారని పలువురి మాటలు, మొదటి అంతస్తులో తొమ్మిది పిల్లర్లు, రెండవ అంతస్తులు నాలుగు పిల్లర్లు, మూడో అంతస్తులో రెండు పిల్లర్లతో నిర్మాణం జరిగింది..!

ఈ బావి పరిసర ప్రాంతాల్లో నివసించేవారు దీన్ని మెట్ల బావి అనే కాకుండా పెద్ద కోనేరు. పద్నాలుగు మోటల బావి, దిగుడుబావి, స్నానాలబావి, అంతస్తుల బావి, చంద్రకళ బావి,





మిల్లుల బావి ఇలా రకరకాల పేర్లతో పిలుస్తున్నారు.

దేవాలయాలే కాదు బావులను కూడా అద్భుతమైన శిల్పాలంకరణతో తీర్చిదిద్దిన ఘనత కాకతీయులది. మెట్ల బావిని పరిశీలిస్తే మనకు ఆ విషయం అవగతమవుతుంది. రెండు అంతస్తులుగా ఉన్న ఈ బావి నిర్మాణ శైలిని పరిశీలిస్తే ఆశ్చర్యం కలుగక మానదు. చతురస్రాకారంలో ఉన్న ఈ బావికి దక్షిణం నుంచి 1.8 మీటర్ల వెడల్పుతో ఉన్న మార్గం గుండా కిందికి పది మెట్లు దిగితే మొదటి అంతస్తు వస్తుంది. మొదటి అంతస్తు వద్ద మెట్లకు ఇరువైపులా ఉన్న ద్వారాల్లో దేనినుంచైనా 7,95 మీటర్లు ముందుకు వెళ్లితే బావి కనిపిస్తుంది. 1.84 మీటర్ల ఎత్తుతో తూర్పు-పశ్చిమ దిశలో 14 స్తంభాలు, ఉత్తర-దక్షిణ దిశలో 20 స్తంభాలు ఉండి పై అంతస్తును మోస్తున్నాయి. అలాగే మొదటి అంతస్తు చుట్టూ 2.5 మీటర్ల వెడల్పుతో ఒక వైపు స్తంభాలు ఉంటే మరో వైపు గోడ ఉంది. ఈ మొత్తం కట్టడం పైభాగాన 14 మీటర్ల వెడల్పు కలిగి ఉంటే, మొదటి అంతస్తుకు వెళ్లాక 18 మీటర్ల వెడల్పు కలిగి ఉంది. అలాగే అక్కడి నుంచి మరో 20 మెట్లు కిందికి వెళ్తే రెండవ అంతస్తు వస్తుంది. అక్కడ నాలుగు స్తంభాలతో చిన్నపాటి మండపం ఉంది.

మొదటి అంతస్తులోని గోడకు నర్తకీమణుల శిల్పాలున్న నల్లరాతి ఫలకం ఉంది. అలాగే మరో చోట 11 శిల్పాలున్న రాతి ఫలకం ఉంది. ఈ బావి మొదటి అంతస్తులో పడమర వైపున ఉన్న మంటపం స్తంభాలలో ఒక స్తంభం మీద తెలుగులో ఒక లఘుశాసనం, దక్షిణం వైపున ఉన్న మరొక స్తంభం మీద హిందీలో మరొక లఘుశాసనం ఉన్నాయి.

తెలుగులో గల లఘుశాసనంలో 'మిరాసి' అనే పదము రాసి ఉంది. కాకతీయుల అనంతరం కుతుబ్ షాహీల పరిపాలనలో 'మిరాసీదారుల' వ్యవస్థ ఏర్పడింది. ఒక మిరాసీదారుని నీరుపోలానికి సాగు నీటిని అందించిన బావి ఇది. రెండో లఘు శాసనంలో దేవనాగరి లిపిలో 'మూలదానజీ' అన్న పేరు కనబడుతోంది. ఈ రెండు శాసనాలు ఈ మెట్ల బావి గురించిన వివరాలు తెలుసుకోవడానికి దొరికిన లిఖిత ఆధారాలు కాగా, ఇతర ఆధారాలు బావిలో పలు చోట్లున్న కొన్ని శిథిల శిల్పాలు ఉన్నాయి కళ్యాణీ చాళుక్యుల, కాకతీయుల మధ్యకాలంలో నిర్మితమైన దేవాలయాలకు చెంది". అపూర్వ శిల్పాల శిధిలాలు ఉన్నాయి. బావి నిర్మాణంలో ఒకచోట ద్వారస్తంభం, మరోచోటు మంటపంలో పైకప్పులో ఉంచే అష్టకోణయంత్రాల రాతిబిళ్ళలు, ఇంకొకచోట మకడా తోరణాలలో శివుడి అనుచరగణాలు, మదనికల శిల్పాలను ఉపయోగించారు..!

**ముగింపు:** కాకతీయుల కాలంలో చరిత్ర పుటమిలో దాగి ఉన్న సంపద. కాకతీయులు నిర్మించిన అనేకమైన దేవాలయాలు అనేక రకాల శిల్పాలు ఈ తరానికి కూడా చూడడానికి ఎంతగానో ప్రీతికరంగా ఉన్నాయి! ఢిల్లీ సుల్తానుల దురాక్రమణాల వలన కాకతీయులు నిర్మించిన ఎన్నో కళ వైభవాలు దెబ్బతిన్నాయి. ఇప్పటికి కూడా చూడడానికి పాలంపేటలోని రామప్ప దేవాలయం, హనుమకొండ ప్రాంతంలోని వేయి స్తంభాల దేవాలయం, మిడిల్ ఫోర్ట్‌లో ఉన్న చెముని గుడి ఆలయం ఇంకా ఇవి నేటి తరానికి కనులవిందుగా ఉన్నాయి.

ఆ బావిని నేను నేరుగా వెళ్లి చూస్తే అది ఒక మహా అద్భుతం. ఈ తరం వారు అలాంటి కట్టడాలను నిర్మించాలి అంటే ఊహాజనితం అని చెప్పవచ్చు. అందులో ఒక్కసారి వెళ్తే మళ్లీ మళ్లీ చూడాలనిపించే అద్భుతమైన శిల్పాలు, స్తంభాలు, బావిలోకి దిగడానికి సుందరమైన మెట్లు, దాని చుట్టూ తిరుగుతుంటే వివిధ రకములైన పుష్పాల ఆకారంలో కలిగిన శిల్పాలు, దాని చుట్టూ నాట్యం వేస్తూ వాయిద్యాలు వాయిస్తున్న నృత్యకారులు కనిపిస్తారు. సృష్టికర్త మహా శివుని విగ్రహం నంది విగ్రహం కనిపిస్తాయి. చారిత్రక ప్రదేశంగా విరాజిల్లుతుంది.

–ఆమంచ లోకేష్, m : 6304006470
e: lokeshamacha@gmail.com






# 'ఎన్.గోపి జలగీతం కావ్యం' సుస్థిరాభివృద్ధి లక్ష్యాల పర్యావరణ దృక్పథం

The earth provides enough to satisfy every man's needs, but not every man's greed' -Gandhi

**వ్యాససంగ్రహణం**

వాతావరణ మార్పుల ప్రభావంతో నీటి కొరత ప్రపంచ వ్యాప్తంగా తీవ్రమవుతోంది. తాగునీటి కరవు, నీటి అసమాన పంపిణీ, దానికి తోడు నీటి కాలుష్యం వల్ల పేద ప్రజలు, దేశాలు తీవ్రంగా బాధపడుతున్నాయి. వర్షపు నీరు నిల్వ చేయడం, నదుల సంరక్షణ, నీటి పునర్వినియోగం వంటి చర్యలు తీసుకోవడం అత్యవసరం. తెలుగు సాహిత్యంలో ప్రకృతి కవిత్వానికి, పర్యావరణ స్పృహకీ విశిష్టమైన స్థానముంది. ఆ విభాగంలో డా.ఎన్.గోపి రాసిన జలగీతం ఒక ప్రత్యేకమైన ప్రయోజనాత్మకమైన దీర్ఘకావ్యం. ఈ కావ్యం జలాన్ని కేవలం సహజ వనరుగా మాత్రమే కాకుండా, జీవనాధారమైన శక్తిగా, తాత్విక చింతనల ప్రతీకగా, పర్యావరణ పరిరక్షణ పిలుపుగా నిలుస్తుంది. నీరు - ఆది మూలం, జీవన చక్రం, ఆధ్యాత్మికత, మానవ సమాజంలో దాని అన్వయాలు, ఆధునిక పర్యావరణ సంక్షోభాలు - అన్నీ ఈ కావ్యంలో గోపిగారు ప్రతిఫలింపజేశారు. ఈ వ్యాసంలో జలగీతంలోని వచన శైలి, రూపకాలు, కవితాత్మక విస్తరణల కంటే కూడా పర్యావరణ తాత్విక దృక్పథానికి ప్రాధాన్యమిస్తూ చర్చ సాగింది.




**ఉద్దేశాలు**

- జలగీతంలో జలప్రతీక విశ్లేషణ.
- పర్యావరణ తాత్త్వికతను కవిత్వంలో గోపి ఎలా ప్రతిబింబించారు అన్నది అధ్యయనం చేయడం.
- గోపి వచన శైలి ప్రత్యేకతలు గుర్తించడం.
- జలగీతం ద్వారా ఆధునిక పర్యావరణ చైతన్యాన్ని విశ్లేషించడం.
- తెలుగు సాహిత్యంలో ప్రకృతి కవిత్వానికి జలగీతం చేసిన కృషిని గుర్తించడం.

ప్రపంచవ్యాప్తంగా వస్తున్న పర్యావరణ మార్పులు మానవ సమాజానికి కొత్త సవాళ్లను విసురుతున్నాయి. ముఖ్యంగా నీటి సమస్య ప్రస్తుతం ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న అతి పెద్ద సంక్షోభంగా మారింది. వాతావరణ మార్పుల ప్రభావంతో వర్షపాతం అనిశ్చితంగా మారడం, మంచుకొండల కరుగుదల వేగవంతం కావడం, భూగర్భజలాల అధిక వినియోగం, పరిశ్రమల వల్ల నీటి కాలుష్యం పెరగడం వంటి అంశాలు కలిసివచ్చి ఈ సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. తాగునీటి కొరత, సాగు నీటి సంక్షోభం, పరిశ్రమలకు కావాల్సిన నీటి వనరులు ప్రపంచ ఆర్థికవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. దీనికి తోడు నీటి అసమాన పంపిణీ కారణంగా పేద, వెనుకబడిన వర్గాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆఫ్రికా, ఆసియా ఖండాలలోని అనేక దేశాలలో నీటి కోసం జరుగుతున్న పోరాటాలు, ఉద్యమాలు మానవ హక్కుల సమస్యలుగా మారాయి. నీటి వనరుల కోసం పోటీ పెరగడం వల్ల పొరుగు దేశాల మధ్య విభేదాలు ఉధృతమై యుద్ధ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. వర్షపు నీరు నిల్వచేయడం, నదుల సంరక్షణ, వ్యర్థ జలాల పునర్వినియోగం వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం అత్యంత కీలకంగా మారింది. ఈ విషయాలపై స్థానిక స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి ఒప్పందాల వరకు 'నీరు మన భవిష్యత్తు' అనే అంశంపై మేధోమధనం విస్తృతంగా సాగుతున్నది.

తెలుగు సాహిత్యంలో ప్రకృతి వర్ణన, పర్యావరణ చైతన్యం అనేవి ఎన్నో రూపాలలో ప్రతిఫలించాయి. ప్రాచీన కావ్యాలలో పర్వతాలు, నదులు, అడవులు, వర్షాలు కవుల మనస్సులో కేవలం అలంకారభూతాలు కాదు, జీవన సంబంధిత మూలాధారాలుగా నిలిచాయి. ఆధునిక యుగంలో సాంకేతిక నాగరికత వల్ల పర్యావరణ సంక్షోభం మరింత ఎక్కువైందని మనం గ్రహిస్తున్నాం. ఈ నేపథ్యంలో ప్రముఖ కవి డా.ఎన్.గోపి రచించిన 'జలగీతం' దీర్ఘకావ్యం చారిత్రాత్మకమైన బాధ్యతను తలకెత్తుకుంది. ఈ కావ్యం కేవలం జల స్తోత్రం మాత్రమే కాదు, పర్యావరణ-సామాజిక తాత్త్వికతకు ప్రతిబింబం. ఎన్.గోపి జలగీతంలో నీటి పుట్టుకనుంచి నాగరికతల నిర్మాణం వరకు, సహజ వనరుల సద్వినియోగం నుంచి దుర్వినియోగం వరకు, ప్రకృతి వైపరీత్యాలనుంచి మానవ బాధ్యతల వరకు విస్తృతంగా ఆవేదనాస్వరంతో కవితాత్మకంగా చర్చించారు. నీరు అనే ఒకే ఒక అంశాన్ని ఆధారంగా చేసుకుని, దాని రూపాంతరాలు, జీవనంలోనూ, సాహిత్యంలోనూ, ప్రాపంచిక మనుగడలోనూ ఉన్న ప్రాధాన్యతను కవి ఆవిష్కరించడం ఈ కావ్యం ప్రత్యేకత.

2030 నాటికి సాధించవలసిన సుస్థిరాభివృద్ధి కోసం ఐక్యరాజ్య సమితి 2015లో ఒక అజెండా సిద్ధం చేసుకుంది. దీనిలో 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలున్నాయి (Sustainable Development Goals - SDGs). వీటిలో ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన 6వ లక్ష్యం 'శుభ్రమైన నీరు మరియు పారిశుద్ధ్యం' (Clean Water and Sanitation) అందరికీ అందుబాటులో ఉండాలని స్పష్టంగా పేర్కొంది. అయితే దీనికి తోడు మిగిలిన అన్ని లక్ష్యాలు కూడా నీటి అవసరాలతోనే ముడిపడి ఉన్నాయన్నది నిజం. ఉదాహరణకు, పేదరిక నిర్మూలన (SDG-1) నీటి సమాన పంపిణీ లేకుండా సాధ్యం కాదు. ఆకలి లేని ప్రపంచం (SDG-2) వ్యవసాయ ఉత్పత్తి పెంపు కోసం నీటిపై ఆధారపడుతుంది. ఆరోగ్యకర జీవనం (SDG-3) పరిశుభ్రమైన నీరు, పారిశుద్ధ్యం లేని స్థితిలో అసాధ్యం. అదేవిధంగా పరిశ్రమలలో ఆవిష్కరణలు (SDG-9), వాతావరణ మార్పులపై చర్యలు (SDG-13), భూమి మరియు నీటి పర్యావరణ పరిరక్షణ (SDG-14, SDG-15) అన్నీ నీటి సంరక్షణకు సంబంధించి ఉంటాయి. అంటే నీటి వనరుల సంరక్షణ ఒకే లక్ష్యం సాధనగా కాకుండా అన్ని లక్ష్యాలకు పునాది వంటిది. అందువల్ల నీటిని భవిష్యత్తు తరాల కోసం సంరక్షించడం, సమర్థంగా వినియోగించడం, సమానంగా పంచడం ప్రపంచ దేశాల అత్యంత ప్రాధాన్యకరమైన బాధ్యతగా నిలుస్తోంది. కాబట్టి నీటి వనరులను సంరక్షించడం కేవలం 6వ లక్ష్యాన్ని సాధించడమే కాకుండా మిగిలిన అన్ని సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు పునాదిగా నిలుస్తుంది. ఈ వ్యాసంలో కవి నీటిని ఎలా తత్త్వస్వరూపంగా, జీవనాధారంగా, పర్యావరణ సమస్యల కేంద్రంగా చూపించారో విశ్లేషిస్తూ, ఆ సందేశాన్ని సుస్థిరాభివృద్ధి లక్ష్యాల (Sustainable Development Goals - SDGs) పర్యావరణ దృక్పథంతో అనుసంధానించుదాం.

కావ్య ప్రారంభంలోనే కవి నీటిని మూలతత్వంగా, విశ్వసృష్టికి ఆది మూలాధారంగా ప్రతిష్ఠించారు. మూడు పరమాణువుల ముత్యమై భూమి ఒడిలో పడిన నీరు జీవనానికి పునాది అయిందని చెప్పడం ద్వారా, శాస్త్రీయ సత్యాన్ని కవితాత్మక భాషలో ఆవిష్కరించారు. భూగోళమనే పదంలో 'భూమి' ఆధిపత్యం పెరిగింది కానీ అసలు జీవాన్ని నిలబెట్టింది నీరే అనే కవి వ్యంగ్యం, మనిషి అహంకారానికి చెంపపెట్టు. ఇది SDG-6 (Clean Water and Sanitation) లక్ష్యానికి ముడిపడిన ఆలోచన. ఎందుకంటే నీరు లేకుండా జీవం అసాధ్యంబీ కానీ మనిషి నీటి అసలైన ఆధిపత్యాన్ని విస్మరిస్తూ వస్తున్నాడు. విశ్వ మూలాధారమైన నీటి ఆది ప్రయాణం ఆకాశంలో మొదలై భూమి వరకు కొనసాగుతుంది.

*'ఆకాశంలో వున్నప్పుడు నీటికి హద్దులు లేవు*
*మేఘాల చూపుల్లో ప్రాంతాల నిర్దేశం లేదు.' (జల గీతం)*

నీటి ఆకాశగమనాన్ని, సరిహద్దుల లేని విశాలతను కవి చూపుతున్నారు. భూమిమీదికి వర్షరూపంలో చేరిన తర్వాత నీరు నదులుగా, చెరువులుగా, సముద్రాలుగా మారే స్థితి ద్వారా నీరు శాశ్వతమైనా దాని రూపాలు భిన్నంగా ఉంటాయి అంటూ కవి నీటి వైవిధ్య అవతారాలను గుర్తించమంటున్నాడు.

జలం, సముద్రం, మేఘం, పర్వతం, సూర్యుడు, చంద్రుడు – ఇవన్నీ ఒక సహజ చక్రంలో అనుసంధానమై ఉన్నాయని కవి సజీవ రూపకాలతో చెప్పారు. సముద్రాన్ని సహనమూర్తిగా, మేఘాలను సముద్రపు పిల్లలుగా, పర్వతాలను వాటి తలపాగా వంటి అలంకారంగా చిత్రించడం ద్వారా కవి ప్రకృతి సంబంధాలను మనిషి –కుటుంబ సంబంధాలతో పోల్చారు. ఈ ప్రకృతి సహజ సమతౌల్యం కదలికలోనే వర్షపాతం, పంటల పుష్టి, జీవన నిరంతరత ఉంటుందని సూచించారు. కానీ ఈ సమతౌల్యం భంగమైతే వరదలు, కరువులు సంభవిస్తాయని హెచ్చరించారు. ఇది నేరుగా SDG-13 (Climate Action) తో అనుసంధానమై ఉంది.

*'నేలమీద గడ్డి మొలవనప్పుడు*
*కాగితమ్మీద పద్యాలేం మొలుస్తాయి'*

అంటూ వనరుల దుర్వినియోగంలో మనిషి నిర్లక్ష్యం, పరిసరాల పరిశుభ్రతపై బాధ్యతారాహిత్యం, పరిశ్రమల కాలుష్యం, రసాయనాల మేళవింపు, నదులు, సరస్సుల 'స్తన్యాన్ని' క్రూరంగా పీల్చడం వంటి భావచిత్రాలు కవి ఆవేదనను ప్రతిబింబిస్తాయి. నీరు ఒకప్పుడు పరిశుభ్రమైన ప్రాణవాయువుగా ఉండగా, ఇప్పుడు దుర్వాసన, విషతత్వం, రంగు కలిసిన మృతజలంగా మారిందని గోపిగారి ఆవేదనాత్మక వ్యాఖ్యానం. భూగర్భజలాల దోపిడీ, వాణిజ్యపరమైన దోపిడీ (privatization) పై కవి ఘాటైన విమర్శలు చేశారు.

*'నన్ను మీరే కలుషితం చేస్తూ*
*శుద్ధిచేశామంటూ*
*అంగడి సరుకుగా మార్చకండి,*
*ముందు మీ మనస్సుల్ని*
*శుభ్రపరచుకోండి'* అన్న కవితా వాక్యాలు, సుస్థిరాభివృద్ధిలో ప్రవర్తనా మార్పు (behavioural change) అవసరాన్ని గుర్తుచేస్తుంది. ఇది SDG-12 (Responsible Consumption and Production) లక్ష్యానికి అనుసంధానంగా చూడవచ్చు.

కరువు, వరదలు, వలస, ఎడారీకరణ, భూసారం నష్టం, హిమన్నగాల కరుగుదల – ఇవన్నీ పర్యావరణ హెచ్చరిక స్వరంతో వర్ణిస్తారు. రైతు ఆకాశం వైపు నిరీక్షణ, పొలాల్లో మృత్యువు పరచుకున్న దృశ్యాలు, తుఫానుల ఉగ్రరూపం, కరువుతో పల్లెల ఖాళీ కావడం – ఈ బింబాలు పాఠకుని మనసును కదిలిస్తాయి. ఇవన్నీ నేటి పర్యావరణ సంక్షోభాలకు ప్రతిరూపాలు. SDG-15 (Life on Land) లక్ష్యంలో చెప్పబడినట్లుగా అడవుల వినాశనం, భూమి దెబ్బతినడం జలచక్రాన్ని దెబ్బతీస్తాయని కవి ఇప్పటికే హెచ్చరించారు. అలాగే, SDG-2 (Zero Hunger) లక్ష్యంతోనూ ఈ హెచ్చరిక ముడిపడి ఉంది, ఎందుకంటే నీరు లేకపోతే వ్యవసాయం అసాధ్యం.

గోపిగారు జలగీతంలో ప్రతీకాత్మకంగా పురాణ గాథలను ప్రస్తావించారు. భగీరథుడు గంగను భూమికి తెచ్చిన కథ, గంగను

భారతీయ ఆధ్యాత్మిక ప్రతీకగా వర్ణించడం, వాల్మీకి నుంచి వేమన వరకు కవులందరూ జలస్ఫూర్తిని పొందినట్లు చూపించడం – ఇవన్నీ నీటిని భౌతిక వనరుగా కాక, సాంస్కృతిక ఆత్మస్వరూపంగా ప్రతిష్ఠించాయి.

*'తాతల కోసం నీళ్లు తేవటానికి*
*తాతలు దిగొచ్చారు భగీరథుడికి'*

ఈ పాదాలు గంగావతరణ గాథను గుర్తు చేస్తున్నాయి. నీటిని పూర్వీకుల ఆశీర్వాదంగా, భౌతిక–ఆధ్యాత్మిక జీవనానికి మూలాధారంగా కవి వర్ణించారు.

నీటి తత్త్వ స్వరూపంలోని త్రిగుణాలైన పారదర్శకత, సరళత, ప్రళయ శక్తిమత్త్వాన్ని కవి సుందరంగా ఆవిష్కరించారు. నీటి స్వభావం 'మనసు పారదర్శకం' అని చెబుతూ, అది సత్యానికి, స్వచ్ఛతకు ప్రతీక అని కవి భావించారు. నీరు ఎవ్వరినీ వేరుగా చూడదు. ధనవంతుడికి, పేదవాడికీ సమానంగా అందుతుంది. ఈ సామాజిక సమానత్వ భావం పర్యావరణ న్యాయ తాత్త్వికతను గుర్తుచేస్తుంది. నీరు ప్రవంతిగా సజీవతను ప్రసాదించినా, అది కోపగించినప్పుడు పర్వతాలను ఛేదించే విధ్వంసశక్తిగా మారుతుంది. ఈ ద్వంద్వ స్వరూపం పర్యావరణ సంతులనాన్ని మనిషి విస్మరించరాదని హెచ్చరిక.

'జలమందిరాలు కట్టి చూడు – దేవుడు కనిపిస్తాడు' అన్న కవి వాక్యం, నీటి సంరక్షణే భక్తి, ధర్మమనే సందేశం ఇస్తుంది. ఇది SDG-11 (Sustainable Cities and Communities) లక్ష్యానికి దగ్గరగా ఉంటుంది, ఎందుకంటే చెరువులు, నదులు కేవలం జలనిధులు కాకుండా, నాగరికతకు, సంస్కృతికి నిలయాలు.

గోపిగారు ఈ కావ్యంలో ముత్యం, బంగారం, వస్త్రం, పుష్పం, స్తన్యం వంటి రూపాలలో నీటిని ప్రతీకాత్మకంగా వర్ణిస్తారు. వ్యతిరేక స్వరూప చిత్రణ, వ్యంగ్యాత్మకత ఈ కావ్యంలో మరో ప్రధాన లక్షణం.

*'గాలిని చెరబట్టలేనట్టే నీటినీ బంధించలేం*
*ధరాగర్భాన్ని అతలాకుతలం చేసే విజృంభణశీలి నీరు'*

ఇక్కడ నీరు 'అమృతం'గా జీవనదాయకమయినా, 'వజ్రాయుధం'గా విధ్వంసకారకమని కవి సూచించారు. ఇది నీటికున్న శక్తిని, ద్వంద్వ స్వభావాన్ని ప్రతిబింబిస్తుంది. వర్తమానంలో జరుగుతున్నా జలప్రళయాలన్నీ గుర్తుచేసుకుంటే జలం రెండంచుల కత్తిలాంటి ద్రవ లోహంగా భావించాలి. మొత్తం మీద జలగీతం కేవలం ప్రకృతిసౌందర్య గీతం కాదు. అది మానవజాతిని జాగృతం చేసే సామాజిక వైతాళిక గీతం.

- నీరు ఉచితం కాదు, విలువైనది – కాబట్టి దానిని సమానంగా పంచుకోవాలి. (SDG-6)
- నీటి దుర్వినియోగం మానవ విలువల క్షీణతకు దారితీస్తుంది – కాబట్టి బాధ్యతాయుత వినియోగం అవసరం. (SDG-12)
- కరువు, వరదల వంటి విపత్తులు వాతావరణ మార్పుల ఫలితాలు–కాబట్టి వాతావరణ చర్య అత్యవసరం. (SDG-13)
- చెరువులు, నదులు కేవలం నీటి నిల్వలు కాదు. అవి జీవవైవిధ్య కేంద్రాలు – కాబట్టి భూమి సంరక్షణ కర్తవ్యము. (SDG-15)
- జలవనరులను కాపాడటం అంటే ఆకలి సమస్యను, ఆరోగ్య సమస్యను, వలస సమస్యను తగ్గించడం. (SDG-2, SDG-3)

కవి తన కవిత్వం ద్వారా ఈ లక్ష్యాలన్నిటినీ మానవీయ, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కోణాలలో ప్రతిబింబించారు. ఆవంత్స సోమసుందర్ తమ 'అకాల బీభత్స లోకవృత్తానుశీలనంగా 'జలగీతం' అన్న వ్యాసంలో 'సమయానుకూల భావుకరశ్మితో సమయోచిత సందేశాన్ని అందించాడు గోపి' అన్నారు. జలగీతంలో నీరు కేవలం దాహం తీర్చే ద్రవం కాదు. అది విశ్వసృష్టి సారం, నాగరికతల ఆధారం, మానవ భావోద్వేగాల ప్రతీక, ప్రకృతి సమతౌల్యపు ప్రతిరూపం. కానీ అదే నీరు మానవ దుర్వినియోగం వల్ల విషపూరితమై, విపత్తుల రూపంలో తిరిగి వస్తుందని కవి గాఢమైన హెచ్చరిక చేశారు. 'ఎన్.గోపి జలగీతం–వైజ్ఞానిక, మానవీయ తాత్త్విక దర్శనం' అనే పేరుతో రాసిన విశిష్ట వ్యాఖ్యాన గ్రంథంలో డా.ధనుంజయ్ నాయక్ కవి జలగీతంలో నీటిపుట్టుక, స్వరూపం, అస్తిత్వం, విస్తృతి, జలచక్రం, నీటి రాజకీయాలు, జలకాలుష్య పరిణామాలు, జలసంరక్షణ, ప్రజల కర్తవ్యం తదితర అంశాలుగా విభజన చేసుకున్న తీరును అర్థం చేసుకుని ఒక పర్యావరణవేత్తగా సామాజిక దృక్పథంతో కావ్యాన్ని పరామర్శించారు. గోపి గారు వాస్తవిక విషయాలను, వైజ్ఞానిక విశేషాలను, సామాజిక అంశాలను కవిత్వీకరించిన తీరును విశ్లేషించారు.

జలగీతం కేవలం కావ్యం కాదు పర్యావరణ ఉద్యమానికి స్ఫూర్తి, సామాజిక సమానత్వానికి తాత్త్విక వేదిక, సాంస్కృతిక మూలాల ఆవిష్కరణ, కావ్యంలోని రూపకాల, పురాణ గాథల ప్రయోగం, పర్యావరణ చైతన్య పిలుపు–అన్నీ కలిపి ఇది కేవలం అనుభూతి ప్రధానంగా మాత్రమేకాక, ఆవేదనాత్మక పర్యావరణ మానిఫెస్టోగా నిలుస్తుంది. ప్రతి పాదం ఒక పర్యావరణ సిద్ధాంతాన్ని ప్రతిబింబిస్తుంది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుసంధానమై, ఈ కావ్యం మనిషి బాధ్యతను గుర్తుచేస్తుంది: ప్రకృతి, నీటిని కాపాడటం అనేది కేవలం పర్యావరణ కర్తవ్యమే కాదుబీ అది మానవ జీవనాధారాన్ని కాపాడుకోవడమే.

**ఆధార గ్రంథాలు:**


1. Transforming our world: the 2030 Agenda for Sustainable Development-UNO
2. జలదీపిక (ఎన్.గోపి 'జలగీతం' కావ్యంపై వ్యాసాలూ సమీక్షలు), జిష్ణు ప్రచురణలు, హైదరాబాద్
3. జలగీతం–వైజ్ఞానిక, మానవీయ తాత్త్విక దర్శనం– డా.ధనుంజయ్ నాయక్.



–డా.జె.నీరజ
అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ,
ప్రభుత్వ సిటీ కాలేజి, హైదరాబాద్
m : 9848370018
e:njavvaji17@gmail.com




# ఆలోచనల అన్వేషణ పోడ్ కాస్ట్

## సెప్టెంబర్ 30న అంతర్జాతీయ పోడ్‌కాస్ట్ డే

నేటి డిజిటల్ యుగంలో పాడ్‌క్యాస్ట్‌లు వినడం సాధారణ విషయంగా మారింది. మీరు ప్రయాణంలో ఉన్నా, వ్యాయామం చేస్తున్నా లేదా ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నా, పాడ్‌క్యాస్ట్‌లు వినోదం, విద్యకు గొప్ప మూలంగా ఉపయోగపడుతున్నాయి. ఇకపోతే, అంతర్జాతీయ పోడ్‌కాస్ట్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 30న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు.

మీరు ఎప్పుడైనా రేడియోలో మీకు ఇష్టమైన పాటలు లేదా షోలను విన్నారా? పోడ్‌కాస్ట్ కూడా అచ్చం ఇదే విధంగా ఉంటుంది. అయితే ఇందులో మీరు ఎప్పుడైనా, ఎక్కడైనా మీకు నచ్చిన ఏదైనా షో లేదా కథనాన్ని వినవచ్చు. ఇది మీరు మీ మొబైల్ ఫోన్, కంప్యూటర్ లేదా టాబ్లెట్‌లో డౌన్‌లోడ్ చేసి వినగలిగే ఆడియో ప్రోగ్రామ్ రకం. నిజానికి., పాడ్‌క్యాస్ట్ (Podcast) అనే పదం రెండు పదాలతో రూపొందించబడింది, ఇందులో POD అంటే డిమాండ్‌పై ప్లే చేయదగినదని అర్థం. అలాగే CAST అంటే బ్రాడ్‌కాస్ట్. ఇంటర్నెట్ ద్వారా ప్రసారం చేయబడుతుందని అర్థం.

అంతర్జాతీయ పాడ్‌క్యాస్ట్ దినోత్సవం ప్రాముఖ్యత విషయానికి వస్తే.. పోడ్‌కాస్టింగ్‌ను మాధ్యమంగా ప్రోత్సహించడానికి ఈ రోజు ఒక గొప్ప అవకాశం. ఇది కొత్త శ్రోతలను పాడ్‌క్యాస్ట్ వినడానికి ప్రోత్సహిస్తుంది. ఇంకా ఇప్పటికే ఉన్న శ్రోతలు తమకు ఇష్టమైన పాడ్‌క్యాస్ట్ లను వినడానికి, భాగస్వామ్యం చేయడానికి ప్రేరేపిస్తుంది. పోడ్‌కాస్ట్ నిర్మాతల కృషి, అంకితభావాన్ని గౌరవించే అవకాశం ఈ రోజు. పాడ్‌క్యాస్ట్‌లు అనేక అంశాల గురించి తెలుసుకోవడానికి, కొత్త ఆలోచనలను అన్వేషించడానికి, ప్రపంచంపై మన అవగాహనను మరింతగా పెంచుకోవడానికి సహాయపడతాయి.

పాడ్‌క్యాస్ట్‌లను వినడం ద్వారా పొందే ప్రయోజనాల విషయానికి వస్తే.. విభిన్న అంశాల గురించి తెలుసుకోవడానికి పాడ్‌క్యాస్ట్‌లు మీకు గొప్ప మార్గాన్ని అందిస్తాయి. ఇంకా మీరు పాడ్‌క్యాస్ట్‌లను వింటున్నప్పుడు వంట చేయడం, ప్రయాణం చేయడం లేదా వ్యాయామం చేయడం వంటి ఇతర పనులను చేయవచ్చు. అలాగే పాడ్‌క్యాస్ట్‌లను వినడం ఒత్తిడిని తగ్గించడానికి, మనస్సును ప్రశాంతంగా ఉంచడానికి మంచి మార్గం. ఇంకా పాడ్‌క్యాస్ట్‌లు అనేక సంస్కృతుల గురించి తెలుసుకోవడానికి సహాయపడతాయి. పాడ్‌క్యాస్ట్‌లను వినడానికి మీకు ప్రత్యేక పరికరాలు ఏవీ అవసరం లేదు. మీరు మీ మొబైల్ ఫోన్ నుండి వినవచ్చు.

- కొత్వాల్ సచిన్,
m : 86866 64949
e:desk.deccan@gmail.com

# వైట్ మొఘల్స్

చరిత్రకారుడు విలియం డాల్రింపుల్ రాసిన "వైట్ మెఘుల్స్" నవల 1798 నుండి 1806 వరకు హైద్రాబాద్ దక్కన్ నిజాం అలీ ఖాన్ 2వ అసఫ్ ఝా సంస్థానంలో బ్రిటిష్ రెసిడెంట్‌గా ఉన్న ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారి జేమ్స్ అఖిలీస్ కిర్క్ పాట్రిక్ జీవిత చరిత్ర. ఇది భారతదేశంలో బ్రిటిష్ వలస పాలన సమయంలో నిజాం సంస్థానంలో విభిన్న సంస్కృతి, మతం, జాతులకు చెందిన కిర్క్‌పాట్రిక్, ఖైరున్నీసాల ప్రేమ, శృంగార, కుటుంబ కథనం. చాలాకాలం క్రితం మరుగున పడి, మరచిపోయిన ఉదంతాలను బ్రిటిష్ లైబ్రరీలోని కీలక పత్రాల విశ్లేషణతో ప్రేరణ పొంది రచయిత విలియం డాల్రింపుల్ కొన్ని నెలలపాటు హైద్రాబాద్‌లో నివసించి సాలార్‌జంగ్ మ్యూజియం మరియు చార్మినార్ ప్రాంతంలోని హజిక్-ఎన్-మెహి అనే అరుదైన పుస్తకాల దుకాణంలో దొరికిన పర్షియన్ మరియు ఉర్దూ పత్రాల ద్వారా రచించిన సుదీర్ఘ సంఘటనల నవల.




ఈ నవల 18వ శతాబ్దం చివర మరియు 19వ శతాబ్దం ప్రారంభంలో భారతదేశంలోని సామాజిక, రాజకీయ, సాంస్కృతిక జీవితాలను వివరణాత్మకంగా తెలుపుతుంది. ఆ రోజుల్లో ఎంతోమంది బ్రిటిష్ అధికారులు మన సంస్కృతిని, వేషభాషలను ఎలా ఇమిడ్చుకున్నారనే ఆసక్తికరమైన విషయాలు ఇందులో ఉంటాయి. ఆ కాలంలో కిర్క్‌పాట్రిక్ మరియు నిజాం రాజ్య ప్రముఖుల మధ్య రహస్య ఒప్పందాలు, కుట్రలు, కుతంత్రాలు కోర్టు కేసులు మరియు బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ పోషించిన దుర్మార్గపు పాత్ర గురించి కూడా రచయిత వివరిస్తాడు. ఇందులో 18వ శతాబ్దంలో ఉన్నత స్థాయి ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులు ముఖ్యంగా 1798 నుండి 1803 వరకు గవర్నర్ జనరల్‌గా పనిచేసిన లార్డ్ రిచర్డ్ వెల్లిస్లీ వీలైనంత భారతదేశ సంపాదన తరలించిన విషయాలు వివరంగా ఉన్నాయి.

మద్రాస్ ప్రెసిడెన్సీలో జన్మించిన కిర్క్‌పాట్రిక్ బ్రిటన్‌లో చదువుకొని, బ్రిటిష్ ఈస్ట్ ఇండియా సైన్యంలో చేరి భారత ఉపఖండాన్ని లొంగదీసుకోవడంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలనే ఆశయంతో భారతదేశానికి వస్తాడు. కొంతకాలం తర్వాత అతను తన సోదరుడు విలియం కిర్క్‌పాట్రిక్ స్థానంలో హైద్రాబాద్ నిజాం రాజ్యంలో బ్రిటిష్ రెసిడెంట్ పదవి చేపడతాడు. కిర్క్‌పాట్రిక్ 1795లో రెసిడెంట్ పదవి చేపట్టిన తర్వాత స్థానిక ఇండో పర్షియన్ సంస్కృతి పట్ల ఆకర్షితుడయ్యాడు. ఎందరో స్త్రీలతో విలాసంగా గడిపేవాడు. నాచ్ పార్టీలను అమితంగా ఆస్వాదించేవాడు. తన జననాఖానాలో ఒక చిన్న అంత:పురాన్ని కూడా నిర్వహించేవాడు. మద్రాసులో జన్మించడంతో తమిళంలో అనర్గళంగా మాట్లాడుతూ, పర్షిషన్, హిందుస్తానీ పర్షియన్ భాషలలో ఉన్న పట్టుతో ఆయన హైద్రాబాదులోని సామాజిక రాజకీయ ఉన్నత వర్గాలతో బహిరంగంగా కలిసి మెలిసి ఉండేవాడు. ఉర్దూలో కవిత్వం కూడా రాశాడు.

అవి 18వ శతాబ్దం చివరి సంవత్సరాల్లో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ తీరప్రాంతాలైన కలకత్తా, మద్రాస్, బొంబాయి ప్రెసిడెన్సీలను సుస్థిరం చేసుకొని దేశం లోపలి ప్రాంతంలో విస్తరించే రోజులు. ఆ సందర్భంలో ఈజిప్టు నుండి నెపోలియన్ ఇండియా దండెత్తుతున్నాడనే వార్తలతో ఫ్రెంచివారు బ్రిటీష్ వారికి ఇబ్బందులు కలిగిస్తున్న సమయం. కిర్క్‌పాట్రిక్ తీవ్ర ఫ్రెంచి వ్యతిరేకి. నిజాం సంస్థానంలో ఫ్రెంచ్ వారి ప్రభావాన్ని తగ్గించి బ్రిటిషు రాజ్యాన్ని భారత ఉపఖండం అంతా విస్తరింపజేయడానికి ఈస్ట్ ఇండియా కంపెనీని ఒక సాధనంగా వాడుకున్న సామ్రాజ్యవాది. ఆంగ్లేయుల ప్రభావాన్ని పటిష్టం చేస్తూ, 4వ మైసూర్ యుద్ధంలో నిజాం సైన్యం సహకారంతో శ్రీరంగ పట్టణంలో టిప్పుసుల్తాన్ అధికారాన్ని అణగద్రొక్కి విజయోత్సాహంతో నిజాం మెప్పుపొందాడు. హైద్రాబాద్ సంస్థానంలో ఫ్రెంచ్ వారి పాత్రను నిర్మూలించడానికి కిర్క్‌పాట్రిక్ పోషించిన పాత్ర, మూసీనది ఒడ్డున పదహారువేల ఫ్రెంచి సైన్యాన్ని అవలీలగా లొంగదీసుకోవడంలో చూపించిన ధైర్యం నిజాం నవాబును ఆకట్టుకున్నాయి. కిర్క్‌పాట్రిక్‌ను నిజాం సన్నిహితం చేసుకుని ఈయనకు "ముతామినుల్ ముల్క్" (రాజ్యరక్షణ), "హస్మత్ జంగ్" (యుద్ధంలో ధైర్యవంతుడు) లాంటి అనేక బిరుదులను ప్రసాదించాడు.

ఆ సమయంలోనే 35 సంవత్సరాల కిర్క్‌పాట్రిక్ అనుకోకుండా నిజాం రాజకుటుంబానికి చెందిన 14 సంవత్సరాల ఖైరున్నీసాను కలుస్తాడు. ఖైరున్నీసా అంటే మహిళల్లో అత్యంత అద్భుతమైనదని అర్థం. ఈమె నిజాం రాజ్య ప్రధాని ఆలం మేనత్త కొడుకు – బకర ఆలీఖాన్ కూతురు. గోషా పద్ధతిలో నిర్బంధంలో ఉన్నప్పటికీ, అప్పటికే ఒక కులీనుడితో నిశ్చితార్థం జరిగిన తరువాత కూడా మొదట ఖైరున్నీసా ఈ ప్రేమ వ్యవహారాన్ని ప్రారంభించిందని, ఆమె తల్లి, అమ్మమ్మ కొందరు మహిళా బంధువులు నిజాం సంస్థానంలో తమ ప్రభావాన్ని మరింతగా పెంచుకునే ప్రయత్నంలో వారి బంధాన్ని ప్రోత్సహించారని రచయిత

నొక్కి చెప్పినప్పటికీ ఇది నిజమనే ఆధారాలు నవలలో లేవు.

కిర్క్‌పాట్రిక్ నిజాంతో మరియు అతని కుటుంబ ప్రముఖ వ్యక్తులతో సన్నిహిత సంబంధాలు పెంచుకోవడం గవర్నర్ జనరల్ రిచర్డ్ వెల్లెస్లీకు అంతగా నచ్చకున్నా కిర్క్‌పాట్రిక్ చాకచక్యంగా మెలుగుతూ బ్రిటిష్, నిజాంల మధ్య ఎన్నో లాభదాయక ఒప్పందాలు చేయడంతో ఏమీ చేయలేకపోతాడు. వారి బంధం, ప్రేమ, అక్రమ సంబంధంతో ఖైరున్నీసా గర్భం దాలుస్తుంది. ఈ సంఘటన సమాజానికి తెలిసి ముస్లిం ప్రజల ఆగ్రహాన్ని ఒక స్థాయికి తీసుకువెళ్లింది. బాలిక కుటుంబ సభ్యులు అతను అత్యాచారం చేసాడని కూడా అభియోగం మోపారు. ఈ వ్యవహారం కోర్టు వరకూ వెళ్లడంతో కిర్క్‌పాట్రిక్ ప్రవర్తనపై కలకత్తాలో ఒక పెద్ద దుమారం చెలరేగింది. చివరకు రాజకుటుంబం మరియు కిర్క్‌పాట్రిక్ ఒక ఒప్పందానికి రావడంతో ఆమెను రహస్యంగా వివాహం చేసుకున్నాడు. ఈ ఒప్పందంలో భాగంగా కొన్ని సందర్భాల్లో ఈస్ట్ ఇండియా కంపెనీకి మరియు నిజాం నవాబుకు రహస్యంగా పనిచేస్తూ డబుల్ ఏజెంటుగా మారుతాడు.

నిజాం సంస్థానం వ్యవహారాల్లో కిర్క్‌పాట్రిక్ తీసుకున్న నిర్ణయాలు, వ్యక్తిగత శృంగార కార్యకలాపాలు, రహస్య వివాహం నాటి గవర్నర్ జనరల్ రిచర్డ్ వెల్లెస్లీని ఆందోళన కలిగించటంతో అతన్ని బ్రిటిష్ రెసిడెంట్‌గా తొలగించే ప్రయత్నం చేస్తాడు. గవర్నర్ జనరల్ ఈ విషయంపై విచారణ ఆదేశించటంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తుంది. కాని గవర్నర్ జనరల్ దగ్గర సైనిక కార్యదర్శిగా వున్న తన సోదరుడు విలియం కిర్క్‌పాట్రిక్ సహాయంతో బయటపడగలుగుతాడు. అంతకు పూర్వం రిచర్డ్ వెల్లెస్లీ మరియు విలియం కిర్క్‌పాట్రిక్ సౌత్ ఆఫ్రికాలో కలిసి పనిచేశారు.

**కిర్క్‌పాట్రిక్, ఖైరున్నీసాల ప్రేమ, శృంగారం, బంధం, అనుబంధం ఆనాటి సాంస్కృతిక, మత, రాజకీయ పరిధులు అధిగమించి చివరకు విషాదంగా ముగిసింది. ఇది భారత సంస్థానాలు మరియు ఈస్ట్ ఇండియా కంపెనీల మధ్య రహస్య మంతనాలు, కుట్రలు, కుతంత్రాలు రాజకీయ మత, కుటుంబ వివాదాలతో కూడిన చారిత్రక కథనం.**

అయితే కిర్క్‌పాట్రిక్ గర్భవతిగా వున్న తన ప్రేయసికి అన్యాయం చేయలేక ఆమెను గోప్యంగా వివాహం చేసుకున్న రెండు నెలలకు ఒక కొడుకు పుడతాడు. తర్వాత కిర్క్‌పాట్రిక్, ఖైరున్నీసాను అధికారికంగా రెసిడెన్సీ (ప్రస్తుతం కోఠిలో ఉన్న చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం) భవనంలోకి తీసుకువచ్చిన సంవత్సరానికి ఒక కూతురు పుడుతుంది. ఆ క్రమంలో సున్తీ చేసుకొని ఇస్లాం మతంలోకి మారాడు. మొఘలాయి దుస్తులను ధరించేవాడు. హుక్కాతో ధూమపానం చేసేవాడు. పాన్ నమిలేవాడు.

వెల్లెస్లీ నిజాంతో కఠినమైన వైఖరిని అవలంబించి నిజాం స్వయం ప్రతిపత్తిని తగ్గించే భాగంలో వ్యూహంగా ఖైరున్నీసాతో కిర్క్‌పాట్రిక్ రహస్య వివాహాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. వారి వివాహం చట్టబద్ధంగా సమోదుకాకున్నా చెల్లుబాటు అయ్యేదిగా లేకున్నా కిర్క్‌పాట్రిక్ తన వీలునామాలో ఈ వివాహం ద్వారా కలిగిన పిల్లలును తన వారసులుగా ప్రకటించి, ఖైరున్నీసా పట్ల తన ప్రేమను నొక్కి చెప్పాడు. అతని వర్ణాంతర, మతాంతర సంబందాలు చారిత్రాత్మకంగా సామాజిక ఏరివేత మరియు నేరారోపణలకు దారి తీసినప్పటికీ అతని తెలివి సామర్థ్యాలు నిజాం - బ్రిటిష్ సంబంధాలు స్నేహపూర్వకంగా కొనసాగించ గలుగుతాయి. ఆ రోజుల్లో బ్రిటిష్ పురుషులు, భారతీయ స్త్రీల ద్వారా కలిగిన సంతానాన్ని సాధారణంగా బ్రిటన్ పంపి వారి బంధువుల దగ్గర పెంచేవారు. ఆ నేపథ్యంలో ఎవరూ ఊహించని తండ్రి కిర్క్‌పాట్రిక్ అకాల మరణానికి ముందు 5 మరియు 3 సంవత్సరాల వయస్సులో పిల్లలను ఇంగ్లాండ్ పంపుతారు. కాని మళ్లీ వారు తల్లిదండ్రులను చూడటం జరుగలేదు.

తదనంతరం కిర్క్‌పాట్రిక్ 41 సంవత్సరాల వయసులో అనారోగ్యంతో కలకత్తాలో మరణిస్తాడు. ఆ సమయంలో కలకత్తా కోర్టులో కిర్క్‌పాట్రిక్ ఆస్తుల వ్యవహారాలు చూస్తున్న అతని అసిస్టెంట్ హెన్రీరస్సెల్‌ను ఖైరున్నీసాను కలువడం, ప్రేమలో పడటం జరుగుతుంది. ఆ తర్వాత 1810లో హెన్రీరస్సెల్ హైద్రాబాద్‌లో బ్రిటిష్ రెసిడెంట్‌గా నియమించపడుతాడు. కాని రస్సెల్, ఖైరున్నీసాతో తన సంబంధాన్ని కొనసాగించక ఒక అర్థ పోర్చుగీసు మహిళను వివాహం చేసుకున్నాడు. దాంతో ఖైరున్నీసా పరువు బజారు పాలవడం, హైద్రాబాద్ తిరిగిరావడానికి అనుమతి లేకపోవడంతో అత్యాశగల బంధువులు ఆమె ఆస్తిని స్వాధీనం చేసుకుంటారు. కొంతకాలం తర్వాత ఆమె ప్రభుత్వ అనుమతితో హైద్రాబాద్ వచ్చి ఒకనాడు తాను నివసించిన రెసిడెన్సీ భవనం చూడాలని హెన్రీరస్సెల్‌ను కోరింది. తుదకు మచిలీపట్నంలో 27 సంవత్సరాల వయసులో 22 సెప్టెంబర్ 1813లో మరణించింది.

కిర్క్‌పాట్రిక్, ఖైరున్నీసాల ప్రేమ, శృంగారం, బంధం, అనుబంధం ఆనాటి సాంస్కృతిక, మత, రాజకీయ పరిధులు అధిగమించి చివరకు విషాదంగా ముగిసింది. ఇది భారత సంస్థానాలు మరియు ఈస్ట్ ఇండియా కంపెనీల మధ్య రహస్య మంతనాలు, కుట్రలు, కుతంత్రాలు రాజకీయ మత, కుటుంబ వివాదాలతో కూడిన చారిత్రక కథనం. ఆరోజుల్లో ప్రతి సంస్థానంలో ఇవి సమాన్యమైనవి అయినప్పటికీ 16వ శతాబ్దంలో పోర్చుగీసువారు గోవాలో దోతీ ధరించడం నిషేధించిన తర్వాత బ్రిటీషువారు ఇతర వలసదారులను నివారించడానికి భారతీయ సాంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను పాటిస్తూ భారతీయ స్త్రీలను వివాహం చేసుకుని ప్రజలకు దగ్గరయ్యే క్రమంలో అవలంబించిన వ్యూహంలో భాగంగా జరిగిన యదార్థ ఘటన. ఆ నేపథ్యంలో ఉద్భవించిందే "ఆంగ్లో–ఇండియన్ కమ్యూనిటీ". 18వ శతాబ్దంలో భారతదేశంలోని బ్రిటిష్ పురుషులలో మూడింట ఒక వంతు మంది తమ ఆస్తులను భారతీయ మహిళలకు వదిలివేశారని రచయిత చెప్తాడు. 'ఆ కాలంలో ఒక విధంగా భారతదేశంలో ఆంగ్లేయులందరూ పరిపాలనలో పట్టుకోసం తమను తాము కొంతమేరకు భారతీయుంచుకున్నారు అని విలియం డాల్రింపుల్ నొక్కి చెప్పాడు. ఈ నవలను 2004లో పెంగ్విన్ ఇండియావారు ప్రచురించారు.

సమీక్ష: జువ్వాడి దేవీ ప్రసాద్
m : +91 98499 96099
e: deviprasadj9@gmail.com



తక్కువ పెట్టుబడి.. ఎక్కువ దిగుబడి..

# వెదజల్లే పద్ధతిపైనే రైతుల మక్కువ

రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించే విధంగా వ్యవసాయంలో అనేక సంస్కరణలు వచ్చాయి. అన్నదాతలు అతితక్కువ పెట్టుబడులు పెట్టి... అధికంగా లాభాలు గడించే విధంగా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. అందులో భాగంగానే వరిలో వెదజల్లే పద్ధతిని పలు క్లస్టర్ల పరిధిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నాయి. వెదజల్లే వరిసాగు విధానం ద్వారా అధిక దిగుబడి వచ్చినందున రైతులు ఎక్కువ శాతం ఈ విధానంపై దృష్టి సారించారు. ప్రస్తుతం అదే విధానంతో ముందుకు సాగుతున్నారు.

రైతులంతా ఒకేసారి నారు పోసుకోవడంతో ఒకేసారి నారు ఎదిగి నాటుకు వస్తుంది. ఈ సమయంలో రైతులు, కూలీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అసలే రైతు కూలీల కొరత ఉందంటే.. దీన్ని అదునుగా తీసుకుని వాళ్లు తమ కూలీరేట్లను కూడా ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు. దీంతో ఈ సమస్య నుంచి రైతులు బయటపడేందుకు నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. వరిసాగులో నాట్లువేసే పద్ధతికి స్వస్తికి పలుకుతూ వెదజల్లే విధానంపై రైతులు దృష్టి సారించే విధంగా అవగాహన కల్పించారు. ఇప్పటికే మార్కెట్‌లోని రకరకాల నాటువేసే మిషన్లు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో రైతులు వాటివైపు మొగ్గుచూపలేదు. ఈ క్రమంలోనే పురాతన కాలం నాటి వెదజల్లే పద్ధతి అనుకూలంగా ఉండటంతో ప్రస్తుతం రైతులు ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. గత నాలుగేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ఈ పద్ధతి వెలుగులోకి వస్తుండటంతో చాలామంది రైతులు ఈ విధానంపై మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఈ వెదజల్లే పద్ధతిలో సాగువిధానం బాగా పెరిగింది.

### ఖర్చు తక్కువ.. దిగుబడి ఎక్కువ..

సాధారణంగా ఎకరా పొలం నాటు వేయాలంటే కూలీలు రూ.3500 నుంచి రూ.4000వరకు తీసుకుంటారు. వెదజల్లితే ఎకరాకు కేవలం రూ.400 నుంచి రూ.500 ఖర్చు మాత్రమే అవుతుంది. ఇక రైతే స్వయంగా జల్లుకుంటే ఆ ఖర్చు కూడా ఉండదు. దిగుబడులు ఎకరాకు 35 నుంచి 45బస్తాల వరకు వస్తున్నాయి. ముందుగా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించి ప్రతి క్లస్టర్‌లో 50 ఎకరాల చొప్పున వెదజల్లే పద్ధతిలో సాగు చేయించారు. పలు క్లస్టర్ల పరిధిలో రైతులతో వెదజల్లే పద్ధతిలో సాగు చేయటంతో రైతులు అధిక దిగుబడి సాధించారు. దీంతో ఇతర రైతులు ఫీల్డ్ విజిట్ చేసి అధికశాతం రైతులు వెదజల్లే విధానంపై చొరవ చూపుతున్నారు.

### వెదజల్లే విధానంతో ఎంతో దిగుబడి..

వెదజల్లటం రైతుకు చాలా తేలికైనా పని. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం అవసరం లేకుండానే వరి విత్తనాలను జల్లుకోవచ్చు. అన్ని విధానాల్లోకెల్లా ఇదే ఉత్తమమైన విధానం. మంచి అనుభవం ఉన్న వ్యక్తితో జల్లిస్తే మడిలో సమానంగా వరి విత్తనాలు పడి ఎక్కువ పిలకలు పెడుతుంది. వెదజల్లిన దగ్గరి నుంచి ఎరువులు, మందులు కావల్సిన మోతాదులో సరైన సమయంలో అందిస్తే ఆశించిన దిగుబడి వస్తుంది.

– బాలారణ్య,
ప్రజ్ఞాపురం, గజ్వేల్
e: balaranya.info@gmail.com



## అంటుకట్టు సాంకేతికతతో..

# కూరగాయల అధిక దిగుబడి

అంటుకట్టు సాంకేతికతతో కూరగాయల అధిక దిగుబడి సాధించవచ్చని ఇక్రిశాట్ శాస్త్రవేత్తల అధ్యయనంలో తేలింది. (Vegetable grafting technology) అధిక దిగుబడినిచ్చే వంగడాన్ని సహజమైన వెంటిలేటెడ్ పాలీహౌస్ (ఎన్‌వీపీహెచ్) సాగుతో అంటుకట్టడం వల్ల ఉత్పాదకత పెరుగడంతోపాటు ఆదాయాన్ని పెంచుకోవచ్చని నిరూపితమైంది. ఫ్రాంటియర్స్ ఇన్ అగ్రోనమీలో ఈ పరిశోధన కథనాన్ని ప్రచురించారు. పాలీహౌస్ వాతావరణ పరిస్థితులలో పెరిగిన అంటుకట్టిన టమోటా మొక్కలపై (సోలనమ్ టోర్వమ్ రూట్‌స్టాక్‌పై సియోన్) దృష్టి సారించారు. బహిరంగ క్షేత్రాల్లో అంటుకట్టని మొక్కలతో వాటిని పోల్చారు. దీంతో ఎన్‌వీపీహెచ్ పద్ధతితో అంటుకట్టిన టమోటాలు 63.8 శాతం ఎక్కువ దిగుబడి వచ్చింది. అలాగే 3 నుంచి 5 వరకు అదనపు పంటలు ఇచ్చింది.

కాగా, వంకాయ, మిరపకాయ, దోసకాయ, పుచ్చకాయలు వంటి ఇతర కూరగాయలు, పండ్ల మొక్కలపై కూడా ఈ సాంకేతికతో ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాలతో కలిసి రైతులకు శిక్షణ ఇస్తున్నారు. అధిక దిగుబడులతో రైతుల జీవితాలు మారడంతోపాటు పోషకాహారం, జీవనోపాధి, ఆహార స్థిరత్వాన్ని మెరుగుపరుస్తుందని ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు.

కూరగాయల అంటుకట్టు పద్ధతి చిన్న రైతులకు గేమ్ ఛేంజర్ అని ఇక్రిశాట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (రీసెర్చ్, ఇన్నోవేషన్) డాక్టర్ స్టాన్‌ఫోర్డ్ బ్లేడ్ తెలిపారు. ఈ విధానం ద్వారా దిగుబడితోపాటు లాభాలను పెంచడమే కాకుండా, వ్యవస్థ స్థితిస్థాపకతకు ఉపయోగపడుతుందని తమ పరిశోధనలో తేలిందని చెప్పారు.

వాతావరణ వైవిధ్యాన్ని ఎదుర్కొంటున్న ప్రాంతాలలోనూ కూరగాయల పెంపకంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి అంటుకట్టు పద్ధతి ఎలా సహాయపడుతుందో తమ అధ్యయనం స్పష్టం చేసిందని ఇక్రిశాట్ రెసిలెంట్ ఫార్మ్ అండ్ ఫుడ్ సిస్టమ్స్, తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ రమేష్ సింగ్ తెలిపారు.

ప్రారంభంలో టమోటాలపై దృష్టి సారించినప్పటికీ, అభివృద్ధి చేసిన అంటుకట్టు పద్ధతిని వంకాయ, మిరప, దోసకాయ, పొట్లకాయ, పుచ్చకాయలతో సహా విస్తృత శ్రేణి కూరగాయల పంటలకు అన్వయించవచ్చని ఈ వినూత్న పరిశోధనకు కారణమైన ఇక్రిశాట్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రోహన్ ఖోపడే వివరించారు.

మరోవైపు విభిన్న వ్యవసాయ వ్యవస్థలలో ఉత్పాదకతను పెంచే సామర్థ్యాన్ని ఈ సాంకేతికత అన్వయిస్తుందని ఇక్రిశాట్ వ్యవసాయ రంగంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ గజనన్ సావర్గాంకర్ తెలిపారు. ప్రభుత్వ సహకారంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ రైతులకు గణనీయమైన ప్రయోజనాలు అందించిందని, కూరగాయల ఉత్పాదకత 30 శాతం నుంచి 150 శాతం వరకు పెరిగిందని వివరించారు.

– బాలారణ్య,
ప్రజ్ఞాపూరం, గజ్వేల్
e: balaranya.info@gmail.com



# పూటకూళ్ళవ్వ

(గత సంచిక తరువాయి)

(జరిగిన కథ: పూటకూళ్ళవ్వ తన గురించి, తన విడిది ఎలా అభివృద్ధి చెందింది అనే వివరాలు.. విడిదిలో బస చేయటానికి వచ్చిన రిటైర్డ్ ప్రభుత్వ అధికారి కుటుంబానికి వివరిస్తుంది.)

ఆ తరువాత రెండు రోజులు సరదాగా గడిచిపోయాయి. వాళ్లు నలుగురు ఉదయం సాయంత్రం వాకింగ్ చేయడం, రోజంతా ఏవో ఒక ఆటలు.. ముచ్చట్లు, మధ్య మధ్యలో అవ్వను కూడా కలుపుకొని అంత్యాక్షరి ఆడుకోవడం, అందులో పెద్దవాళ్లు ముగ్గురు పాత పాటలతో.. కొడుకు కోడలు లేటెస్ట్ పాటలతో పోటీ పడటం.. హడావిడిగా గడిచిపోయాయి. ఎప్పుడూ వచ్చిన పిల్లలను అవ్వ ఆడించటమే.. కానీ, ఈసారి అవ్వను వాళు ఆడించటంతో అవ్వకు కూడా సంతోషమైంది.

సుమారు 70 సంవత్సరాలు వున్న అవ్వ ఎలాంటి హడావిడిలో ఉన్నా.. తన వయసుతో వచ్చిన అనుభవం వలన కావచ్చు... చుట్టూ ఉన్న సమాజాన్ని గమనిస్తూనే ఉంటుంది. వాల్లు వచ్చినప్పటి నుండి చూస్తూనే ఉంది. ఎంతటి పెద్ద ఉద్యోగులైనా రోజూ సాంప్రదాయ దుస్తులు వేసుకోవటం, విడిదిలో ఉన్న దేవుని గదిలోకి వెళ్లి దండం పెట్టుకోవడం, అందరితో స్వచ్ఛమైన తెలుగు మాట్లాడటం, ఆఫీస్ వాళ్లు కానీ.. ఎవరైనా పని మీద ఫోన్ చేసినప్పుడు కానీ అవసరాన్ని బట్టి టకటక ఇంగ్లీషులో మాట్లాడటం" అన్నీ గమనించింది. "ఈ కాలంలో మాట్లాడేటప్పుడు ఇంగ్లీష్ భాషను ఎంత ఎక్కువగా ఉపయోగిస్తే అంత గొప్ప వాళ్ళమని భ్రమ పడుతుంటారు. వీళ్లు మాత్రం స్వచ్ఛమైన మన తెలుగు భాషలో ఎంత బాగా మాట్లాడుతున్నారు?" అనుకుంది. ఇదే విషయం కొడుకును అడిగింది.

వెంటనే నవ్వేశాడు కొడుకు. అవ్వా! నువ్వు అడగటానికి సందేహపడుతున్నావు. కానీ, ఈ విషయం మమ్మల్ని ఇప్పటికే చాలామంది అడిగారు. తిరిగి మళ్ళీ తనే ఇలా చెప్పాడు.. అవ్వా! మా నాన్నగారిని మా తాత ఎప్పుడూ లైబ్రరీకి తీసుకెళ్లే వాడట. అక్కడ ఒకసారి ఉత్తమ కథల పుస్తకం ఒకటి కనబడితే తాత చదివి అందులో ఉన్న ''భారతీయం'' కథను నాన్నను కూడా చదవమన్నాడట. అది బాగా నచ్చి ఆ ఒక్క కథను అనేకసార్లు తిరిగి ప్రింట్ చేయించి అన్ని లైబ్రరీలలో పెట్టించారు. అది చదివాక నాన్నకు నాకు కూడా మన సంప్రదాయాలను పాటిస్తూ మన మాతృభాషలోనే మాట్లాడాలనిపిస్తుంది. ఆ కథ చెప్పేదానికంటటే చదివితే ఇంకా బాగుంటుంది. కానీ నీకు చదవడం వస్తుందా"? అడిగాడు అవ్వను.

"వస్తుంది బాబు.. చదవటమే కాదు రాయటం కూడా అలవాటు చేసుకున్నాను. మరి ఆ కథ ఇప్పుడు ఉందా నీ దగ్గర" ఆత్రుతగా అడిగింది. ఎందుకంటే ఎప్పుడూ అందరి ప్రశ్నలకు

అవ్వ సమాధానిమిస్తుంది. "ఈసారి నా సందేహాన్ని వీళ్లు తీరుస్తున్నారు" అనుకుంది.

"ఎప్పుడూ ఆ కథ మా వెంటే ఉంటుంది. ఏదైనా లైబ్రరీ కనబడినప్పుడు అది ఇన్స్తుంటాం. ఎందుకంటే మన సాంప్రదాయాలు, మాతృభాషల విలువ ప్రపంచమంతా చాటి చెప్పి వాటి గౌరవం నిలబెట్టాలన్పిస్తుంది. ఉండు.. ఇప్పుడే నీకు కూడా ఒక కాపీ తెచ్చిస్తాను" అంటూ వెళ్లి తీసుకొచ్చి అవ్వకిచ్చాడు.

అవ్వ వెంటనే ఆఫీస్ రూం లోకి వెళ్లి కథ చదవటం ప్రారంభించింది. మొదటి పేజీ తిప్పగానే "భారతీయం" అని కనిపించింది.ఇ మనం కూడా ఆ కథలోకి వెళదామా...

భారతీయం

...........

"యశ్వంత్... ఏమిట్రా చిన్నప్పటి నుండి చూస్తూనే ఉన్నాను. నువ్విక మారవా!" కొంచెం విసుగ్గా అడిగాడు రేవంత్.

"ఇప్పుడేమయిందిరా! హఠాత్తుగా అలా మాట్లాడు తున్నావేంటి?" ఆశ్చర్యపోయాడు యశ్వంత్.

"ఏమవటమేమంటి... మన ఫ్రెండ్ బర్త్ డే పార్టీకి కదా ఇప్పుడు మనం వెళ్ళేది.." స్టైల్‌గా జీన్స్ డ్రెస్ వేసుకోక ఈ లాల్చీ పైజామాలు ఏమిట్రా!" "ఏమయినా అంటే ఇది మన సాంప్రదాయం అంటూ నాకు తెలుగులో చెప్పబోతావు.." మనం చదివేది ఇంగ్లీష్ మీడియంలో.. ఇంగ్లీష్‌లో మాట్లాడితే ఎంత గ్రేట్‌గా ఉంటుంది" చెబితే వినవు కదా! దానికి కూడా మన మాతృభాష –మన సంస్కృతి అంటూ మళ్లీ నాకు క్లాస్ తీసుకుంటావు.." కొంచెం చికాకు, కొంచెం స్నేహితుడిపై ప్రేమ రెండూ కలిపి గొంతులో ఒలికిస్తూ అన్నాడు రేవంత్.

రేవంత్, యశ్వంత్ ఇద్దరూ ప్రైమరీ స్కూల్‌లో చదువుతున్నప్పటి నుండే స్నేహితులయ్యారు. ఇప్పుడు పదవ తరగతిలోకి వచ్చినా ఆ స్నేహం అలాగే కొనసాగుతోంది. కానీ వీరిద్దరి అభిప్రాయాలు.. అభిరుచులు ఎప్పుడూ కలవవు. యశ్వంత్‌కి ఇంగ్లీష్ మీడియంలో చదివినా మాతృభాష అంటే ఎంతో ఇష్టం మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తాడు. గొప్ప గొప్ప వ్యక్తుల చరిత్ర చదువుతుంటాడు. వారి బాటలో నడవాలనుకుంటాడు. కానీ, "నేటి కాలంలో వాటితో గొప్ప పేరు రాదు.. అవన్నీ అవసరమా" అంటాడు రేవంత్. రేవంత్‌కు కొంచెం ఆర్భాటాలు ఎక్కువ, ఎవరైనా ప్రముఖులు, సెలబ్రిటీలు కనపడితే చాలు.. వాళ్ళతో ఫోటోలు దిగి గొప్పగా చెప్పుకుంటాడు. యశ్వంత్ అలా కాకుండా నిరాడంబరంగా ఉంటాడు. అభిరుచులు వేరయినా రేవంత్ గుణం మంచిదే అవటంతో ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు.

ఆ రోజు కూడా ఎప్పటిలా రేవంత్ అలా అనేసరికి వీడు ఇంకా నన్ను అర్థం చేసుకోవటం లేదని ఆశ్చర్యపోయాడు. రేవంత్ వైపు చూస్తూ "అదేమిట్రా మళ్లీ అదేమాట.. మనం జ్ఞానం కోసం అన్ని భాషల్లో చదువుకుంటాము.. అందుకని మనం మన మాతృభాషను విడిచి పెట్టాలా!' మన వ్యక్తిత్వాన్ని నిలబెట్టేది కూడా మన భాష, మన సంస్కృతే కదరా" అంటూ నవ్వుతూ వివరించబోయాడు యశ్వంత్.

"బాబోయ్.. మళ్లీ మొదలుపెట్టావా.. ఓకే ఓకే నీది నీ ఇష్టం... నన్ను వదిలేయ్.. నేను మాత్రం ఇలాగే ఉంటాను. "ఫ్రెండ్ భుజం చుట్టూ చేయి వేస్తూ అన్నాడు రేవంత్.

× × ×

ఇద్దరూ పెరిగి పెద్దవారయ్యారు.

రేవంత్ పెద్ద స్వంత ఫ్యాక్టరీని నెలకొల్పి బిజినెస్ మెన్ అయ్యాడు. యశ్వంత్ బాగా చదువుకొని కలెక్టర్ అయ్యాడు. నిజాయితీ గల వ్యక్తిగా పేరు తెచ్చుకున్నాడు. ఆఫీసులో ఉన్నంత వరకే సూటూ.. బూటూ వేసుకొని, తరువాత తనకు నచ్చిన విధంగానే ఉండి.. ప్రతి సభలో సాంప్రదాయ దుస్తులు ధరించి అవసరమైన చోట తప్పితే మాతృభాషలోనే మాట్లాడేవాడు. అతని నడవడికకు అందరూ ఆకర్షితులయ్యేవారు.

ఒకరోజు అంతర్జాతీయ బిజినెస్‌మెన్‌ల మీటింగ్ రాజధాని ఢిల్లీలో ఏర్పాటు చేసారు. దానికి విదేశాల నుండి పెద్దలంతా వచ్చారు. ఆ సభకు అన్ని రాష్ట్రాల విఐపీలను అతిథులుగా ఆహ్వానించారు. ఆ కార్యక్రమానికి యశ్వంత్ కూడా ఆహ్వానం అందుకున్నాడు. అదే సభకు బిజినెస్ పని మీద రేవంత్ కూడా హాజరయ్యాడు. అతనికున్న ఫోటోల మోజు వల్ల విదేశీ ప్రముఖులతో ఫోటోలు దిగాలని చాలా ఆరాటపడ్డాడు. కానీ, విఐపి పాస్ లేకుండా లోనికి అనుమతించలేదు, నిరాశతో సభలోనే కూర్చున్నాడు.

ఇంతలో వేదిక మీదకు అతిథులు, విదేశీయులు, ప్రముఖులు అందరూ చేరుకున్నారు. సభలో విదేశీయుల ప్రసంగాలను తెలుగువారి కోసం తెలుగులో అనువదించవలసిందిగా యశ్వంత్‌ను కోరారు. సాంప్రదాయ దస్తులలో ఉన్న యశ్వంత్‌ను చూసి ఇతర దేశాలవారు మన సంస్కృతిని గౌరవిస్తూ రెండు చేతులూ జోడించి నమస్కరించారు. వేదికపైన యశ్వంత్‌తో కలిసి ఫోటో దిగటానికి విదేశీయులంతా పోటీపడ్డారు. మన భారతీయ సంస్కృతిని చూసి ముచ్చటపడ్డారు. మెచ్చుకున్నారు. అతని వినమ్రతను, వ్యక్తిత్వాన్ని గ్రహించి త్వరలో విదేశాల్లో ఏర్పాటు చేయనున్న సభకు భారత్ దేశం నుండి ముఖ్య అతిథిగా యశ్వంత్‌ను ఆహ్వానించారు.


ఇదంతా చూస్తున్న రేవంత్ ఆశ్చర్యంలో మునిగిపోయాడు. స్నేహితుడి అభిరుచుల విలువ ఇప్పుడే అర్థం అవుతోంది. "హ్యాట్సాఫ్ రా యశ్వంత్!" "నువ్వు గ్రేట్ రా... నువ్వు నా ఫ్రెండ్ అవటం నాకెంతో గర్వంగా ఉంది" అనుకుంటూ మనసులోనే యశ్వంత్‌ను మెచ్చుకున్నాడు.

(మిగతా కథ వచ్చే సంచికలో)

– మాదారపు వాణిశ్రీ
ఫోన్ : 9247286668
బొమ్మలు: కైరం బాబు

## VOL 14వ వసంతంలో
## 157 ISSUES నూట యాభై ఏడవ సంచిక
## పూర్తి చేసుకున్న దక్కన్ ల్యాండ్








## దక్కన్ పదమూడు వసంతాల ప్రస్థానం...

తెలంగాణ ఉద్యమ కాలంలో ఆవిర్భవించిన 'దక్కన్‌ల్యాండ్' మాసపత్రిక 2025 సెప్టెంబర్ సంచికతో 157 నెలలు పూర్తి చేసుకుంది. ఈ కాల వ్యవధిలో తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తి చేసి, పునర్నిర్మాణ అవసరాన్ని చాటి చెప్పేందుకు 'దక్కన్‌ల్యాండ్' ఇప్పటి వరకు వెలువడిన సంచికలను (2012, 2013, 2014, 2015, 2016, 2017, 2018, 2019, 2020, 2021, 2022, 2023, 2024) సంకలనాలుగా (12 నెలలకు ఒక సంకలనంగా) రూపొందించి పాఠకుల కోరిక మేరకు అందిస్తున్నాం. భవిష్యత్తులో కూడా వచ్చే సంచికలను సంకలనాలుగా తీసుకు వస్తామని తెలియ జేస్తున్నాం. ఆసక్తి కలవారు ఒక్కో సంకలనాన్ని రూ.400-లకు పొందవచ్చు (పార్శిల్ ఛార్జీలు అదనం).




**సంకలనాలు పొందేందుకు మా చిరునామా:**


ఎడిటర్, 'దక్కన్‌ల్యాండ్'
"చంద్రం" 3-6-712/2, స్ట్రీట్ నెం. 12,
హిమాయత్‌నగర్,
హైదరాబాదు-500029, తెలంగాణ
మొబైల్: 9030626288
Email: desk.deccan@gmail.com
Website: www.deccanland.com


**ఆన్‌లైన్ ద్వారా చెల్లింపుకోసం:**

NAME : DECCAN LAND
BANK : KOTAK MAHINDRA BANK
ACCOUNT NO : 7111218829
IFSC CODE : KKBK0000555
BANK CODE : 000555
MICR CODE : 500485007

DECCAN LAND,
ISSN 2581-3188

Telugu Monthly Magazine Date of Publication 26th - August 2025
Postal Dates: 28th & 29th Every Month
Posting at BPC-IV Patrika Channel, Nampally, Hyderabad-01.

PRGI Regn. No. TELTEL/2012/46784
Postal Regn.No.HCD/1167/2024-2026

# చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ
హైదరాబాద్ (Regd. 720/1982)

బాల చెలిమి
పిల్లల వికాస పత్రిక

## తెలంగాణ బడి పిల్లల కథలు



10 పుస్తకాల సెట్ ధర రూ. 330 • తగ్గింపు ధర రూ. 300

పిల్లలకు అత్యంత ఆనందానిచ్చేది ఆట బొమ్మలు, కథల పుస్తకాలే. పాఠ్యపుస్తకాలు అందించే జ్ఞానానికి సమాంతరంగా మరెంతో లోకజ్ఞానాన్ని అందించేది బాల సాహిత్యమే. పుస్తకాలు పిల్లల ఆలోచనా నైపుణ్యాలను పెంచుతాయి. వారి ఊహలకు ప్రాణం పోస్తాయి. వారిలో సృజనాత్మకతను పెంచుతాయి. చరిత్ర, సంస్కృతి, కళలు, సైన్స్, మానవ స్వభావాలు, జంతు స్వభావాలు, ఆరోగ్య సంబంధిత అంశాలు - ఒకటేమిటి ప్రాథమిక విజ్ఞానఖని బాలసాహిత్యం, పిల్లలో నైతికతను, ఆధ్యాత్మికతను, సక్రమమైన ప్రవర్తనను, మంచి చెడుల అవగాహనను పెంచే బాధ్యతను బాలసాహిత్యమే నెరవేర్చగలదు.

ఇవి అచ్చంగా మన పిల్లలు రాసిన కథలు, స్వచ్ఛమైన కథలు. 'చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ' తెలంగాణలోని ఉమ్మడి 10 జిల్లాల **"బడి పిల్లల కథలు"** సంకలనాలుగా అందమైన బొమ్మలతో గతంలో వెలువరించింది. అవి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ విశేష ఆదరణ పొందాయి.

అలాగే ఇప్పుడు పిల్లలకోసం తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాల బాల సాహిత్య రచయితలు రాసిన **"పెద్దలు రాసిన పిల్లల కథలు"** పది సంకలనాలను అందమైన బొమ్మలతో వెలువరించింది. చిన్నారులు, పెద్దలు, సాహితీ వేత్తలు ఎప్పటివలె ఈ పుస్తకాలను ఆదరిస్తారని ఆశిస్తున్నాం.

-మణికొండ వేదకుమార్
చైర్మన్, చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ

## పెద్దలు రాసిన పిల్లల కథలు (ఉమ్మడి పది జిల్లాలు)



10 పుస్తకాల సెట్ ధర రూ. 350 • తగ్గింపు ధర రూ. 300



ప్రతులకు

అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు. మరియు
'భూపతి సదన్' 3-6-716, స్ట్రీట్ నెం.12,
హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029
ఫోన్ : 9030 6262 88
*email: edit.chelimi@gmail.com website : www.balachelimi.com*



## చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రచురించిన ఇతర పుస్తకాలు



Edited, printed, published and owned by Manikonda Vedakumar,
Printed at Deccan Press, 1-9-1126/B, Azamabad, Hyderabad-500020, Telangana,
Published at CHANDRAM, 3-6-712/2, 12th Street, Himayatnagar, Hyderabad-500029, Telangana, Editor Manikonda Vedakumar